Vol. IX
No. 4

14th July, 1960
(Thursday)
23rd Ashadha, 1882 S.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

PART II - Proceedings other than Questions and Answers.

CONTENTS

| | PAGES |
|---|---|
| Business of the House. ... ... ... | [ 269 |
| Adjournment Motion re: Strike by Central Government Employees-Disallowed ... | [ 271 |
| Message from the Council re : The Andhra Pradesh Appropriation (No.3) Bill, 1960 | [ 271 to 272 |
| Non-official Business : Resolution re: Distribution of Cultivable waste lands. ... | [ 272 to 33 |

Note:—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[ *Part II – Proceedings other than Questions and Answers* ]

OFFICIAL REPORT

---

*Eighteenth day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 14th July, 1960.*

The House met at Half Past Eight of the Clock.

( *Mr. Speaker in the Chair* )

[ Questions and Answers ]

( See Part I )

---

## BUSINESS OF THE HOUSE

*విద్యాశాఖమంత్రి (శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు): అధ్యక్షా. ఒక మనవి. నిన్న లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రశ్న నెం. 921 కి సమాధానం, ఆ స్టేటుమెంటు రాలేదని, దీనిని గురించి విచారణ చేయించవలసినదిగా తమరు ఆదేశించారు, ఆ ప్రకారం విచారణ చేస్తే నాకు వచ్చిన రిపోర్టు యిది. 9 వ తేదీన అసెంబ్లీ ఆఫీసులో ఆ ప్రశ్నకు జవాబు 5 కాపీలు, స్టేటుమెంటు 400 కాపీలు యిచ్చి సంతకం పుచ్చుకొన్నారు, అవి పోయి ఉంటే యిక్కడ పోయి ఉండాలిగాని, మా ఆఫీసులో కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :– కనుక్కొంటాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :– కృష్ణానదిలో boat tragedy గురించిన report గా. సభ్యులకు యిప్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :– అది యింకా అచ్చు కాలేదని చెప్పారు.

శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు):- నేను ఒక షార్టు నోటీసు క్వశ్చన్ పంపాను. మీరు అంగీకరించారు. 15 రోజులు అయినది, మన రూల్సులో వారం రోజులలో రావాలని ఉన్నది. చీఫ్ మినిష్టరుగారు జవాబు యివ్వాలి.

*ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య):— ఏ మంత్రికి అయినా short notice question గా తమరు admit చేసి పంపిన తరువాత ఆ కొద్ది టైములో జవాబు యివ్వగలరో లేదో నిర్ణయించుకునే అధికారం మంత్రికి ఉన్నది.

శ్రీ బసవమానయ్య (ఆందోల్):—అధ్యక్షా, నిన్న ఒక నాగపూర్ హిందీ పేపరులో పిల్లవాడు పుట్టిన రెండవ రోజున చెప్పాడని, యివాళ ప్రళయం అవుతుందని వార్త వచ్చింది. అయితే తమరు మొత్తం యమ్.యల్.ఏ. అందరికి గార్డియన్ అని చెప్పారు. గార్డియన్‌గా తమరు ఏమి చేస్తారు? సాయంత్రం 7-15 నిమిషాలకు అసెంబ్లీని పిలుస్తారా?

మిస్టర్ స్పీకర్:- ప్రళయం రాదు గనుక పిలువనవసరం లేదు. నేను చిన్నప్పుడు ఫ్రెంచి రివల్యూషన్ గురించి చదివాను. క్రీ.శ. 1000 సం॥లో ఫలాని తేదీన ప్రళయం వస్తుందని చెబితే చాలమంది ఆస్తులను దేవాలయాలకు కట్టబెట్టారు. కాని ప్రళయం లేకపోగా సూర్యుడు మామూలుగానే ఉదయించాడు. అదే విధంగా మనకు యివాళ సూర్యుడు మామూలుగానే ఉదయించాడు. అయితే కొంచెం వర్షము మాత్రం వచ్చింది. ఏమీ పర్వాలేదు. మీ ప్రాణానికి హామీ యిస్తున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి (సూర్యాపేట్—జనరల్):- అధ్యక్షా, రూలు 74 క్రింద—"మూసీ ప్రాజెక్టుక్రింద రైతులకు నీరు అందుటలేదని, దానినిగురించి చెప్పాలని" అడిగాను.

మిస్టర్ స్పీకర్:— చూస్తాను. ఆ మంత్రిగారు యీ పూట రాలేదు.

శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచెర్ల):— తెనాలి మ్యునిసిపల్ హైస్కూలు గురించి రూలు 74 క్రింద అడిగాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- రేపు ఆ భోగట్టా వస్తుంది.

## ADJOURNMENT MOTION

*re: Strike by Central Government Employees.*

*Mr. Speaker:* I have received notice of an adjournment motion from Sri Pillalamarri Venkateswarlu. Rule 63 of the Assembly Rules says:

> "Subject to the provisions of these rules, a motion for an adjournment of the business of the Assembly for the purpose of discussing a definite matter of urgent public importance may be made with the consent of the Speaker."

The proviso under Rule 67 says:

> "Provided that where the Speaker has refused his consent under rule 63 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, *if he thinks it necessary*, read the notice of motion and state the reasons for refusing or holding the motion as not being in order."

It says: "... ... if he thinks it necessary, read the notice ... ..."

I do not think it necessary to read the notice and I am disallowing it.

మిస్టర్ స్పీకర్:— శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల స్ట్రైయిక్‌కు సంబంధించి ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిని నేను ఎలౌ చేయటము లేదు.

## MESSAGE FROM THE COUNCIL

*re: The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1960*

*Mr. Speaker:* I have received the following notice from the Chairman of the Legislative Council:

> "In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Appropriation

(No. 3) Bill 1960 (L.A. Bill No. 9 of 1960) which was passed by the Legislative Assembly at its sitting held on the 12th July 1960 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Billl."

## NON-OFFICIAL BUSINESS

### *Resolution re : Distribution of cultivable waste lands.*

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): అధ్యక్షా, ఈనాడు యీ తీర్మానాన్ని ప్రభుత్వభూముల సంస్కరణగా మనం అనుకోవలసిఉన్నది. ఈ ప్రభుత్వము ఒక పెద్ద భూస్వామి అని నేను ముందే చెప్పాను. ఈ భూస్వామిని ఎలా సంస్కరించటమో ఎవరికీ తెలియటంలేదు. మన మంత్రిగారు బంజరు భూములన్నీ తప్పనిసరిగా పంచుతామని అంటున్నారు. ఆ భూములు పంచిపెట్టటంలో ఏ చిక్కులు ఎదుర్కొవలసివస్తున్నదో మంత్రిగారు ముందుగా ఆలోచించాలని కోరుతున్నాను. మంత్రిగారు ఒక సంవత్సరంలోగా బంజరుభూములన్నీ పంచిపెడతామని అంటున్నారు. అందుకు అవసరమైన కార్యక్రమాన్ని, ఒక పథకాన్ని ఏర్పాటుచేసుకోకుండా; బంజరుభూములను పంచటం చాలా కష్టసాధ్యమైన విషయము. కాంగ్రెసుప్రభుత్వం పన్నెండు సంవత్సరాలనుండి పరిపాలన చేస్తున్నప్పటికీ. బంజరుభూములను పంచుతామని చెప్పటమేతప్ప, అందుకు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు మూడు రకాల భూములున్నవి. (1) అసెస్డ్ వేస్ట్—అనాధీనభూములు. (2) అన్‌అసెస్డ్ వేస్ట్—గయాలు పోరంబోకు భూములు మొదలైనవి: (3) పోరంబోకు భూములు.

అసెస్డ్ వేస్ట్—అనాధీనభూములను ప్రభుత్వం వెంటనే పంచిపెట్టటానికి వీలుఉన్నది. అన్‌అసెస్డ్ వేస్ట్ భూములను ఎలా పంచిపెట్టాలనే విషయంగురించి ప్రభుత్వం ఇంతవరకు ఆలోచించలేదు. మనం వెంటనే కొంతస్టాఫ్‌ను అదనంగా వేసి వెంటనే పంచిపెట్టమనిచెప్పినా, అవి పంచిపెట్టటానికి సాధ్యంకాదు. వంద ఎకరాలకంటె ఎక్కువ ఉన్న బ్లాక్స్‌ను ముందు సర్వే చేయించాలి, కాని ఇంతవరకు అలాంటి సర్వే జరపబడలేదు. వంద ఎకరాలకంటె ఎక్కువగా ఉన్న బ్లాకులు ఎన్ని ఉన్నవో వాటి లెఖ్ఖలు సేకరించవలసి ఉన్నది. ఆ లెఖ్ఖల సేకరణ చేయవలసిఉన్నప్పుడు, వాటిని సర్వే చేయించాలి, ఒక్కొక్క బ్లాక్ సర్వే అయి,

అది అసెస్డ్ వేస్ట్‌గా మారేదానికి చాలాకాలం పడుతుంది. సుమారు ఒకటి రెండు నెలలు పడుతుంది. ఈ ప్రొసీజరల్ డిలే ఉండటంవల్ల మంత్రిగారు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చగలరో నాకు తెలియకుండా ఉన్నది. కాబట్టి వాటిని సర్వేచేయటానికి ప్రభుత్వం వెంటనే తగిన స్టాఫ్‌ను వేయుటకు ప్రయత్నం చేగాలి. అసెస్డ్ వేస్ట్ ఎక్కడ ఉన్నదో, దానిని ప్రత్యేకం చేయాలి. అన్‌అసెస్డ్ వేస్ట్‌లాండ్ ఎక్కడైతే ఉన్నదో, దానిని అసెస్డ్ వేస్ట్‌లాండ్‌గా మార్చటానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం వెంటనే సర్వేయర్స్‌ను వేసేదానికి ప్రయత్నం చేస్తేనే ఆ పని సాధ్యం అవుతుంది. పోరంబోకుభూముల విషయం మంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించాలి. ఇదివరకు పోరంబోకులుగా ఉన్న భూములు, ఇప్పుడు పోరంబోకులుగా లేవు. అక్కడ వంక సాగిపోతున్నప్పుడు, అక్కడ భూములను వంక పోరంబోకు భూములని వ్రాసినారు. కాని ఆ వంక తనయొక్క పథం తప్పించి మరొక వేపుగా మరలిపోయి ఉంటుంది. ఆ ప్రాంతంలో ఉన్న పట్టాభూములన్నీ వంకపోరంబోకు భూములు అవుతాయి. ఇదివరకు వంకపోరంబోకు భూములుగా ఉన్నవి వ్యవసాయయోగ్యమైన భూములు అవుతాయి. అప్పుడు ఎక్కడైతే వంక ప్రవహిస్తున్నదో అక్కడ భూమి మెట్టగా మారిపోయి ఉంటుంది. ఆ భూమికి పట్టాలు ఎందుకు ఇవ్వకూడదో నాకు అర్థంకావటంలేదు. ఇంతకుముందు కమ్యూనల్ పోరంబోకులు ఉన్నవి, తోపు పోరంబోకులు ఉన్నవి. కాని, ఇప్పుడు అక్కడ తోపు లేదు; పోరంబోకులు లేవు. సుమారు **40**, **50** సంవత్సరాలుగా ఆ తోపులున్న ప్రాంతాన్ని సాగుచేసుకొంటున్నటువంటి పేదవాళ్లు ఉన్నారు. వాళ్లు ఆ భూమిని చాలాకాలంనుండి సాగుచేసుకొంటున్నారు. వారు పెనాల్టీలు చెల్లిస్తున్నారు. వారికి ఎందువల్ల పట్టాలు ఇవ్వకూడదు? ఆ భూములగురించి ప్రజలదగ్గరనుండి అబ్జక్షన్ లేనప్పుడు, ఎంతోకాలంనుండి పేదరైతాంగం, కూలీలు ఆ భూమి ఆక్రమణ చేసుకొని వ్యవసాయం చేస్తున్నప్పుడు, వారికి ఆ భూమిపై ఎందుకు పట్టాలు ఇవ్వకూడదు అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. అట్లాగే త్రోవ పోరంబోకు అని ఉంటుంది. పూర్వము అక్కడ త్రోవ పోతూఉండటం వల్ల ఆ ప్రాంతాన్ని త్రోవ పోరంబోకు అన్నారు. కాని ఇప్పుడు ఆ త్రోవ లేకుండా ఆ ప్రక్కనే ఒక రోడ్డు పోతూఉంటుంది. ఆ త్రోవ ప్రజలకు ఉపయోగం లేకుండాపోతుంది. అందుచేత దానిని ఎవరైనా సాగుచేసుకొంటూ ఉంటారు. దానిని చుట్టుప్రక్కలఉన్న ప్రజలు, గ్రామస్థులు అబ్జక్ట్ చేయకుండాఉంటారు. అటువంటి భూములను పేదరైతాంగం ఎన్నో సంవత్సరాలనుండి సాగుచేసుకొంటూఉంటారు, ఆ భూములపై వారికి పట్టాలు ఇవ్వటానికి ఏమి అభ్యంతరం

ఉన్నదో మంత్రిగారు సెలవివ్వాలి. కొన్ని చెరువు పోరంబోకులు ఉన్నవి. ఆ చెరువులు చాలా చిన్నవిగాఉంటాయి వాటివల్ల ఉపయోగం ఉండదు. వాటి ప్రక్కనే ఇంకో చెరువుకట్టి ఉంటారు. ఆ చిన్నచెరువులు తెగిపోయి ఏమీ ప్రయోజనంలేని పరిస్థితిలో ఉంటాయి. ఆ భూములను పేదరైతాంగం కూలీలు ఆక్రమించుకొని ఎన్నో సంవత్సరాలనుండి—దాదాపు 60, 70 సంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్న పరిస్థితులు ఉన్నవి. వారు ప్రభుత్వానికి శిస్తులు, పెనాల్టీలు చెల్లిస్తున్నారు. ఆ భూములపై గ్రామస్తులకుకూడ ఎట్టి అబ్జక్షన్ లేదు. అటువంటప్పుడు వారికి ఆ భూమిపై ఎందుకు పట్టాలు ఇవ్వకూడదో నాకు అర్థంకావటం లేదు. దానికి మినిస్టర్‌గారు జవాబు చెప్పవలసిఉన్నది. పోరంబోకులని వాటి నెత్తిమీద వ్రాయబడినంతమాత్రాన, (కరణం లెఖ్ఖలలో వ్రాయబడినంత మాత్రాన) అవి పోరంబోకులుకాబట్టి వాటిని ఇవ్వకూడదు అని చెప్పటానికి వీలులేదు ఇటువంటి పోరంబోకు భూములను మంత్రిగారు ఆలోచించి, విచారించి, నెమ్మదిమీద ఇవ్వవలసిఉంటుంది అనాధనభూములులాగా వెంటనే ఇవ్వటానికి వీలులేదు. అన్‌అసెస్డ్ వేస్ట్ భూములను గురించి మంత్రిగారు జాగ్రత్తగా పరిశీలించి, ఏమైన చిక్కులు ఉన్నవేమో విచారించి, అక్కడ జనానికి ఏమైనా అబ్జక్షన్స్ ఉన్నవేమో యోచించి వాటిని నెమ్మదిగా పంచవచ్చును. అటువంటి వాటి విషయంలో పంచటానికి ఆలస్యం అవుతున్నదని మంత్రిగారు చెబితే, దానిని మేము సమ్మతించటానికి వీలుగాఉంటుందిగాని, కేవలం పోరంబోకులని ఆ భూమినెత్తిన వ్రాసిఉన్నదికాబట్టి, అవి పోరంబోకులుగా ఉండవలసిందే, వాటిని పేదలకు పంచటానికి వీలులేదు అంటే, దానిని మేము ఎప్పటికీ సమ్మతించటానికి వీలులేదు. ఈ విషయంలోకూడ మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఫారెస్ట్‌బంజరు భూములనుగురించి మనవిచేస్తాను. ఇంగ్లీషువారు ఉన్నప్పుడు తమ ఇష్టంవచ్చినట్లు ఈ అడవులు వేసినారు. అక్కడెక్కడాకూడ ఒక్క చెట్టు కూడ మొలవని ప్రాంతం ఉన్నది సారవంతమైన భూములుండి, లేదా, సాయిల్ కన్సర్వేషన్‌కోసం ఉపయోగపడేటట్లుగా చెట్లు పెంచేదానికి వీలుండి, రేపు థర్డ్‌ఫైవ్ ఇయర్ ప్లానులో, ఫోర్త్‌ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో చెట్లుపెంచి అడవులను అభివృద్ధిచేయటానికి వీలున్నభూములున్నట్లయితే, అలాంటి భూములను అడవిలో ఉంచటానికి మేము అంగీకరించేవారము. ఇప్పుడు సాగుచేయటానికి వీల్లేక పోయినా ముందు భవిష్యత్‌లో చెట్లు పెంచి, దేశాభివృద్ధి చేయటానికి వీలుగా ఉంటుందికాబట్టి అలాంటి ప్రాంతాలను అడవిలో ఉంచాలనే దానిని మేము అంగీకరించేవారము, కాని అక్కడ చెట్లు మొలవటానికి వీల్లేని ప్రాంతాలను

అడవులలో ఉంచారు. అక్కడ పెద్దపెద్ద చెట్లు పెరగవు. అక్కడ వేరుశనగ, పులవలు మొదలైన పైరులు పెట్టటానికి వీలుగా ఉన్న భూములు ఉన్నవి. ఆ భూములను యీ అడవులలో ఎందుకు ఉంచారో నాకు అర్థంకావటంలేదు. ఈ ఫారెస్ట్ రిజర్వేషన్‌చేసేటప్పుడు ఎక్కడెక్కడైతే భూములు రిజర్వుచేయవలసి ఉన్నదో, అక్కడ రిజర్వుచేయకుండా వదలివేసినారు. ఏ భూములనైతే డి-రిజర్వ్ చేయవలసివున్నదో, ఆ భూములను ఫారెస్ట్‌లో పెట్టుకొన్నారు. ప్రభుత్వం దానికి ఒక పాలసీ ఎనన్‌షియేట్ చేయాలి. రెవిన్యూమినిస్టర్‌గారు, ఫారెస్ట్‌మినిస్టర్‌గారు—వీరిద్దరూ కూర్చుని యీ విషయంలో ఒక కమిటీ వేయవలసివున్నది. ఆ విధంగా కమిటీని వేసి ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద అడవులను పెంచటానికి వీలుగావున్న భూములను అడవులలోవుంచి, మిగతా భూములను ఫారెస్ట్ నుండి డి-రిజర్వ్ చేయటానికి ప్రయత్నంచేయాలి. నిరుపయోగంగా పడివున్న భూములను, అడవిపెంపకానికి వీలుగావున్న భూములను అడవులలో చేర్పటానికి ప్రయత్నం చేస్తేమంచిది. అందువల్ల ఈ అడవి పోరంబోకు భూములను, అడవి బంజర్లను వేరుచేయటానికి ఎంతవరకు సాధ్యమో పరిశీలించటానికి ప్రత్యేకంగా ఒక కమిటీనివేసి విచారణ చేయించాలని నేను రెవిన్యూమినిస్టర్‌గారిని మీ ద్వారా కోరుతున్నాను. బంజరు భూముల పరిష్కారం విషయంలో మరొక విషయం కూడ మంత్రిగారు గమనంలో ఉంచుకోవాలి. ఈ నాడు కొన్నిచోట్ల భూములకు పట్టాలు యిచ్చేదానికి ప్రయత్నాలు చేసివున్నారు. Assignment యిచ్చామని చెప్పినారుగాని ఆ assignment భూములు ఎక్కడ వున్నాయో వారికి తెలియజేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. ఆ assignment భూములను scrutiny చేయడానికి officer లు కావాలి. ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో షుమారు 20 వేలు పట్టాలు యిచ్చినారు, ఇచ్చినప్పటికీ, వాటిని scrutinise చేసేదానికి ఆఫీసర్లు లేకపోవడంవల్ల ఎవరికి భూములు యిచ్చినారో వారికి తెలియజేయడానికి వీలులేకుండా మా భూములు అని వారు అనుకొనేదానికి వీలులేకుండా ఉన్నది. ఈ assignment కార్యక్రమం ఏ ఏ భాగాలలో పూర్తి అయినదో అక్కడకూడ సంవత్సరం, సంవత్సరంన్నర నుంచి వారు భూములను అభివృద్ధి చేసుకోడానికి వీలులేకుండా వున్నది. ఈ పట్టాలన్నిటినీ scrutinise చేసి వారందరికి వారి వారి భూములు చూపేటందుకు ఉద్యోగస్థులను నియమిస్తే తప్ప assignment చేసినామని చెప్పినందువల్ల లాభంలేదు. దానికొరకు మంత్రిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. Unassessed waste భూములన్నిటినీ survey చేసేధానికి ఉద్యోగస్తులను నియమించాలి. ఈ పట్టాలు యివ్వడంలో మణేగారు, మునసబుగారు, కరణం

గారు మొదలైన V. Os చేవ్రాలు పెడితేనేగాని యివ్వడానికి వీలులేదు అని చెబుతున్నారు. రెవిన్యూ ఇనస్పెక్టరు, తాసిల్దారు ఒప్పుకున్నప్పటికీ గ్రామోద్యోగులు చేవ్రాలుపెట్టకుండా, వీరు వెళ్ళినప్పుడు వారు దొరకకుండా ఈ విధంగా నెలలపర్యంతము, సంవత్సరాల పర్యంతము జాప్యం చేస్తున్నారు. వారికి ఏదో కొంత డబ్బు ముట్టితేగాని వారు అంగీకరించని పరిస్థితివున్నది. ఆ విధంగా వాళ్ళు ప్రభుత్వంయొక్క orders ను veto చేసే పరిస్థితి ఎందుకు కలిగించాలని నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఒక నెలలోనో, 15 రోజులలోనో వారు అందులో చేవ్రాలుపెట్టాలి, లేకపోతే ఏదైన objection వుంటే అది తెలుపవలసివున్నది, ఆ objection కూడ written గా చెప్పవలసివున్నదని order యిచ్చినట్లయితే వారు తప్పనిసరిగా వారియొక్క అభిప్రాయాన్ని చెప్పడమో లేక సమ్మతితెలపడమో చేస్తారుగాని లేకపోతే యిప్పటిమాదిరిగానే చేవ్రాలు పెట్టకుండా జాప్యంచేస్తూవుంటారు. Assignment చేయడంకొరకు కొందరిని appoint చేస్తారు. వారి ఉద్యోగం ఆరునెలలే వుంటుంది. లేదా ఒక సంవత్సరం వుంటుంది. ఆ తరువాత మరల G. O. వచ్చేవరకు వారికి వుద్యోగం పోయిందనే గుర్తు. ఆరునెలలవరకు అని ఉద్యోగం యిచ్చినప్పుడు మొదటి నాలుగునెలలు పనిచేసి, యింకా రెండునెలలలో ఊడిపోతాం అనే ఉద్దేశంతో వారు ఏమి పనిచేయకుండా కూర్చుంటున్నారు. దానివల్ల work పూర్తి కావడం లేదు. వారికి ఇబ్బందిగావుంటుంది కనుక temporary గా 6 నెలలు అని కాకుండా assignment work పూర్తి అయ్యేంతవరకు ఆ staff ను అలాగే వుంచేదానికి ప్రయత్నం చేయాలి. ఈ పట్టాలు యిచ్చే కార్యక్రమం చాల కష్టమైనది. దానికి ఎన్నో files తయారు చేయాలి. ఎంతో staff కావాలి. ఇప్పుడు ప్రభుత్వం నియమించిన staff చాల తక్కువగా ఉన్నది కలెక్టరు క్రింద కొంత staff పెట్టి ఈ పని పూర్తి చేయాలి అంటే ఒక సంవత్సరం లో కాదుగదా, 10 పండ్లు, 20 పండ్లు అయినా పూర్తి చేయడం సాధ్యం కాని పని. 40 లక్షల ఎకరాలు పంచిపెట్టవలసి ఉన్నది. ఇంతవరకు రెండు లక్షల ఎకరాలు 12, 13 పండ్లనుంచి పంచిపెట్టలేదు. ఇప్పుడు ఉన్న staff తో 38 లక్షల ఎకరాలు పంచిపెట్టాలన్నట్లయితే 100 పండ్లు అయినా పడుతుంది. కనుక ప్రత్యేకంగా ఒక రెవెన్యూ బోర్డు మెంబరునువేసి, assignment work కోసం ఆయనకు ఎక్కువమంది ఉద్యోగస్తులను యిచ్చి. సర్వేయరును యిచ్చి scrutinise చేసేదానికి officer ను యిచ్చి పని చేస్తేనే తప్ప ఈ బంజరు భూముల సమస్య పరిష్కారం కాదు. కాబట్టి అలాంటి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను పేదవాళ్లకు తాము ఏ సర్వే నంబరు దున్నుతున్నామో, ఏ పైమాయిషీ నంబరు

తాము దున్నుతున్నామో తెలియదు, ఫలాన ఎల్లల మధ్య భూమి మేము దున్నుతున్నామని చెపితే, అలా కాదు సర్వేనంబరు వేస్తేనే తప్ప పిటిషనులు తీసుకోమని పిటిషన్లు తగ్గించుకునేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. తాలూకా కచేరిలో ఉన్నప్పటికీ ఆ ఉద్యోగస్తులను అడిగితే ఆ వివరాలు వారు చెప్పడంలేదు. వారు చాల చిక్కులు పెడుతున్నారు. "మేము ఫలానా ఎల్లలమధ్య ఉన్న భూమి దున్నుకుంటున్నామని application పెట్టుకుంటే వారు తప్పనిసరిగా ఆ application ను receive చేసుకునేటట్లు చేస్తే తప్ప లేకపోతే అసలు పట్టాలు కావడమే కష్టము. Assignment forms ను కరణాలకు పంపిస్తున్నారు. వారు అట్లాగే పెట్టుకుని డబ్బు యిస్తేనే తప్ప వాటిని యివ్వకుండా ఉన్నారు. ఎవరైతే application పెట్టుకున్నారో వారికే ఈ పట్టాలకు సంబంధించిన కాగితాలన్నీ నేరుగా పంపించే ఏర్పాటు చేస్తేనే తప్ప, లేకపోయినట్లయితే పట్టాలు వచ్చినప్పటికీ పేదవాళ్లకు తెలియక గ్రామోద్యోగస్థులయొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వస్తున్నది. కాబట్టి ఆ ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతూ విరమిస్తున్నాను.

( Sri P. V. Rejesvar Rao ) شری پی - وی - راجیشور راؤ

جناب صدر - آج جو قرارِ داد کافی ارکان کی جانب سے پیش ہوئی ہے وہ کافی اہمیت رکھتی ہے - مگر اس نوبت پر اس قرارداد کی ضرورت ہے یا نہیں ہے یہ دیکھنا چاہئے - کیونکہ زمینات کی تقسیم کے لئے حکومت نے کافی اقدامات کئے ہیں - اور زمین کے مسئلہ کو کسی نہ کسی طرح اچھے نہج پر سلجھانے کی نیک تمنا حکومت رکھتی ہے - مگر دیکھنا یہ ہے کہ حکومت کی یہ نیک تمنا کہ کسی طرح یہ مسئلہ حل ہو جائے اور زمینات بے زمین لوگوں کو ملیں اس بارے میں عملی طور پر کیا ہو رہا ہے - عملاً یہ ہو رہا ہے کہ حکومت کی جو مشنری ہے وہ حکومت کی جاری کردہ گشتیات کو سمجھنے کی صلاحیت نہیں رکھتی - یا یہ کہ سمجھنے کے باوجود کام کافی سست رفتاری سے چل رہا ہے جسکی وجہ سے یہ مسئلہ اسی طرح سے رکا ہوا ہے - مثلاً تلنگانہ کو لیجئے یہاں سنہ ۱۹۵۴غ میں شری کے ویکنٹ رنگا ریڈی

ھی مال کے منسٹر تھے - انہوں نے ھر گرداور حلقہ میں ایک کمیٹی قائم کی تھی - یہ توقع کی جارھی تھی کہ یہ مسئلہ ان کمیٹیوں کے ذریعہ حل ھوجائیگا اور جلد ھی زمینات کا بٹواڑہ بھی ھوگا - مگر ان کمیٹیوں نے دن رات بیٹھکر گاؤں گاؤں پھر کر کچھہ زمینات کی فہرستیں تیار کیں اور بے زمین لوگوں کی بھی فہرستیں تیار کیں - اور مناسب طریقے پر وہ جو کچھہ کرسکتے تھے انہوں نے کیا اور اسکے بارے میں کچھہ تختے تیار کر کے اپنے پروپوزلس تحصیلداروں اور حکومت کے پاس بھیجدیے - وہ پروپوزلس سنہ ۱۹۵۴ع سے آج تک اسی طرح پڑے ھیں - ان پر کیا کارروائی کی گئی - کچھہ بھی نہیں - یہ کیوں نہیں کیا گیا - اب بھی وھی منسٹر صاحب بحیثیت ریوینیو منسٹر یہاں موجود ھیں - اس سلسلہ میں وہ کیا کر رھے ھیں اس کا لوگوں کو پتہ نہیں - ھم چاھتے ھیں کہ ان کمیٹیوں نے جو فہرستیں تیار کی تھیں ان کے بموجب بعض جگہ موقعہ پر قبضہ بھی موجود ھے اور بعض جگہ نہیں رھے - ھم چاھتے ھیں کہ ان پر کوئی نہ کوئی فیصلہ ھونا چاھئے - آج جو ریزولیوشن پیش ھوا ھے وہ اس لئے نہیں پیش ھوا ھے کہ حکومت کی جانب سے زمینات کا بٹواڑہ نہیں ھو رھا ھے - اس ریزولیوشن کا منشاء اتناھی ھے کہ حکومت جہاں تک ممکن ھو جلد اس سلسلہ میں قدم اٹھائے - اب یہ موثر اقدام کیا جائے تو کسطرح کیا جائے یہ مسئلہ نہ صرف تلنگانہ کے اضلاع میں اھمیت رکھتا ھے بلکہ جیسا کہ ابھی یہاں ھمارے بہت سے ساتھیوں نے اس بارے میں بحث کی اس سے پتہ چلتا ھے کہ آندھرا میں بھی یہ مسئلہ اتنی ھی اھمیت کا حامل ھے - اس طرح اس مسئلہ کی اھمیت بہت بڑھ جاتی ھے - اور اس کو حل کرنے سے ایک طرح سے بیروزگاری کا مسئلہ بھی کسی حد تک حل

ہو سکتا ہے ۔ ساتھ ہی ساتھ ہم اپنی پیداوار میں اضافہ کرنے کے لئے جو انتھک کوششیں کر رہے ہیں اس میں بھی کسی حد تک کامیابی ہوسکتی ہے ۔ اسلئے یہ ضروری ہے کہ حکومت اس کام کیلئے تعلقہ لیول پر کمیٹیاں تشکیل دے ۔ اگر یہ کمیٹیاں تشکیل دینا کسی وجہ سے ممکن نہ ہو تو اس کے لئے عملہ میں اضافہ کیا جائے ۔ بہرحال اس مسئلہ کو فوری سلجھانے کی ضرورت ہے ۔ اس مسئلہ میں جتنی دیر ہوتی جائیگی اتنا ہی پیچیدگیاں بڑھتی جائینگی ۔ کیونکہ ایک طرف تو موقع پر لوگ زمینات پر قابض ہیں اور لوگ انہیں بیدخل کرنے کی دھمکیاں دے رہے ہیں ۔ دوسری طرف ان سے جرمانہ وصول کرنے کی کارروائیاں ہوتی ہے ۔ کچھ کیسس میں بیدخل کرنے کی بھی ضرورت ہے ۔ کیونکہ قبضہ کرنے والوں میں کچھ ایسے بھی لوگ ہیں جن کے پاس خاندانی منصوبہ سے زیادہ زمین ہے ۔ ویسے لوگوں کو زمین نہیں ملنی چاہئے ۔ اگر انہیں زمین دی بھی جاتی ہے تو خاص وجوہات ہونی چاہئیں ۔ مثلاً یہ کہ الاٹ کی جانے والی زمین ان کی زمین کے بیچوں بیچ واقعہ ہو یا کسی اور خاص صورت میں ان کو زمین دی جاسکتی ہے ۔ مگر جتنے بھی لوگ بے زمین ہیں یا جنکے پاس خاندانی منصوبہ سے کم اراضی ہے ان کو زمین دلانے کی طرف توجہ فوری دینی چاہئے ۔ ہم ایک طرف تو اس بات سے انکار نہیں کرسکتے کہ بے زمین لوگوں کو زمین ملنی چاہئے دوسری طرف ہمیں اس بات پر بھی غور کرنا ہے کہ صرف زمین سے پیداوار حاصل نہیں ہوجاتی پیداوار کے لئے زمین کے علاوہ اور وسائل کی بھی ضرورت ہوتی ہے ۔ ایسی صورت میں بے زمین لوگوں کو محض زمین دے دینا کافی نہیں ہے ۔ اگر زمین دیدیجائے تو وہ پھر کسی نہ کسی بڑے زمیندار کے ہاتھوں اپنی زمین سونپ دیتے ہیں ۔ اسطرح نہ حکومت کا مقصد حاصل نہیں ہوسکتا ۔ نہ اس کسان کی

حالت بہتر ہوسکتی ہے اور نہ پیداوار ہی میں اضافہ ہوسکتا ہے ۔ اسلئے میں کہونگا کہ ایسے بے زمین کسانوں کو زمین کے ساتھہ ساتھہ مویشی بھی دئے جائیں ورنہ وہ اپنی حاصل کردہ زمین پر کاشت نہیں کرسکینگے ۔ اور پوری کارروائی بیکار ہوجائیگی ۔ اسلئے میری حکومت سے یہ خواہش ہے کہ ایسے بے زمین غریب لوگوں کو زمین کے ساتھہ ساتھہ مویشی بھی دینے کی ضرورت ہے ۔

اب دوسرا مسئلہ یہ ہے کہ اس اثناء میں پولیٹیکل سفررس کو بھی زمینات دینا طئے کیا گیا ہے ۔ مگر اس میں حیدرآباد اسٹیٹ کانگریس کے تعلق سے جو لوگ اس موومنٹ میں حصہ لئے ہیں ان پر زیادہ توجہ نہیں دی گئی ہے ۔ وہ لوگ جو ڈ ٹنشن میں ہیں ان کے بارے میں صراحت نہیں ہے ۔ میں آشا رکھتا ہوں کہ منسٹر صاحب ان تمام باتوں کو ملحوظ رکھینگے ۔

ایک اور بات یہ ہے کہ مجھے اچھی طرح یاد ہے سنہ ۱۹۵۲ع میں کچھہ لوگوں کو جنگلات کے ایریا میں جہاں جنگل نہیں ہیں کچھہ اراضیات دی گئی تھیں ۔ اس وقت ان لوگوں کو یہ تیقن دیا گیا تھا کہ ان اراضیات پر جنگل نہیں آگائے جائینگے ۔ ایک طرف تو جنگل رہتا ہے دوسری طرف آپ کاشت کرو ۔ اس طرح سے ان کو قبضہ حاصل کئے بارہ سال کے قریب عرصہ ہوتا ہے لیکن ابتک ان کے نام پٹہ نہیں کیا ہے ۔ اور ان لوں کو تشویش ہے کہ ہمیں نہ معلوم کب بیدخل کردیا جاتا ہے ۔ ان سے غیر قانونی طور پر تاوان اور محاصل وصول کئے جاتے ہیں جب ایک مرتبہ حکومت کی جانب سے یہ اراضی دیگئی ہے اور یقین دیا گیا ہے تو یہ کہنا کہ تمہیں بیدخل کردیا جائیگا کوئی معنی نہیں رکھتا ۔ جب فاریسٹ ڈپارٹمنٹ بھی وہاں جنگل

آگانے کا کوئی پروگرام نہیں رکھتا اور وہ زمینات بیکار پڑی ہوئی ہیں تو اسے کیوں نہ لوگوں کے نام پٹہ کیا جائے ۔ یہ اہم مسئلہ بھی آج حکومت کے سامنے ہے ۔

میں اس جانب بھی حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ حکومت کی جانب سے اس مسئلہ کے بارے میں جو بھی احکام تحت میں جاتے ہیں ان کی تعمیل میں دشواریاں ہوتی ہیں مثلا کبھی بندوبست والوں کی طرف سے کچھہ اعتراضات ہوتے ہیں ۔ یا ضلع سے کچھہ اعتراض اٹھایا جاتا ہے ۔ یا فارسٹ کا محکمہ کچھہ کہتا ہے ۔ اسلئے میں یہ تجویز رکھونگا کہ مال کا محکمہ بندوبست کا محکمہ اور جنگلات کا محکمہ تینوں ملکر اس بارے میں کوئی سہل طریقہ نکالیں اور حسبہ گشتیات نکالی جائیں ۔ جس سے نہ تحصیلداروں کو کسی دشواری کا سامنا ہو اور نہ کام میں تاخیر ہو ۔ کسی محکمہ کو بھی کوئی اعتراض نہ رہے ۔

میں امید کرتا ہوں کہ ہمارے ریوینیو منسٹر صاحب نے ۱۹۵۰ع میں جس انتھک کوشش اور محنت کے ساتھہ اور جس مقصد کے ساتھہ اس کام کو آگے بڑھایا تھا اور جسطرح کمیٹیاں قائم کر کے اس مسئلہ کو حل کرنے کی کوشش کی تھی اس مقصد اور محنت کے ساتھہ اب بھی وہ اس مسئلہ کو حل کرنے کے لئے موثر قدم اٹھائینگے ۔ میں ان سے اتنی خواہش کرتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں ۔

శ్రీ డి. హనుమంతరావు (జగ్త్యాల):— అధ్యక్షా, ఈ లావుని పట్టాల గురించిన సమస్య పది, పన్నెండు సంవత్సరములనుండి వుంది. ఈ సమస్య పరిష్కారానికై రాష్ట్రములోని అన్ని రాజకీయపక్షాలే కాకుండా, ప్రభుత్వంకూడా చాలా ఆతురతతో ప్రయత్నిస్తూ వచ్చింది. అయితే దురదృష్టవశాత్తు ఈ సమస్య

ప్రారంభంలో ఎలా ఉందో అలాగే నిలిచిపోయింది. లోగడ హైదరాబాదు ప్రభుత్వంలో land commissions ఏర్పాటుద్వారా యీ సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు, ఏ కారణం చేతనో అదికూడ అక్కడనే నిలిచిపోయింది. ఆ తరువాత శాసనసభలోను, బయటకూడా అనేకసార్లు యీ లావునీ భూములు పట్టాలకు యివ్వవలయుననే అభిప్రాయం వ్యక్తపరచడం జరుగుతున్నది. కాని ప్రభుత్వం యీ విషయాన్ని దరిమిలా ఆలోచించడం లేదని అనిపిస్తున్నది. అందుకని నేను యీ దినం యీ అవకాశమును కల్పించుకొని ప్రభుత్వ దృష్టికి, ప్రత్యేకంగా రెవిన్యూమంత్రిగారి దృష్టికి రెండుసూచనలు తీసుకురాదలచుకున్నాను.

లావునీ భూములు పట్టాలకు యివ్వడంలో ప్రభుత్వానికిగాని, యితరులకుగాని ఎటువంటి ఆక్షేపణలేదు. గ్రామాలలోనున్న భూమిహీనులకు భూముల నివ్వాలనే కోరిక అందరికీ వున్నది. అయితే ఎవరికి ఏ భూములు యివ్వవలయుననే విషయమునకు సంబంధించి మాత్రం ప్రతి తహసీల్‌లో తగు staff లేక యిది పరిష్కారం కావడంలేదు. జమాబంది సమయంలో మాత్రం వారిపై అక్రమంగా నేద్యం చేస్తున్నట్లు తావాను విధిస్తూ కాలము గడుపుతూ వస్తున్నారు. ఇతరమైన కార్యకలాపాలు తహసీల్దార్లకు, రెవిన్యూ యినస్పెక్టర్లకు అప్పగించడం వలన, యిందుకు ప్రత్యేకంగా staff లేకపోవడం వలన యీ సమస్య ఎప్పటికీ పరిష్కారం కావడం లేదు. Small savings కు సంబంధించి, బకాయి వసూళ్లకు సంబంధించి తహసీల్‌లో సిబ్బంది యింత percentage చేయవలయుననే ప్రయారిటీ ఎలా అయితే యివ్వబడిందో, ఆ ప్రయారిటీని యీ విషయమునకు సంబంధించి కూడా ఏర్పాటు చేయవలసి వుంది. ఆ విధంగా చేసిననాడే యీ సమస్య శీఘ్రతరంగా పరిష్కార మవుతుంది. ఆ విధంగా సిబ్బందిని నియమించి వారు గమక పనిని చూపించకపోయినచో T.A., D.A. లను ఆపివేస్తామనే నిబంధనకూడా పెట్టవలెను. ఆ విధంగా చేసినట్లయితే ఆరు నెలల కాలంలో యీ సమస్య పరిష్కారమయి పోతుందని నేను రెవిన్యూ మంత్రిగారికి సూచిస్తున్నాను,

బంచరాయి భూములకు సంబంధించినంతవరకు ప్రతి గ్రామములోను కొంత పర్సెంట్ భూమి ఉండాలా అక్కరలేదా అని నిన్న చాలమంది గౌరవ సభ్యులు ప్రసంగించారు. గ్రామాలలో పశువులను మేపుకొనుటకు బంజరుభూములు

ఉండడం చాల అవసరమనుటలో ఎవరికీకూడ రెండవ అభిప్రాయంలేదు. అయితే, అది పది పర్సెంట్ ఉండాలా, అక్కరలేదా, లేకపోతే ఎంత వుండాలి అనేది ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. బంచరాయిభూములు ప్రతి గ్రామంలోను తప్పనిసరిగా వుండాలి. భూములు లేనివారికి వుండే పశువులను మేపుకోవడానికి బంచరాయిభూములు ఉంటేనే అవకాశం దొరుకుతుంది. ఇప్పుడు సేద్యం చేయువారికి పశువులుంటే మేపుకోడానికి స్థలం లేక ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల 10 పర్సెంట్ భూమి వుండి తీరాలనే విషయంలో ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బంచరాయికు సంబంధించిన తరిభూములు కొన్ని వున్నాయి. 10, 12, సంవత్సరాలనుంచి హరిజనులు, వెనుకబడిన కులాలవారు సేద్యం చేసుకుంటూ వున్నారు. అటువంటివారికి ఎగ్జంప్షన్స్ ఇచ్చి. ఆ భూములను తొందరగా పట్టాల మీద ఇవ్వమని చెప్పవచ్చు. బంచరాయి భూములు మాత్రం పది పర్సెంట్ తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను ప్లానింగులో స్మాల్ సేవింగ్స్‌కు ప్రియారిటీ ఇస్తున్న విధంగానే లావునీభూముల విషయంలో ప్రియారిటీ ఇచ్చి, యీ సమస్యలను పరిష్కారం చేయాలి. రెవిన్యూ ఇన్స్పెక్టరులకు, తహాశీల్దారులకు ఇన్ని ప్రపోజల్స్‌ను ఇంతకాలంలో ఫైనలైజ్ చేయాలని చెప్పి, అట్లా చేయకపోతే వారికి టి.ఎ, డి.ఎ. లను ఇవ్వకుండా ఆపుచేయాలని మనవి చేస్తున్నాను. లావునీ భూములకు పట్టాలిచ్చే సమస్యతోపాటు, టూపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల సమస్యకూడ ప్రభుత్వాన్ని ఆవేదన పరుస్తోంది. ప్లాన్డ్ ఎకానమీలో, వెల్‌ఫేర్ స్టేట్‌లో ప్రభుత్వం రోజుకు ఒక క్రొత్త సమస్యను తనపైకి తీసుకొని పరిష్కారం చేయవలసివస్తుంది. ఈ సమస్యలు రోజురోజుకూ పెద్దవవుతూ. ప్రభుత్వాన్నే మింగేసేటట్లు పెరుగుతున్నాయి. టూపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల సమస్యను ప్రభుత్వం ఒక పెద్ద భూతంగా పెంచడానికి ప్రయత్నం చేస్తోంది. కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు చాలమంచిది. అయితే, దానిని ఏ రంగంలో, ఏవిధంగా విస్తరింపజేయాలనే ఆలోచన లేకుండానే ప్రతి రంగంలోను కో-ఆపరేటివ్స్‌ను పెడుతున్నారు. ఇది ప్లానులోకి రాదు, యీ ప్లాన్ పీరియడ్‌లో తీసుకోబడదు అని పైనవుండే ప్లానింగ్ కమిషన్ ఏ రీతిగా భూతంవలె వున్నదో అదే విధంగా కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్ అనేది ఒక భూతంలా తయారవుతున్నది. కో-ఆపరేటివ్ సెంటిమెంటును అన్ని రంగాలలోనూ ప్రవేశపెట్టి ఒక నీతి నిజాయితీ లేకుండా చేయడానికే దోహదం ఇస్తున్నారని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇది మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. టూపర్స్ కో-ఆపరేటివ్స్ మన రాష్ట్రంలో ప్రారంభించారు. ఆంధ్ర ప్రాంతంలో ప్రాహి

బిషన్ ఉన్నది. తెలంగాణాలో కూడా ప్రొహిబిషన్ రావాలని కోరుతున్నాము. కో-ఆపరేటివ్స్ ద్వారా కల్లుగీతపనివారికి పని కల్పిస్తామని ప్రకటించిన సత్యం కల్పం గత రెండు మూడు సంవత్సరాలనుంచి ఎంతవరకు నెరవేర్చగలిగారు, ఎంతవరకు అది సాధ్యమయింది? డిపార్టుమెంటువారు ఇచ్చిన లెక్కల ప్రకారం మనకు వచ్చిన భోగట్టా ప్రకారం మాస్తే ఆ సదుద్దేశంలోని 10 పర్సెంట్ కాని, కనీసం రెండు శాతంగాని సాధించలేకపోయారు. గీతపనివారికి యీ సొసైటీల వలన లాభ మేమీ కలుగలేదు. వీరిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి మరొక క్లాసును సృష్టిస్తున్నారు తప్పితే గీతపనివారికి మాత్రం ఏమీ పని కల్పించినవారు కావడం లేదు. అందువల్ల వీటిద్వారా దేశంలో కరప్షన్, డిమోరలై జేషన్ సృష్టించవద్దని మనవిచేస్తున్నాను. కేరళలో కమ్యూనిస్టు పార్టీవారు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాలలోను కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేశారు అవి సక్రమంగా పనిచేశాయో, లేదో చేసా విమర్శలోకి పోదలచుకోలేదు. కో-ఆపరేటివ్ సొసైటీలు అక్కడ సక్రమంగా పనిచేయలేదు. ఒక సెక్ట్ కొరకు మాత్రమే అవి ఉద్దేశింపబడ్డా యని కంప్లయింట్ చేసినప్పుడు, చాల ఆందోళన చేసినప్పుడు, ఇంకొక రాష్ట్రంలో అదే రకమైన కో-ఆపరేటివ్ సొసైటీలను ప్రారంభించడ మెందుకు? ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వంలో లేకపోవచ్చు. ఏ పార్టీ ప్రభుత్వంలో వున్నప్పటికినీ, మంచిదికాదు అని ఒకచోట అనుకున్నప్పుడు రెండవచోట మంచిదెల్లా అవుతుంది? ఒకచోట కో-ఆపరేటివ్ ఉద్యమం మంచిది కాదని, ఇక్కడ మళ్ళా తెచ్చినంతమాత్రమున దీనికి శాంక్టిటీ ఎల్లా దొరుకుతుందో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ కె. నర్సయ్య (సిరిసిల్లా-రిజర్వుడు) : అధ్యక్షా, లావునీ భూముల విషయంలో నిన్నటినుంచి చర్చజరుగుతున్నది. లావునీభూముల సమస్యను శాసన సభ్యులు ఏవిధంగా ఎదుర్కొంటున్నారో, ప్రజలు మమ్ములను ఎట్లా ప్రశ్నలు వేస్తున్నారో—అంతా ప్రభుత్వానికి యీ సభద్వారా చెప్పడంజరిగింది. ఇది క్రొత్తగా పుట్టిన సమస్యకాదు. కాంగ్రెసు అధికారమునకు రాకముందునుంచీ వున్నది. మనకు స్వరాజ్యం రాకముందు, భూములు లేనివారికి భూములు ఇస్తామని, తిండికీ, బట్టకు కొరతలేకుండ జేస్తామనీ. విద్య, విజ్ఞానము కలుగజేస్తామని పెద్దపెద్ద ఉపన్యాసాలుచేసిన పెద్దలు అధికారంలోకి వచ్చినతరువాత ఇంతవరకూకూడ యీ సమస్యను పరిష్కరించకపోవడం చాలవిచారకరమైనటువంటిది. భూసంస్కరణల బిల్లుద్వారాకూడ పేద ప్రజలకు ఏమీదొరకకుండా, భూస్వాములకు, పెత్తందారులకు కట్టబెట్టే ప్రయత్నమే చేస్తున్నారు. ఇది ఇలా

వుండగా, పోరంబోకుభూములను పట్టాలపై ఇవ్వడానికికూడ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నదో అర్థంకావడంలేదు. చెట్లుపుట్టలు కొట్టి, భూమిని సేద్యానికి తెచ్చి, కష్టపడి సాగుచేసుకుంటున్న పేదలనుకూడ, వారు కాస్తు చేసేముందు ప్రభుత్వానికి తెలుపలేదనే కారణంతో వారిని వెళ్ళగొట్టడం జరుగుతున్నది. రశీదులు లేవని, రికార్డులో వారు సాగుచేస్తున్నట్లు లేదని కారణాలు చెబుతున్నారు. ఆ ప్రజలను బాధలకు గురిచేయడంలోని ప్రభుత్వ వుద్దేశం ఏమిటి? ఈ ప్రభుత్వం ఒకరకమైన వారికే సేవచేయాలనుకుంటున్నదా? దొరలను, పెద్దపెద్దవారినిమాత్రమే కాపాడాలనుకుంటున్నదా? పేదవారు వారి మనసులో లేరా? వారి రాజ్యంలో పేదవారినిచూడరా? పేదవారిని చెప్పు చేతలలో బానిసలుగా వుంచాలనుకుంటున్నారా? భూములను పట్టాలకు వారికి ఇచ్చినట్లయితే, ఇక భూస్వాముల పొలాలు దున్నడానికి, కలుపుతీయడానికి మనుషులు దొరకరని, పాలేరులు ఉండరని, గుమాస్తాలుగా ఎవరూవుండరని అనుకుంటున్నారా? వారి వుద్దేశం ఏమిటి? వారు నిజంగా పేదవారికి పట్టాలివ్వదలచుకుంటే ఎప్పుడో ఇచ్చేవారు. ఇక్కడ ఇన్ని అన్యాయాలు జరుగుతూవుంటే హరిజనుడైన శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వుంటూ చూస్తూ ఊరకుంటే, క్రిందనున్నవారు మీ మనుషులే అధికారంలోవుండి అన్యాయానికి దిగుతున్నారు కదాయని సవాల్ చేస్తున్నారు. శ్రీ సంజీవయ్యగారు నాకు అధికారమేమున్నది, నా వెనుక బలగమేమున్నది, పెద్దరాక్షసులవంటివారు నన్ను బంధికానాలో వేసివుంచి, నన్ను మాట్లాడకుండాచేస్తున్నారు అనుకొని చప్పుడుచేయకుండా ఊరుకుంటున్నారా? అది వారికికూడ మంచిదికాదని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల, రికార్డులలో పేర్లులేకపోయినా, రశీదులు లేకపోయినా ఒక కమిటిని నియమించి, అన్ని జిల్లాలు పర్యటనచేయించి, యీనాటివరకు ఎవరు కాస్తు చేస్తున్నారో, ఎవరు కబ్జా హక్కులు కలిగివున్నారో తెలుసుకొని తప్పనిసరిగా వారికి తొందరలో పట్టాలు ఇచ్చేటట్లు చూడాలని వారికి మనవిచేస్తున్నాను.

అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ మున్నగు కార్యక్రమాలున్నాయి. వీటివల్ల ఎంతమంది హరిజనులు బాగుపడ్డారు? ఎంతమంది కూటికి, గుడ్డకు కొరతలేకుండా బ్రతుకుతున్నారు? మొట్టమొదట లావుని భూములను పేదవారికి, హరిజనులకు యిచ్చి బ్రతకనివ్వాలడని కోరుతున్నాను. లేకపోతే, యీ దేశంలో పేదవారు, బ్రతకకూడదా? ప్రభుత్వంవారు ఒక క్లాసుకు సంబంధించిన వారికే సేవచేయదలచుకున్నారా? పేదవారికి సేవచేయదలచుకోలేదా? అయితే అట్లాచెప్పండి అని అడుగుతున్నాను. మేము ఏమీ చేయం, బానిసలుగానే, మాచెప్పుచేతలలో ఉండాలి, అని చెప్పమనండి. అట్లాచెప్పితే, ఇక యీ

ప్రభుత్వంలో మాకు తావులేదనుకొని, మాట్లాడకుండా, అన్న మోరామచంద్రా అని బాధలు పడుతూ వుండడానికి వీలవుతుంది. తావానులు వేసినందువల్ల ఒక హరిజనుడుకూడ 10 రూపాయలపంటకంటె ఎక్కువ పండించలేదు. ఇప్పుడు రెండువందల రూపాయలు కట్టమని బాధలు పెడుతున్నారు. వసూలు చేయడం కూడ అయిపోయింది. ఇప్పుడది పెండింగులో ఉన్నదంటున్నారు. వసూలు చేసిన డబ్బు పటేల్, పట్వారీలచేతులలోనే వున్నది. మీరు నిజంగా ఈ అన్యాయానికి పాలుబడితే గోరంతలు కొండంతలై మీ వినాశనానికి దారితీస్తుందని చెబుతున్నాను. మీ ప్రతిష్టకు మీ మంచితనానికి 'క్రెడ్డ' అటంకం కలిగించేవిధంగా— రజాకారులకు తోడ్పడి పేదముస్లిములు ఉద్యోగం లేకుండా తిండిలేకుండా బట్ట లేకుండా ఏ విధంగా కష్టపడుతున్నారో — అదే గతి పడుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎవరికి పట్టేది ?

శ్రీ కె. నరసయ్య : ఈ ప్రభుత్వానికి, అన్యాయాలకు పాలుపడే వారికి—

మిస్టర్ స్పీకర్ : మాటలు ఏమిటో, అర్థంఏమిటో తెలియకుండావుంది. రజాకారులైతే బావిలో పడతారు అంటున్నారా.........

శ్రీ కె. నరసయ్య : నవాబులు రజాకారులచేత చేయించి వారిని గంగలో, సముద్రంలో పడిచిపెట్టినట్లే. కూటికి గుడ్డకు లేకుండా—

మిస్టరు స్పీకరు : రజాకారులకు దీనికి సంబంధంలేదు. ఎలక్షన్లలో ఓడిపోతారని చెప్పండి కాని రజాకారులగొడవేమిటి ?

శ్రీ కె. నరసయ్య : అనేకవిధాలుగా పేదలకు బాధలు కలిగించడం, పట్టాలు ఇవ్వకపోవడం మహా అన్యాయం, ఘోరం. భూస్వాముల చేతులలో వున్న కంచెలను బంజరు భూములను స్వాధీనంచేసుకోవాలంటే ప్రభుత్వానికి దక్షత లేదు. వారిని ఏమీచేయలేకుండా పోతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఏదో చేస్తున్నామంటూ బంజరుభూములను తీసుకునే తాహతు లేకపోతే మీరుచేసే పని ఏమిటి :

మిస్టర్ స్పీకర్ : రజాకారులమాట ఎత్తవద్దు.

శ్రీ యమ్ నాగిరెడ్డి : భూములులేక కోసం—

శ్రీ కె. నరసయ్య : తొందరగా కమిటీనివేసి ప్రభుత్వం వాటిని దక్కించుకోవాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీమతి సుమిత్రాదేవి (జూబిలీహిల్స్-రిజర్వుడు): అధ్యక్షా, నిన్నటి నుంచి బంజరు భూములగురించి చర్చించుకుంటున్నాము. తెలంగాణా ఏరియాలో బంజరుభూములు చాలా ఉన్నవి. బంజరుభూములు, ఫారెస్టు పోరంబోకులు, ఖారిజ్ ఖాతాలు, మాలకుంట మొదలైనవెన్నో ఉన్నాయి. తెలంగాణాలో భూమిలేదన్న సమస్యలేదు. వాటిని ఏ విధంగా ఉపయోగపరచుకోవాలన్నదే మనకు చిక్కకుండావుంది. మంత్రిగారు దీనిని చిక్కించుకోవాలనే చాలా ప్రయాసపడుతున్నారు. అయినా పట్వారీలు, భూస్వాములు ఒకటై ప్రభుత్వానికి రికార్డు అందకుండా చేస్తున్నారు. దానికై మంత్రిగారు ఈ మధ్య—

మిస్టర్ స్పీకర్ : మీరుకూడా కమ్యూనిస్టుల మాదిరే మాట్లాడు తున్నారే!

శ్రీ యమ్ నాగిరెడ్డి : ప్రభుత్వం మంచిదే, వారెవరో చేయడంలేదని—

శ్రీమతి సుమిత్రాదేవి : ఇపుడు మంత్రిగారు ఒక స్పెషల్ తహసీల్దారును ఏర్పాటుచేశారు. అన్ని కారిజ్ ఖాతాలను ప్రభుత్వం స్వాధీనంలోవున్న భూములన్నింటిని సర్వేచేయించడానికి స్పెషల్‌గా బ్రాంచిని వేశారు. వారు కూడా పట్వారీలు చేసినట్లే చేస్తారో, ఏమో అనే అనుమానాలు కలుగు తున్నాయి. 400, 800 ఎకరాలున్న భూస్వాములు సాగుఅయే భూములను వారి స్వాధీనంలోనే పెట్టుకుని ఉన్నారు. వాటిని విడిపించడానికి ఎవరు మంత్రి గారికి తెలియజేసినా, మధ్యలో ఏమి అవుతుందో కాని ఏమీప్రయోజనం ఉండడం లేదు. ఒక గ్రామంలో ఏ భూమిలేని హరిజనుడు కాని వెనుకబడిన తరగతులవాడు కాని 4 ఎకరాల భూమి దున్నుకుంటూంటే వానిమీద తావానులువేసి పేచీలు చేయించడం జరుగుతూవుంటుంది. భూస్వాములు పట్టాదారులు వారిని వదలిం చుకునేట్లు తావానులు వేయించడం మాత్రమేకాక కుండలు 'బాసను' లు అమ్మేటట్లు చేస్తున్నారు. లావునీ కమిటీ సిఫార్సు చేసిన భూములు ఇంతవరకు పట్టాలు కాలేదు, కొన్నిభూములు ఎవరిపేరిట లావునీ సిఫార్సుచేశారో వారికి స్వాధీనంకూడా చేయలేదు. 'మాకు సిఫార్సు అయినభూమి, ప్రభుత్వంవారు ఇచ్చారు. మాకు ఇవ్వండి' అంటే గట్టుకొట్టి తలలు పగులగొట్టడం జరిగింది.

పోలీసుల విషయం చెప్పడానికేలేదు. హరిజనులంటే ఎవరూ జోక్యం కలిగించుకోరు పట్టాలు కాకుండా హరిజనులకు తక్కావీలు దొరకవు, ఇంజన్లు దొరకవు, ఏమీదొరకవు. హరిజనాభివృద్ధి అంటే వ్యవసాయానికి తగిన సదుపాయాలు లేకుండా ఎట్లా వ్యవసాయం చేస్తారో అర్థంకాకుండావుంది. లావునీ కమిటీ సిఫార్సుచేసిన భూములకే పట్టాలు చేయలేదు. ఎందుకు రికార్డుదొరకలేదో అర్థం కాకుండావుంది. ఇప్పుడైనా భూసంస్కరణలకొరకు స్పెషల్‌గా ఒక బ్రాంచి వేశారు కనుక శాసనసభ్యులను పంచాయితీ సభ్యులను consult చేసి enquiry పెట్టి లావోనీ సిపార్సుచేసిన విధంగా ఎవరి భూములను వారికి స్వాధీనమయ్యేట్లు చేయగలరని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను, రెండవది, జాగీరులన్నింటిని ప్రభుత్వం తీసుకుని డబ్బుచెల్లిస్తున్నది. గ్రామాలలో 1000 ఎకరాలు 800 ఎకరాలు జాగీరులున్నాయి. అవి ఎవరి స్వాధీనంలోవున్నాయో, లాభం ఎవరు పొందుతున్నారనేది కూడా ప్రభుత్వానికి తెలియకుండా ఉన్నట్లున్నది. నా నియోజకవర్గంలో జాగీరు భూములు భూస్వాముల స్వాధీనంలో వున్నవి. కలెక్టరేటు మధ్య ప్రభుత్వం మధ్య ఏదో నడుస్తోంది కాని ఇంతవరకు ఏ చర్య తీసుకోన లేదు. పేదలకు పంచడానికి భూమి కావలసివుంది. కనుక ప్రభుత్వం వీరిపై గట్టిచర్య తీసుకుని గజంభూమినుంచికూడా దున్నేవారిని తొలగించకుండా బీదవారికి భూమినంతను అందజేయగలరని ఆశిస్తున్నాను.

*శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు) :- అధ్యక్షా, బంజరు భూములను చాలా కాలంనుంచి ప్రభుత్వం పేదవారికి హరిజనులకు ఇస్తామని అంటున్నారు. ప్రస్తుత మంత్రిగారు కూడా ఈ సంవత్సరం లోగానే బంజరు భూముల పంపకం పూర్తి చేస్తామని చెబుతున్నారు. అందుకు ప్రభుత్వమునకు హృదయపూర్వకముగా వందనములు చేయుచూ కొన్ని విషయాలను మాత్రం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో చాలవరకు బంజరుభూములున్నాయి. కొన్ని గ్రామాలలో 70 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు ఉన్న భూమి విషయంలో నాలుగు సంవత్సరాలనుంచి దరఖాస్తులు పెడుతున్నారు. గౌరవనీయులైన మన రివెన్యూ మంత్రిగారికి ఏప్రిలు నెలలో 70 ఎకరాల బంజరుభూమి విషయంలో అన్యాయం జరిగిందని ఒక దరఖాస్తు ఇచ్చాను. ఇంతవరకు తహసీల్దారుగారికి కూడా ఆ దరఖాస్తు అందలేదని చెబుతున్నారు. నిడగల్లులో 200 ఎకరాలు సాగు చేస్తున్నారు. వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెలలో ఆ విషయంలో ఇన్‌క్వయిరీ చేయాలని పిటిషన్ పెట్టాము. ఇంతవరకు ఏమీ జరుగలేదు. నేనుస్వయంగా వ్రాయించాను, అధ్యక్షా.

పెద్దింపేటలో **300** ఎకరాలు, కొరాడులో **200** ఎకరాలు——ఇవన్నీ స్పెసిఫిక్ కేసులు. పేదవారు చేసుకునే పోరంబోకు భూమిని భూస్వాములు అన్యాయం చేస్తున్నారని స్వయంగా మంత్రిగారితో మనవి చేసినాను ఇంతవరకు తహసీల్దారుకే కాగితాలు అందలేదు అంటున్నారు. దీనికంతా కారణం ప్రభుత్వం పేదవారియందు చాలచిన్న చూపుచూడడమే. పదిసంవత్సరాలనుండి సాగవుతున్న భూమికి పట్టా ఇవ్వడానికి కూడ రివిన్యూ ఇనస్పెక్టరుగారికి వందరూపాయలు — యిస్తేగాని బీదవారు గిన్నెలు ముంతలు తనఖా పెట్టుకొని యిస్తేగాని—చేయనంటున్నారు. బంజర భూములు యిస్తాము దరఖాస్తు పెట్టమంటారు. వారే ప్రాపగాండా చేస్తారు. అధ్యక్షా. మా జిల్లాకు సంబంధించినంతవరకు గ్రామాలలో బియ్యంవేసి కోళ్లను పిలిచినట్లు రివిన్యూ ఇనస్పెక్టర్లు హరిజనులను పిలుస్తున్నారు. రైతులను పురిగొల్పుతున్నారు. బీదవారు ఏమి డబ్బు యిస్తారు? భూకామందులు వందలకొలది రూపాయలు ఇస్తారు వారిపేర నమోదు అయినట్లు చూస్తారు. అలాంటప్పుడు నిజమైన బీదవారికి భూమి యిస్తామంటే యిచ్చినట్లు చేయాలి. లేదంటే లేదని చెప్పాలి. నిన్న మన భూసంస్కరణల బిల్లును pass చేశాము. దాని మూలంగా సెంటు భూమి అయినా హరిజనులకు వెళ్లలేదు. అధ్యక్షా ప్రజలలో చాల అసంతృప్తి ఉంటున్నది కాబట్టి భూమి యిస్తాం అన్నప్పుడు ఒకరి దగ్గరనుంచి తీసుకుని యివ్వకపోయినా గవర్నమెంటు భూమి ప్రస్తుతం హరిజనులు సాగుచేసుకుంటున్న భూమికే పట్టాలు యివ్వడానికి తగినచర్య తీసుకోవాలి. అధ్యక్షా. **12** సంవత్సరాలైనది స్వరాజ్యం వచ్చి. హరిజనులకు, పేదవారికి ప్రభుత్వం బంజర్లు యిస్తుంది అంటున్నారు. కాని వారు సాగుచేసుకుంటున్న భూములను లాక్కుంటున్నారు అధ్యక్షా. ఆ విధంగా మా జిల్లాలో ఎంతోమంది రివిన్యూ ఇనస్పెక్టర్లు చేశారు. ఎన్నో కేసులు తహసీల్దారు దగ్గర పెండింగులో ఉన్నాయి నేను స్వయముగా ఋజువు యిస్తాను. అధ్యక్షా. జిల్లా కలెక్టరుగారినో, ఆర్.డి.వో. గారినో "ఎక్కడయ్యా హరిజనులకు అన్యాయం జరిగింది" అని నా ద్వారా కొంచెం అడగమని నేను వెంటనే చెబుతాను, అధ్యక్షా. **800** ఎకరాల భూమిని ఎవరికీ చెందని భూమిని భూస్వాములకు పట్టాలు చేసారు, అధ్యక్షా, ఎంత విచిత్రమో చూడండి. భగవాన్‌దాస్‌గారు అనే జిల్లా కలెక్టరుగారు **300** ఎకరాల భూమిలో హరిజనులకు కాలనీ కట్టించి ప్రభుత్వానికి మంచిపేరు తెస్తానన్నారు. అలాగే అనుకున్నాం. జిల్లా కలెక్టరుగా ఇంకొకరు వచ్చి ఆ భూములు భూస్వాములుకి అనేశారు. ఆంధ్ర పితామహులులాంటి వారు రంగారెడ్డిగారు హరిజనులకు భూమి యిస్తాం, యిస్తాం అంటున్నారు. ఎవరికైనా సెంటు భూమైనా ఇస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను గ్రామాలలో కలహం అయిపోతుంది. హరిజనులకు భూములు యిస్తాం దరఖా

స్తులు పెట్టండి అని ఆఫీసర్లే ప్రాపగాండా చేస్తున్నారు. దాంతో అటాన్నర కాగితం మీద కరణంగారిచేత వ్రాయించి ఇస్తున్నారు. ఆంధ్రలో ప్రొహిబిషను ఉంది. ప్రతి తాలూకాలో దుకాణం పెట్టడం, రెండేసి వందలు అమ్మేయడం సాయంకాలం పోలీసు స్టేషను దగ్గర నాలాంటివారు వింటూ ఉండగానే "ఇదిగో గాంధీ ఫండ్. గాంధీగారు పెట్టిన భిక్ష" అంటున్నారు. ఎంత ధర్మమో చూడండి ఈ విషయాలు పోలీసు మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు స్వయముగా చెప్పాను. పోలీసు ఐ జి. ఏమి చేస్తున్నారో ఆ సారాకండలు ఏమయిపోతున్నాయో తెలియదు.

మిస్టర్ స్పీకర్ :— భూముల విషయం మాట్లాడండి.

శ్రీ పి. గున్నయ్య :— అదే చెబుతున్నాను. బంజరు భూములమీద వచ్చిన లంచాలు "గాంధీఫండ్" అంటున్నారు. అధ్యక్షా. "గాంధీగారు పెట్టారు. హరిజనులకు భూములు ఇస్తామని ప్రాపగాండా చేస్తాం. చేసిన తరువాత రైతులందరూ వస్తారు డబ్బు యిస్తారు" అనుకుంటున్నారు. భూస్వాములు యిష్టం వచ్చినట్లు డబ్బు యిచ్చేయడము. ఆక్రమించుకోవడం యీ విధముగా కాకుండా కాంగ్రెసుపార్టీకి, కాంగ్రెసు ప్రభుత్వానికి, దేశం అభ్యుదయానికి ముందంజ వేయాలంటే మంచిపని చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తున్నాను. నేను చెప్పిన మాటలు నిజం అవునో కాదో ఋజువు కావాలంటే పది కేసులు ఇప్పుడున్న జిల్లా కలెక్టరుగారికి అప్పచెబుతాను. రేపు 16వ తారీఖున వెళ్ళిపోతున్నాను నన్ను అడగమనండి, నా సాక్ష్యం పుచ్చుకోమనండి. నేను అసెంబ్లీలో చెప్పింది అంతా ఇక్కడే ఉండిపోతుంది. దిగువకు "ఫలానా శాసనసభ్యుడు యీ విధముగా చెబుతున్నారు. దీని సంగతి ఏమిటి" అని మంత్రిగారు ఒక దఫా అయినా అడిగితే ఆఫీసర్సుకి భయం వస్తుంది. ఇప్పటికైనా మంచిపని చేయడానికి పూనుకున్నందుకు చాల సంతోషం. ఇంకా చిరకాలం ఈ ప్రభుత్వం నాయకత్వం ఉండాలి. తరువాత మరో పదేళ్లపాటు తమరు అధ్యక్ష పీఠాన్ని అలంకరించి మా కష్టసుఖాలు చూసి సభా కార్యక్రమం నడిపిస్తారని విన్నవిస్తూ యీ అవకాశం యిచ్చినందులకు తమకు కృతజ్ఞత తెలుపుకొంటూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు) :— అధ్యక్షా, బంజరు భూముల గురించి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కర్నూలులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉండగా 1954 వ సంవత్సరంలో శాసనసభ ఏకగ్రీవంగా ఒక తీర్మానమును ఆమోదించినది. దాని తరువాత ఒక జి.వో. తయారు చేశారు. తీర్మానం ఏఉద్దేశంతో చేశారో దానిని నెరవేర్చకుండా మొన్న యీమధ్య ఆంధ్రప్రదేశ్

ఏర్పడిన తరువాత జీ.వో. చేసి పంపకం చేయకుండా కాలయాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 1406, 1407 నంబర్లుగల జీ.వోలు చేశారు. రంగారెడ్డిగారు 1724, 1725 నంబర్లుగల రెండు జీ.వోలు చేశారు. ఈ జీ.వోలు వచ్చి 20-30 సంవత్సరాలు బంజరు భూములు సాగుచేసుకుంటున్న వారిని తొలగించడానికి, వారిమీద సెంటుకి 1-8-0 చొప్పున పెనాల్టీలు వేయడానికి ఇండ్లు, ఆస్తులు జప్తుచేసి, వ్యవసాయం చేస్తున్న భూములలో పంటలను నాశనం చేసి వారిమీద కేసులుపెట్టి పేదవారిని అనేక బాధలకు గురిచేయడానికి ఉపయోగపడ్డవి. ఆంధ్రశాసనసభ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని గౌరవించవలసిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేదా ? 20 సంవత్సరాలనుంచి బయట ఉద్యమం నడచి, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు ఎడతెగని ఆందోళన చేసిన ఫలితంగా కర్నూలు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినదనే సత్యాన్ని మన ప్రభుత్వం గుర్తించాలి. 20-30 సంవత్సరాలనుంచి అధికాహారోత్పత్తి అనే పేరుతో బంజరుభూములను సాగుచేస్తున్నారు. అభ్యంతరం లేని పోరంబోకు భూములను అధికాహారోత్పత్తి స్కీముక్రింద యిచ్చారు. వాటినుండి కేసులు పెట్టి తొలగిస్తున్నారు. అదేవిధముగా కో-ఆపరేటివు సొసైటీలు లేబరు సొసైటీలు ప్రభుత్వందగ్గర భూమిని లీజుకు తీసుకుని చేస్తుంటారు, అటువంటి భూములకు పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించినది. అవికూడా పోరంబోకు భూములే. ఒకచోట ప్రభుత్వం అంగీకరించినప్పుడు అవేభూములను హరిజనులు సాగుచేసుకుంటే పట్టాలు యివ్వడానికి అభ్యంతరం చెప్పి వారిమీద అనేక కేసులు పెట్టారు భూముల నుండి తొలగిస్తున్నారు. ఎవరికీ అభ్యంతరంలేని పోరంబోకు భూములను సాగుచేసుకుంటున్నప్పటికీ పెట్టినకేసులు 996 ఉన్నాయి. కొత్తపేటతాలూకాలో నరేంద్రపురంలో 20 ఎకరాలు సాగుచేస్తున్నారు. అదే విధంగా గంటి గ్రామంలో, పెదపూడిగ్రామంలో 30 సంవత్సరాలనుండి అధికాహారోత్పత్తి స్కీముక్రింద బంజర్లు సాగుచేస్తున్నారు. వారిని ముప్పుతిప్పలు పెడుతున్నారు. అదికాక assessed waste, unassessed waste మా జిల్లాలో ఉంది తుని తాలూకాలో కొన గ్రామం ఉంది. 4 వేల ఎకరాలు sea shore న బంజరుభూమివుంది. ప్రభుత్వమే అందులో జీడిమామిడితోటలు వేసినది. ఆ మొక్కలు పనికిరాకుండాపోయినవి. ప్రజలు రెండువందల ఎకరాలు ఒకచోట, 100 ఎకరాలు ఒకచోట ఆక్రమించుకొని సాగుచేస్తున్నారు. దివ్యముగా మొక్కలు పెరుగుతున్నవి. ఈ బంజరనుకూడ పంచమని ఎంతోకాలముగా ఆందోళన జరుగుతోంది. రాజోలుతాలూకా అంతర్వేదిలో 500 ఎకరాలు బంజరుభూమివుంది. అదికూడ పంపకముచేస్తారనే ఆశతో ఎవ్వరూ ఆక్రమించుకోలేదు అనేక సంవత్సరాలనుంచి సాగుచేసు

కొంటున్న పోరంబోకులను లాక్కొని రాజకీయబాధితులకు ఇచ్చారు. మేము ఒకసారి శాసనసభలో అడిగితే 'మేము ఇవ్వలేదు' అని చెప్పారు. రాజకీయ బాధితులకు భూములు ఇవ్వాలనే G. O. ప్రశ్నించడానికి వీలులేకుండా తయారు చేశారు. ఆ తొలగించబడ్డవారికి భూములు చూపించడానికి ప్రభుత్వము అంగీకరిస్తుందా అంటే అదిలేదు. తెలంగాణాలో బంచరాయి భూములున్నాయి. లావునీ కమిటీని వేశారు. ఆ కమిటీ సిఫార్సులను అయినా అమలు జరపడంలేదు. ఈ లావునీ కమిటీచేసిన సిఫార్సుల ప్రకారము భూములకు పట్టాలు రాలేదని గౌరవసభ్యులు చాలమంది చెప్పారు. 10% మినహాయించాలని అంటున్నారు. 10% మినహాయిస్తే ఇప్పుడు సాగు చేసుకొంటున్న వారందరిని తొలగించవలసి వస్తుంది. 3% కు కాని, 4%కు కాని తగ్గిస్తామని కళా వెంకటరావుగారు ఈ అసెంబ్లీలోనే చెప్పారు.

P. W. D. పోరంబోకులు వున్నవి. అవి డిపార్టుమెంటుకు అవసరంలేదు. కాకినాడ తాలూకాలో గొర్రిపూడి సొసైటీఅనేది 10, 15 సంవత్సరాలనుంచి 5 ఎకరాల పోరంబోకును సాగుచేస్తున్నది. 1954 లో lease అపుచేశారు Lease కు ఇస్తే ప్రభుత్వానికి నష్టములేదు. అవసరమువచ్చినప్పుడు డిపార్టుమెంటు తీసుకోవచ్చును. అలాగే రాజోలు తాలూకాలో అగ్నికులక్షత్రియుల సొసైటీకి 12 ఎకరాలు lease కు ఇచ్చి మరల ఉపసంహరించుకొన్నారు. వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకాలో చక్రవర్తి అనే భూస్వామి కొన్ని వందల ఎకరాల బంజరును ఆక్రమించుకొనివున్నాడు. ప్రభుత్వము వారిని తొలగించలేకపోతోంది. ప్రభుత్వపక్షమునుంచి మాట్లాడిన సభ్యులలో కూడ ఈ తీర్మానములోని కొంతభాగాన్ని వ్యతిరేకిస్తున్నా అసలు తీర్మానాన్ని బలపరుస్తున్నారు.

కళా వెంకటరావుగారు జారీచేసిన జి ఒ లో ఒక బంజరుభూమి ప్రక్కనగాని, పోరంబోకు ప్రక్కనగాని ఎవరైన రైతుగాని, భూస్వామిగానివుంటే వారికి 40 సెంట్లు కలుపుతామని చెప్పారు మెట్ట అయితే 2½ ఎకరాలు కలుపుతామని చెప్పారు. కాని రంగారెడ్డిగారు పంపిన జి. ఒ. 1724-25 లో పల్లమయితే ఒక ఎకరము, మెట్టఅయితే 2½ ఎకరాలు కలుపుతామని అంటున్నారు. ఇది కనుక అమలులో పెడితే ప్రతి సాగుదారు..........

ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) : వ్యతిరేకముగా చెప్పుతున్నారు. కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టిన జి ఒ లో ఒక ఎకరము పల్లము,

2 ఎకరాలు మెట్ట అన్నారు. నేను పెట్టిన జి. ఒ లో ఒక 2½, 5 ఎకరాలు అన్నాము.

శ్రీ జి. నాగేశ్వరరావు : మంత్రిగారు ఇంకొకటి చెపుతున్నారు. పంపకము విషయములోకాదు మేము చెపుతున్నది అధ్యక్షా. పేదవారికి ఎంత ఇవ్వాలనే విషయములో 2½ ఎకరాలు పల్లం, లేక 5 ఎకరాలు మెట్ట ఇవ్వాలని సరిచేశారు. అదిసరే. ఇప్పుడు సాగుచేసుకొంటున్న బంజరుభూమి ప్రక్కన ఎవరైన రైతుగాని, భూస్వామిగాని వుంటే వారి convenience కోసము ఈ సాగుచేసుకొంటున్న బంజరుభూములలోనుంచి ఒక ఎకరము పల్లము అయి తేను, 2 ఎకరాలు మెట్టఅయితేను మార్కెటురేటుకు అమ్మివేస్తామని రంగా రెడ్డిగారి జి. ఒ లో వుంది. ఇప్పుడు ఒక ఎకరము, అరఎకరము సాగుచేసుకొం టున్న వారందరు భూములనుకోల్పోవలసి వస్తుందని గుర్తించాలి.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ఇది కూడ మొదటినుంచి వున్నదే.

శ్రీ జి. నాగేశ్వరరావు: ప్రతి బంజరుభూమి ప్రక్కన రైతు వున్నాడు. వారు తేలికగా ఈ భూమిని కొనుక్కొని సాగుచేసుకొంటారు. ఇవన్నీ బీదలకు అపకారముచేసేవిగావున్నవి. వీటన్నింటిని తొలగించి ఈ బంజరు భూము లను సక్రమముగా పంపిణీచేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఇ. బసప్ప (ముస్తాల్-రిజర్వుడు) : పోరంబోకు భూములను పట్టాపై ఇచ్చేవిషయములో తేబడిన తీర్మానమునుగురించి కొన్నివిషయాలు మనవి చేయదలచుకొన్నాను. వృధాగావున్న పోరంబోకు, గైరాను, ఖారీజ్‌ఖాతా భూము లను పట్టాపై ఇవ్వడము, కబ్జాపై వున్నవారిని తొలగించకుండా వుండడము జరగాలి అని మనవిచేస్తున్నాను. ఎక్కడచూచినా వృధాగా ఒక్కసెంటుభూమి కూడ లేదు. ఈ భూములలో రైతులు కాస్తుపైవున్నట్లు మనవిచేస్తున్నాను. ఇలాంటిభూమికి ఇంతవరకు పట్టాలు ఇవ్వడం జరగలేదు. 1946 లో grow more food scheme క్రింద జారీ చేయబడిన ఆర్డరు అనుసరించి అనేకమంది ప్రభుత్వభూములను ఆక్రమించుకొని సాగుచేస్తూవస్తున్నారు. ప్రతి గ్రామానికి 10% గైరాను వుండాలని ప్రభుత్వముయొక్క ఆలోచనలో వున్నట్లువుంది. 10% గైరానువుండవలసినదేనా, అంత అవసరములేదా అని ఆలోచించాలి. ఒకతట్టు అధిక పంటలను పండించాలనే అభిప్రాయముతో రైతులకు తక్కావి రుణాలు, ఎరువులు మొదలైన సౌకర్యాలు ఇస్తున్నాము.

ఇంకొక వైపున కబ్జాలో వున్నవారిని భూములనుంచి తొలగించేదానికి ఆర్డర్లు పంపుతున్నాము. ఇది ఎంత వ్యతిరేకముగావుందో గ్రహించాలి. అధికపంటలను పండించి ప్రజలను పోషించే ఆలోచనచేయాలి. పశువులను పోషించడానికి కొంత భాగము వుంచకూడదని కాదు నా అభిప్రాయము. పశువులనిమిత్తము కూడ కొంత గైరానును వుంచవలెనని మనవిచేస్తున్నాను.

ప్రభుత్వం ఒక విషయం గమనించాలని నేను మనవిచేస్తున్నాను. యజమానులు తమ పంటను ఎక్కువగా పండించాలనే అభిప్రాయంతో ఎక్కువ ధరకు పశువులను కొనుక్కొని ఎంతో శ్రద్ధగా పోషించుకొంటున్నారు. వాటిసాయంతో ప్రభుత్వం ఇచ్చే బంజరుభూములను కాని, గైరానులు కాని సాగులోనికి తెచ్చుకోవచ్చునని వారు వాటిని మరీ శ్రద్ధగా పోషించుకొంటూ సంరక్షించుకొంటున్నారు. ఆ దృక్పథంతోనే పది ఎకరాలు కల వ్యవసాయదారుడు రెండు జతల ఎద్దులను, వంద ఎకరాలు గల వ్యవసాయదారుడు పది జతల ఎద్దులను కొంటాడు. అలా వారు ఎటువంటి భూమినైనా సాగులోనికి తెచ్చే ప్రయత్నాలు చేసుకొంటున్నప్పుడు ప్రభుత్వం ఆ భూములను ప్రత్యేకంగా వుంచాలనే అభిప్రాయానికి రానవసరంలేదు. అసలు గ్రామాలలో ఒక్క సెంటుభూమి, కూడా వృధాగాలేదు. **1946** వ సంవత్సరంలో జారీ అయిన జీ వో. ప్రకారం గ్రోమోర్‌ఫుడ్ స్కీముక్రింద ఆ ప్రాంతాలలోవున్న భూములను ఆక్రమించుకొని సాగుచేసుకొంటున్నట్లు రికార్డులలో వుంది. ఆ రికార్డులు ప్రభుత్వంవరకు రాకపోవచ్చును. వారి పటేల్ పట్వారీలవద్ద ఆ రికార్డులు వున్నాయి. వారిని తొలగించే సమస్య వచ్చినప్పుడు దానితోపాటు మరికొన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఆ విధంగా భూములను ఆక్రమించుకొని సాగుచేసుకొనేవారిలో మామూలు హరిజనులు, బీదరైతులు వున్నారు, తరువాత మధ్యతరగతి రైతులు వున్నారు. పెద్దరైతులు వున్నారు. ఈ విధంగా మూడురకాల వ్యవసాయదారులు వున్నప్పుడు పెద్దరైతులను తొలగించాలని ఆలోచించినప్పుడు చిన్నరైతును ఎందుకు తొలగించకూడదని, మధ్యతరగతి రైతును ఎందుకు తొలగించకూడదనే సమస్యలు వస్తాయి. అందువల్ల నేను తొలగించే సమస్యను విడిచి వారందరకూ పట్టాలు ఇవ్వడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

ఇక చాలాచోట్ల ఫారెస్ట్ ఏరియా అనిచెప్పి కొన్ని వందల ఎకరాలు రిజర్వ్‌చేయబడ్డాయి. కొన్నికొన్ని గ్రామాలలో ఫారెస్టులని ఏర్పాటుచేయబడ్డాయి. కాని అక్కడ ఒక్క చెట్టు మొక్కకూడాలేదు. **1920** వ సంవత్సరంలో రిజర్వ్ చేయబడినా ఇంతవరకు అడవిని పెంచటానికి ఒక్క మొక్కనే

కూడా నాటటానికి ప్రయత్నించలేను. కొన్నిచోట్ల అటువంటి భూమి కొండల నానుకొనివుంది. ఆ భూమిని హరిజనులు ఉపయోగించుకొంటున్నారు. వారే ప్రభుత్వానికి తానానులు, జరిమానాలు కడుతున్నారు. అలా కడుతున్నట్లు రికార్డులు తహశీల్దారు ఆఫీసులో వున్నాయి. అటువంటి వారికి పట్టాలు ఇవ్వకుండా ఆ భూమినుండి తొలగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది అది కొండప్రాంతం. హరిజనులు ఎంతో కష్టపడి వృధాగా వున్నదానిని సాగుచేసుకొంటున్నవారిని తొలగించటం మంచిదికాదు. ప్రభుత్వానికి అడవులు పెంచాలనే దృక్పథం వుండడం మంచిదే. కాని ఇది కొండప్రాంతం. వ్యవసాయదారులకు అనుకూలంగావుండి. వారు సాగుచేసుకొంటున్న భూమి రిజర్వ్ ఫారెస్ట్ అని చెప్పి తొలగించటం అన్యాయం కనుక వారిని తొలగించకుండా వారికి పట్టాలు ఇవ్వటానికి పూనుకోవాలని కోరుతున్నాను. 1406 ప్రకారం, కళా వెంకటరావుగారు జారీచేసిన జి. వో. లో టాంక్ బెడ్స్ భూమిలో నున్నవారిని తొలగించాలని, టాంక్ బెడ్ లో పోరంబోకు, గైరాన్, ఖారిజ్ ఖాతావుంటే వాటిపైకూడా ఎవరూ ఖాస్ చేయకూడదని చెప్పబడింది. అక్కడకు ఎప్పుడూ నీరు రాదు. వాటినుండి కూడా వారిని తొలగించాలని ప్రభుత్వం తలపెడితే యింక ఏ స్కీమువల్ల పేదలకు, హరిజనులకు సహాయంచేయాలని అనుకొంటున్నదో నాకు తెలియటంలేదు. అందుచేత అటువంటివారిని కూడ తొలగించకుండా వారికి కూడ పట్టాలు యివ్వాలని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్ : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు తెలంగాణాలో పోరంబోకు భూములు సర్ప్లస్ గా వున్నాయి, వాటిని తక్సీమ్ చేయాలనే ప్రశ్న అంత ముఖ్యమైనదికాదు. కాని ప్రధానమైన సమస్య ఏమిటంటే ఎవరికైతే భూమి పంచబడిందో భూమిలేని ఏ హరిజనులైతే ఖబ్జా పెట్టుకొనివున్నారో వారియొక్క లీగల్ రైట్స్ ను కన్ఫరమ్ చేసి వారికి లీగల్ అథారిటీ ఇప్పించాలనేది. తెలంగాణాలో సర్ప్లస్ గా వున్న గైరాన్ పోరంబోకు భూములను ఏ రకంగా పంచాలి అనే సమస్య 7, 8 సంవత్సరాలనుండి ఉంది. ఆ రోజుల్లో నెలాన్ అని, లావోనీ ఖాస్ అని, ఎక్ సాల్ లావోనీ అనిచెప్పి గ్రో మోర్ ఫుడ్ స్కీము క్రింద గైరాన్ పోరంబోకు భూములు హరిజనులకు, భూమిలేనివారికి పంచిపెట్టబడ్డాయి. అప్పటి ప్రభుత్వంలో రెవెన్యూమంత్రిగా వున్న రంగారెడ్డిగారు ఈ విషయంలో ఒక నిర్ణయానికి రావాలనీ, ఈ భూముల యొక్క సమస్యను తీర్చాలనే పట్టుదలతో లావోని కమిటీనొకదానిని వేశారు. వేసిన తరువాత గిర్దావర్ సర్కిల్ అనే ఒకదానిని ఏర్పాటుచేసి భూమిలేని ప్రతి కుటుంబానికి 12 ఎకరాల చొప్పున గస్తీ నెంబరు 14 ద్వారా ఇవ్వబడింది.

ఆ విధంగా మొత్తం హైదరాబాద్ స్టేటులో ప్రతి రెవెన్యూ సర్కిల్‌లోవున్న ప్రతి తాలూకాలోవున్న భూమిలేనివారికి, ప్రత్యేకంగా హరిజనులకు ఇటువంటి భూములు పంచిపెట్టబడ్డాయి. కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సంవత్సరమునకు, ఆరునెలలకు ఒక్కొక్కసారి Rules and Regulations మార్చి ఒక్కొక్క విధముగ మార్చి అర్డర్లు పంపుతున్నారు. ఒకసారి ఇవ్వవచ్చునని, ఒకసారి ఇవ్వకూడదని పంపుతున్నారు. గైరాను భూములు యివ్వనిశ్చయించినామని ఒకసారి, ఇవ్వకూడదని ఒకసారి ఉత్తరువులుంచడము ఆశ్చర్యముగనున్నవి. ఒకసారి ఇచ్చిన అర్డరును contradict చేస్తూ మరొక అర్డరును పంపుతున్నారు. ఈ విధముగ వివిధరకములుగ అర్డర్లు రావటమునుబట్టి ప్రభుత్వము ఒక ఖచ్చితమైన నిర్ణయమునకు రానందువల్ల హరిజనులు భూమిలేనటువంటివారు అనేక కష్టములకు పాలగుచున్నారు. ఇలాంటి ఉత్తరువులు తడవుకు ఒకసారి రావడమువల్ల గ్రామాలలో భూములు ఎవరైతే ఖబ్జా పెట్టుకని దున్నుకుంటున్నారో వారిని బేదఖలు చేయడము జరుగుతున్నది, పైగ taxes, penalties వేయడము, వసూలు చేయడము మానలేదు, ప్రతిఒకసారి ఏ రెవిన్యూ ఇనస్పెక్టరోవచ్చేది, ఏ Social Welfare Officer వచ్చేది, మీకు పట్టాలు చేయిస్తామని చెప్పివాళ్ళదగ్గరనుంచి డబ్బువసూలుచేసుకొని పోతున్నారు. వీరు వెళ్ళిన తరువాత, రాజకీయవాదులువచ్చి మీకు మేము పట్టాలు చేయిస్తాము అని చెప్పి వాళ్ళను తహశ్శీలు ఆఫీసుకు తీసుకునిపోవడము వాళ్ళదగ్గర డబ్బు వసూలు చేసుకోవడము జరుగుతున్నది. ఇక గ్రామాలలో పటేల్‌పట్వారీలు, గ్రామ మునసబులు కరణములు మరొకవైపున డబ్బువసూలు చేసుకుంటున్నారు. ఇంత మంది వచ్చిచెప్పినా, వాళ్లకు డబ్బు వదలడమేగాని. పట్టాలు ఒక్కరైనా ఇప్పించలేదు. ఏవో మాయమాటలుచెప్పి వాళ్లను మోసముచేస్తున్నారు, ఇది అన్నీ ఈ విధముగ జరుగుతుండగా ప్రభుత్వమువద్దనుంచి ఒక్కొక్క కుటుంబానికి అయిదేసి ఎకరముల భూమిని ఇచ్చేటట్లుగా ఒక సర్క్యులరు వచ్చింది. ఈ పని ఎంత త్వరలో జరిగితే అంతమంచిదని అంటున్నాను. ప్రభుత్వానికి చెడ్డపేరు ఎవరైతే తీసుకుని వస్తున్నారో వారిపైన action తీసుకొనవలసిందిగా కోరుతున్నాను. పేదవారియందు, హరిజనులయందు ప్రభుత్వానికి నిజమైన సానుభూతి ఉండినట్లయితే, ఈ భూములను త్వరలో పంచడము మంచిది. వాళ్లయందు ప్రభుత్వోద్యోగస్తులకు సానుభూతి లేకపోవడమువల్ల గ్రామాలలోఉన్న పెద్దపెద్ద భూస్వాములు, నాలుగువందలు, అయిదువందలు ఎకరాలు కలిగినవారు, ప్రభుత్వములో influence ఉన్నవారు, ఈ పేదవాళ్ళకు భూములు యిప్పిస్తామని చెప్పడమేగాని, ఒక్కరికికూడ భూములు ఇప్పించినవారులేరు. ఒక ఉదా

హరణ చెబుతాను. మా జహీరాబాదు తాలూకాలో దేవరంపల్లి గ్రామము ఉన్నది. ఆ గ్రామ పటేలు వీరప్ప అని ఉన్నాడు. ఆయన హరిజనులకు భూమి యిప్పిస్తానని దరఖాస్తుచేయించి, మంజూరుచేయించాడు. ఈ కార్య క్రమముపట్ల అక్కడ తిరిగాను, అక్కడతిరిగానని, ఏ నాలుగు, అయిదువందలో వాళ్ళకోసము ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించాడు. వాళ్ళకు యిచ్చిన భూమి మంచిదని, అదికాజేయవలెనని దురుద్దేశ్యముతో ఆ భూమికొరకు. ఖర్చుచేసిన సొమ్ముక్రింద, వాళ్ళ డబ్బుయివ్వలేకపోయిన సందర్భములో ఆ భూమిని తానే ఉంచుకుంటానని, డబ్బుయిచ్చిన తరువాత భూమిని యిస్తానని వాళ్ళకు భూమిని విడువలేదు. ఆ పటేలుయొక్క దురుద్దేశ్యమును తెలుసుకుని భూమిని యివ్వమని కోరగా, పటేలు నిరాకరించేటప్పటికి, చివరికి దెబ్బలాటదాకావచ్చి, కోర్టులకు కూడ వెళ్ళారు. వీరప్ప పటేలుఅయిన కారణముచేత, రికార్డులలో భూముల సర్వేనెంబర్లు, కబ్జాలు తనపేరునే పెట్టుకోవడమువల్ల, ఈ పేదవాళ్ళు కోర్టులలో గెలవలేకపోయినారు. ఆ గ్రామములో 145 సెక్షనుకూడ ప్రయో గించారు. రెవిన్యూమంత్రిగారు ముఖ్యమంత్రిగారు కూడ వాళ్ళకు ఆభూములు యిప్పించాలని ఎంత ప్రయత్నము చేసినప్పటికినీ ప్రయోజనము లేక పోయింది. ఎన్నిసార్లు రెవిన్యూబోర్డు అధికార్లకు వ్రాసినప్పటికనీ, భూముల గురించి రికార్డులలో వారిపేరిటలేకపోవడమువల్ల ప్రయోజనము లేకపోయినది. ఇదేవిధముగ భూస్వాములు, పెద్దపెద్ద ఖండములుకలవారు ఇతర చోట్లలో ఇదేవిధముగ ప్రయత్నించి పేదవాళ్ళను మోసముచేయ నారంభించారు. వాళ్ళను చాలా ఇబ్బంది పెట్టుతున్నారు. మరొక విష యము పేదవాళ్ళను బాధించేవిషయము • ముఖ్యమైనది ఉన్నది. మనవి చేస్తాను. లావునీభూములు, పోరంబోకు భూములు, ఖారిజ్‌ఖాతా భూములు ఇలాంటిది ఇదివరలో లావునీ కమిటీవారు ఎక్కడెక్కడైతే ఎవరెవరికి ఇచ్చారో, వాళ్ళు ఆ భూములలో ఉన్న చెట్లు కొట్టుకుని భూమిని దున్ని సార వంతముగ చేసుకొని పండించుకుంటున్నారు. అయితే ఈ మధ్య Forest department వారు, ఆ భూములు అడవులకు సమీపములోగాని, మధ్యనుగాని ఉండేచోట, Afforestation కోసము ఆ భూములను కావాలని చెప్పి ప్రభుత్వం చేత అవికూడ forest క్రిందనే ఉండేటట్లు notify చేయించి, ఆ భూములను వాళ్ళ వద్దనుంచి స్వాధీనము చేసుకుంటున్నారు. ఇది జరిగి ఇప్పటికి అయిదారు సంవత్సరములు కావచ్చినది. ఈ సంగతిని గురించి మేము రెవిన్యూ మంత్రిగారికి represent చేయడముకూడ జరిగింది. కాని వాండ్లకు వేరేచోట భూములు ఇవ్వ లేదు. Forest department afforestation కోసము ఎన్నోచోట్లలో గుట్టలు, కొండలు ఉండగా, సాగు చేసుకుంటున్నవారివద్దనుంచి భూములు లాగు

కొనడము చాలా అన్యాయము. పటేల్ పట్వారీలుకూడ దీనికి కారకులైనవారిని తీసి వేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతానికి వ్యతిరేకమని నా అభిప్రాయము. తెలంగాణా ప్రాంతములో ఇలాంటి భూములు అనేక చోట్లలో ఉన్నవి. ముఖ్యంగా నా constituency అయిన జహీరాబాదు తాలూకాలోనే చాలా ఉన్నవి, చిన్నచిన్న రైతులకు పట్టాలు ఇచ్చిన భూములే ఉన్నవి. ఎన్నో సంవత్సరములక్రిందటనే వాళ్లకు కబ్జాలు వచ్చిపోయినవి. గత హైదరాబాదు ప్రభుత్వము ఉండగా జాగీర్లుగావున్న భూములలో కావలసినంత మాల్గుజారీ ఉన్నది కాల్సా భూములకంటే కూడ రెండింతలు, మూడింతలు రెమిషను ఇవ్వమని ఆర్డరు పంపించారు. కాని రెమిషను ఆర్డరు ప్రతి సంవత్సరము ప్రభుత్వమునుంచి వచ్చేటట్లు, దానిమీద రెమిషను యిచ్చేటట్లుగా వున్నది. ఒక్కొక్క సంవత్సరము ఈ ఆర్డరు రావడము ఆలస్యము అయితే, అది సాకుగా తీసుకుని ముందుగానే వాళ్ల వద్దనుంచి పూర్తిగా శిస్తులు వసూలుచేయడము, తరువాత ఆర్డరు వచ్చినతరువాత, ఆ సొమ్మును refund చేయవలసి వచ్చేటప్పటికి తహశీలు ఆఫీసులోను, గ్రామాధికర్లు, గుమాస్తాలు వగైరాలు తలా కాస్తా లాగుకుని, ఆ రైతులకు చేరకుండా సగానికి సగముకాజేయడము జరుగుతున్నది. ఆర్డరు ఆలస్యముగ పంపడముకూడ గ్రామాధికార్లుగాని, తహస్సీలు ఆఫీసులోఉన్న ఉద్యోగులుగాని, కారకులు అని చెప్పవచ్చు. ఆర్డరు ముందుగానే వచ్చి ఉండవచ్చు. ఈ విధముగ డబ్బు కాజేయటానికి ఆర్డరు రాలేదని తిప్పుతూపెట్టుతున్నారు, కాబట్టి ప్రతి సంవత్సరము ఆర్డరు పంపించేబదులు ఒకేసారి పర్మినెంటుగా ఆర్డరుఉండేటట్లు జారీచేయవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు పేదరైతులయందు సానుభూతిపూర్వకముగ ఈ సహాయము చేయమనికోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) :- అధ్యక్షా, చాలా విషయాలు ఈ తీర్మానంపైన చర్చించడం జరిగింది. ఈ తీర్మానం చాల మంచి తీర్మానం. ప్రభుత్వం దీనిమీద ఏమీ అభ్యంతరం తెలపదని నేను అనుకొంటున్నాను. ఎందుకంటె ప్రభుత్వ ఉద్దేశం కూడా అలాగే ఉన్నది. అయితే, ఇంతకుముందు ఒక పర్యాయం ఇటువంటి తీర్మానం ఆంధ్ర రాష్ట్రములో, కర్నూలులో వచ్చినప్పుడు, ఈ విషయంలో ఏదో చర్య తీసుకొంటామని ప్రభుత్వము వాగ్దానం చేసి నేటివరకు చర్య తీసుకోలేదు. ఇది Non-official Bill అయినప్పటికినీ, ఇది ప్రభుత్వ ఉద్దేశంతో కలసి వస్తుంది గనుక ఈ తీర్మానంపైన తక్షణం చర్య తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. ఒక విషయం మాత్రం నేను మంత్రిగారికి చెప్పాలి మంత్రి

గారు అనుభవనీయులైనప్పటికినీ, ఆంధ్రప్రాంతములోని జమీందారీ ప్రాంతములలో క్షుణ్ణంగా తిరగలేదని నా అభిప్రాయము. అక్కడ జరుగుతున్నటువంటి విషయాలు వారికి ఎక్కువగా తెలియదనుకొంటాను. ఆ ప్రాంతాలలో ఆఖరుకు రాజకీయబాధితులకు ఇవ్వటానికైనా పనికివచ్చేటటువంటి బంజరుభూములు మిగల లేదని నేను మనవి చేస్తున్నాను. కొన్నివేల ఎకరాలు బంజర్లు ఉన్నటువంటి మా జిల్లాలో ముఖ్యంగా విజయనగర సంస్థానంలో, చెముడు సంస్థానంలో, పనికి వచ్చేటటువంటి భూములన్నీ అక్కడ ఉండేటటువంటి village officers నుకూడ దగ్గర పెట్టుకొని ప్రక్కన ఉన్నటువంటి గ్రామాలలో ఉండేటటువంటి బలవంతమైన రైతులు వాటిని స్వాధీనంలో ఉంచుకోవడం జరిగింది. వారు వ్యవసాయం చేయరు. వ్యవసాయం చేసుకొనేవారికి అవకాశం లేకుండా ఉన్నది. ప్రధానమైన చిక్కు ఏమిటంటే. survey settlement కాలేదు కాబట్టి, ఆ భూములపైన ఏదైన ఒక చర్య తీసుకోడానికి అక్కడ ఉన్న స్థానికోద్యోగస్తులకు అవకాశాలు లేకుండా ఉన్నాయి. ఒకవిషయం నేను ఇక్కడ శాసనసభలో ప్రస్తాపనకు తీసుకు వచ్చాను. 3600 ఎకరాలు plot, మంచి మాగాణి, ఆవా, ఆవా అంటే water ఎప్పుడు reservoir గా ఉండేటటువంటివి అనకాపల్లిలో, నేను నివసిస్తున్నటువంటి area లోనే భూస్వాములు తీసుకోవడం జరిగింది. దానిని వారు ఆక్రమణలో పెట్టుకోవడం జరిగింది. పది సంవత్సరాలనుంచి నేటివరకు వారు డబ్బు ఖర్చు పెడుతున్నారు. కానీ ఒక పుట్టెడు గింజలుకూడా వాళ్ళకు పండవు. కాని దానివల్ల ప్రతిబంధకం వచ్చిందేమిటంటే, అక్కడ ఉండేటటువంటి వ్యవసాయదారులకు నీరు లేకుండా పోయింది, అది repair చేసుకోడానికి అవకాశం లేకుండా పోయింది. జమీందారీ రికార్డులో ఆ ఆవా reseivoir ఉండినది. దానిని తిరిగి ప్రభుత్వము స్వాధీనం చేసుకొని ఏ విధమైన అవకాశాలు రైతులకు కలుగజేయకుండా ఉన్నది. నేను అనేక పర్యాయాలు కలెక్టరువారితో మాట్లాడి నాను. ప్రతి సంవత్సరం మట్టిపనులు నిమిత్తం ప్రభుత్వం ఒక దమ్మిడీ ఖర్చు లేకుండా, అక్కడ రైతాంగం అక్కడ మన్ను త్రవ్వుకొని వాళ్ళ భూములను మెరక చేసుకోవడం లేక ఆ సారవంతమైన వండ్రుమట్టినే వాళ్లు ఎరువుక్రింద ఉపయోగించడం జరుగుతూ ఉండేది. వీళ్ల ఆక్రమణవల్ల ఆ అవకాశం లేకుండా పోయింది. అదేమీ abondoned tank అనిగాని ఏమీలేదు. ప్రభుత్వము ఏమీ చేసేస్థితిలో లేదు. దానివల్ల రెండు ప్రమాదాలు వచ్చినాయి ఒకటి నీరు నిలుప లేకుండా, పోయినదానివల్ల second crop వచ్చేదికూడా రాకుండా పోయింది. First crop కూడా అంతా మెరక అయిపోవడంవల్లను, second crop రాకుండా పోయింది. తరువాత కొంత భాగము వరద ముంపుకు గురి అయి

పంట పాడై పోతున్నది. కలెక్టరునుకూడా అక్కడికి తీసుకొనిపోయి చూపించడం జరిగింది. మంత్రిగారుకూడా వచ్చారు. శ్రీ గోపాలరెడ్డిగారు అదే టైములో అక్కడకి వచ్చినపుడు. ఆ విషయం వారి దృష్టికికూడా తీసుకురావడం జరిగింది.

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఇంకా అనేక విషయాలున్నాయి. వాటన్నింటిని ఈ సందర్భంలో చెప్పడం అనవసరము.

శ్రీ బి. అప్పారావు :- ఈ విధంగా అనేకమైన పనికి వచ్చేటటువంటి బంజర్లను ఆక్రమణలో ఉంచుకోవడం జరిగింది. ఈ land assignment ప్రభుత్వ భూములకే వర్తిస్తుంది. జమీందారీ ప్రాంతం వాళ్లం కాబట్టి దానికి తీసుకోవలసిన చర్యలు కూడా ఇందులో పొందుపరచడానికి కొన్ని అవకాశాలు ఉంటాయని మనవి చేస్తున్నాను. అది తెలియక కాదు. జమీందారీ ప్రాంతాలలో ఇట్లాంటి చెరువుల సమస్యలు ఉన్నాయి. ఈ బంజరులన్నింటిని కూడా survey settlement చేస్తున్నటువంటి దానిని పార్టీలు ఎదిరించి గ్రామాలలో ఆ భూములకు వాళ్లు survey చేయకూడదనేటటువంటి తగాదాలుకూడా కొన్ని ఉన్నాయి. ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దానిని తమ దృష్టికి తీసుకురావడానికి నేను లేచాను. ప్రభుత్వము చర్య ఏదైనా తీసుకోకపోతే అక్కడ చాలా అన్యాయం జరుగుతుంది. రేపు పంచబోయేటటువంటి భూములు ఏమీ మిగలవు. రిజిష్టరులో వీరలపేర్లు నమోదు చేయించుకోవడం జరుగుతున్నది. వలానా వలానా వారికి భూములు ఇస్తాము అని అక్కడ ఉన్నటువంటి వాళ్లను మోసబట్టి గెంటడం జరిగింది. అందుచేత ఏదైనా ఉపయోగంలోకి రావాలంటే, ప్రభుత్వం దానిని గురించి ముఖ్యంగా ఆలోచించాలి. జమీందారీలు పోతున్న సమయంలో అక్కడ ఉన్నటువంటి టూనా estates office వాళ్లు ఏమో ఏదో ఒక గడ్డి పట్టా అనో, ఇంకొక పట్టా అనో ఏదో ఒకటి సృష్టించారు. ఒక ఉదాహరణం చెప్పుతాను. ఒక గ్రామం ఉన్నది. ఒక రాజకీయ బాధితునికి భూమి ఇచ్చారు అక్కడ. ఆయనేమో విజయనగరంలో ఎక్కడకో వెళ్ళి ఆ పాత ఎస్టేటు తాలూకు కాగితం ఏదో తీసుకొని ఇక్కడికి వచ్చి రివిన్యూ బోర్డులో ఏమో ఆయనపేర వ్రాయించుకొన్నారు. గడ్డిపట్టా ఉన్నట్లు ఆయన వ్రాయించుకొన్నారు. 12 సంవత్సరాల గడ్డిపట్టాకు 2-10-0 ఏమో విజయనగరం సంస్థానంలో తీసుకొన్నట్లు అందుకు ఆ రాజకీయబాధితుడు కొంత బాధపడినాడు. జమీందారీ ప్రాంతములలో ఉన్నటువంటి ఆ భూమిని ఆక్రమణలో పెట్టుకొన్నాడు. తరువాత అక్కడ తీర్పు ఆయన పక్షంలో వచ్చినప్పుడు అక్కడేమో రెవిన్యూ బోర్డువారు ఆయనకు assignment orders ఇచ్చినారు.

ఇట్లాంటి కృత్రిమాలు అక్కడ జరుగుతున్నాయి. జమీందారీ ప్రాంతాలలో ఉండేటటువంటి భూములకు, అవి గయ్యాళీ వర్గములోనివిగాని, ఇంకొక రక మైనవిగాని, వాటి ప్రాథమిక పరిశీలన సర్వేలో జరిగిపోయింది. కనుక తాత్కాలికంగా ఆ భూములన్నింటిని దురాక్రమణలోనుంచి తీసుకొని ఎవరికైనా పంచి పెట్టండి ప్రభుత్వమేకదా పంచేది. ఇట్లాగే వేలాది ఎకరాలు ఉండినటువంటి ఆ బంజర్లను, ప్రభుత్వం work అంతా complete అయ్యేవరకు, వాటిని ఉపయోగంలోకి తీసుకు వచ్చి ఉత్పత్తిని అధికం చేయవలసిందని మనవి చేస్తున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) :— అధ్యక్షా, దేశంలో భూదాహం చాలా జాస్తీగా ఉన్న పరిస్థితి ప్రతి ఒక్కరికి తెలుసును. అందుచేత భూమి మీద వొత్తిడి తగ్గేవరకు సమస్యను సంపూర్ణంగా మనం పరిష్కరించడం సాధ్యం కాదు. కాబట్టి ఉన్నటువంటి అవకాశాలు వినియోగించుకొని ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇటువంటి అవసరం ఉన్నదని ప్రభుత్వము గుర్తించలేదని కాదు. తమకు అనుకూలమైనటువంటి ప్రకటనలు ఇదివరకటినుంచి చేస్తూవచ్చారు. కాని ఆ ప్రకటనలు కార్యరూపము దాల్చేటప్పటికి, నిజంగా భూమిమీద ఉన్నటువంటి రైతుకు, భూమి లేనటువంటి నిరుపేద అయినటువంటి సామాన్యమైన రైతుకు ఏ విధంగా ఉపకారం కలుగజేస్తున్నారనేది మళ్లీ పరిశీలన చేయవలసియున్నది. ఈ విషయం ఆలోచించినపుడు ఒకటిమాత్రం మనము స్పష్టంగా తెలుసుకోక తప్పదు. ఎందుచేతనంటే భూమి లేనటువంటి నిరుపేదకు భూమి ఇవ్వాలి అని చేసుకొన్నటువంటి నిర్ణయం రూపంలోనే ఉండిపోయిందిగాని, అది సంపూర్ణముగా ఫలవంతం కాలేదన్న విషయం చాలా స్పష్టంగా అగుపడుతున్నది. అనేక సంవత్సరాలనుంచి వింటున్నాము, బంజరుభూములు పేదలకు ఇవ్వాలనేటటువంటిది. ఇది ప్రభుత్వం యొక్క అభిప్రాయం అనేటటువంటిది వింటున్నాము. అది వినడం తప్పితే, అది పూర్తి కావడంలేదు. రావణాసురుని కాష్టం నిత్యము కాలుతూ ఉండవలసిందే అనే విధంగా రైతుకు భూములు ఇవ్వాలని ఎప్పుడూ కోరుకోవడం తప్ప ఇవ్వడం మాత్రం జరగలేదు. దీనికి సంపూర్ణమైనటువంటి పరిష్కారం మాత్రం మనం చూడలేకపోతున్నాము. అందుచేత ప్రభుత్వము ఒక స్పష్టమైనటువంటి నిర్ణయం తీసుకోవాలి. ఇంత కాలం లోపల నిరుపేదలకు భూములను పంచవలెనని నిశ్చయం చేసుకొని ప్రభుత్వము ఒక తీర్మానం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను. భూములు రెండు రకాలుగా ఉన్నట్లు మనం ఆలోచించుకోవచ్చు. ఏదైనా కొంతభూమి occupation లో ఉంచుకొన్నటువంటి మనిషిని evict చేయవలసినటువంటి పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడినట్లయితే, ఒకొక తరహా

భూమిక్రింద తీసుకొంటాము. Unoccupied land ఏదైనా ఉన్నట్లయితే, అది ఇంకొక తరహా భూమిక్రింద చూచుకొంటాము. భూమి ఏది ఉన్నప్పటికినీ, ప్రభుత్వము వెంటనే లెక్కలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రతి గ్రామంలో కూడా ఒక తారీఖు నిర్ణయం చేసి, ఆ గ్రామంలో ఫలానా, ఫలానా భూమి (nature and description తో సహా తెలియజేస్తూ) ఉన్నదని గ్రామాధికారుల ద్వారా ప్రకటన చేయించాలి, దానికి applications ఫలానా తారీఖులోగా ప్రభుత్వానికి రివిన్యూ ఇన్స్పెక్టరుద్వారా, తాశీల్దారుద్వారా చేరుకోవాలని స్పష్టంగా ప్రకటన చేయించాలి. ఆ విధంగా ఫలానా తారీఖు లోపల applications పెట్టుకోవాలని నిర్ణయంచేసి ఆ తరువాత రెండు మూడు మాసాలలో, అంతకు ఆలస్యం చేయకుండా పంపిణీ చేయడంకోసం సత్వరమైన చర్యలు తీసుకోవాలి, దానికోసం ప్రతి తాలూకా స్థాయిలో unofficial members తో, అందులో తప్పనిసరిగా ఒక హరిజన సభ్యుని ఉంచుతూ, ఒక కమిటీ ఏర్పాటుచేసినట్లయితే, వారు అధికారులకు advise చేయడానికి అవకాశం ఉంటుంది. వీరుకూడా ఆ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం చిక్కుతుంది. ఆ రకంగా ఒక స్థిరమైనటువంటి నిర్ణయం కావాలి. ఇదివరకు అస్పష్టమైన కార్యవిధానమును అనుసరించి ఒకపుడు ఒకనిర్ణయంచేయడం, ఇంకొకపుడు ఇంకొక నిర్ణయం చేయడం ఈ విధంగా విధానం మారుతున్నటువంటి పరిస్థితులలో ఏ ఒక్కరికి మేలుజరుగదు, న్యాయం జరగదు. ఏ పనికూడా సంపూర్ణంగా నెరవేరదు. అందుచేతను, అటువంటి అవకతవకలు లేకుండా సుస్పష్టంగా, అసందిగ్ధంగా ఒక కార్యాచరణ పద్ధతి ప్రభుత్వము తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. అందుచేత ఎప్పుడైతే ప్రభుత్వము భూమి ఆక్రమణ క్రిందలేదో, అప్పుడు ఆ భూమికి సంబంధించి దరఖాస్తులకుఒక తారీఖునిర్ణయించి దాని తరువాత ఒక నిర్ణీతకాలములో, అది మూడు మాసములకు మించకుండా, non-official Members ద్వారా, వారి సంపూర్ణ సహకారమును, సలహాను పాటించి, ప్రభుత్వము ఆ భూమిని పంపిణీ చేయవలసిన అవసరం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను.

ధనికులు, భూకామందుల గుప్పిటలో కొంతభూమి ఉన్నది. అది dispute లో ఉంటుంది. వాదప్రతివాదాలు ఉంటాయి. అది విచారణజరిపించి స్వాధీనం చేసుకోవాలి. నిరుపేదలు, భూమిలేనివారు యిటువంటిభూమి చేసుకొంటూంటే వారిని తప్పించడానికి వీలులేకుండా తిరిగి ఆ భూమి వారికే దఖలుపడేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. మొదటినుంచి ప్రభుత్వం భూమివిషయంలో స్పష్టమైన కార్యవిధానం అనుసరించకపోవడంవల్ల చాల

కష్టంగా ఉన్నది. చాల అనర్థాలు కలుగుతున్నాయి. ఒకప్రక్క ప్రభుత్వం చేతుల్లో ఉన్న భూమిని బీదవారికి పంచిపెట్టాలనే సమస్య. రెండవప్రక్క అధికంగా భూస్వాములు ఉంచుకొన్న భూమికి కొంత భాగమునకు సీలింగ్ పెట్టి, పేదవారికి పంచాలనే సమస్య. ఈ రెండు సమస్యలలో ఏ ఒక దానికీ సంతృప్తికరమైన పరిష్కారం చేయలేకపోయిన పరిస్థితి కనబడుతోంది. రెవిన్యూ మంత్రిగారు ప్రకటించినప్రకారం సీలింగ్ బిల్లు అమలు జరుగుటద్వారా భూమి మిగులుతుందని, బీద ప్రజానీకానికి పంచిపెడతామనే ధైర్యంలేకుండా పోతోందని తెలుస్తోంది. ప్రభుత్వంచేతుల్లో ఉన్న భూమిని పంపకంచేయు కార్యక్రమంకూడ మందగమనంగా ఉన్నది. మనకు చేతకాదనికాదు, చిత్తశుద్ధిలేదనికాదు, పని జరుగుటలేదు. ఏదో కారణంవల్ల ఆలస్యం జరగకుండా ఉండుటకు ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుల మీద final orders వేయుటకు ఏ మూడునెలలో కాలనిర్ణయం పెట్టి ఆలోగా పూర్తి చేయాలి. అంతేకాకుండా ఆ భూములు సాగుచేసుకొనుటకు కావలసిన సౌకర్యాలు, ఋణ సౌకర్యాలు, యితరసౌకర్యాలు ప్రభుత్వం కల్పించవలసిన అవసరంవున్నది. Compact area గా ఉండి 30, 40, 50, ఎకరాలు బంజర్లుగా వ్యవసాయయోగ్యం కాకుండా వుండివుంటే, వాటిని సాగుక్రింద తెచ్చేందుకు ప్రభుత్వం సహాయంచేయాలి. వీలైతే సమిష్టి పద్ధతిని వ్యవసాయం చేసేందుకు అవకాశం కల్పించాలి. పెద్దఏరియా వున్నచోట సమిష్టివ్యవసాయానికి కావలసిన సకలసహాయాలు చేయాలి. ధనసహాయంకూడ చేయాలి. ఒక నిర్ణీత కాలములోగా యీ కార్యక్రమం పూర్తి చేయాలని, యింతవరకు అనాధీనంగా ధనికుల క్రిందఉన్న భూములవిషయంలో కూడ ఆ disputes పరిష్కారం చేయడానికి కాలనిర్ణయంచేసి అప్పటిలోగా పూర్తిచేయాలని నేను మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి): అధ్యక్షా, బంజరుభూములు, పోరంబోకు భూములు, ఖారిజ్‌ఖాతా భూములు, వీటి పంపకంగురించి గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. వీటినిగురించి గతములో హైదరాబాదు అసెంబ్లీ సమయములలో, తొందరగా పట్టాలు యివ్వాలని ఆందోళన జరిగింది. వీటి పంపకమునకు లావుని కమిటీలు వేసినారు. ఆకమిటీలు రికమెండ్ చేసి ఫలాని ఫలానివారికి భూములు యివ్వాలని వ్రాసినారు. కాని అవి ఆచరణలోకి రాలేదు. మా మెట్‌పల్లి నియోజకవర్గములో ఆ కమిటీచేసిన సిఫార్సులు అమలులోకి రాలేదు. కొన్నిచోట్ల ఆచరణలోనికివచ్చినవి. ఆ కమిటీలు వేయుటలో కొన్ని పొరపాట్లు జరిగినవి. ఆ నాడు ఆవేశపూరితముగా మంత్రిగారు ఏమి చెప్పారంటే—ఆ

కమిటీలలో కేవలం కాంగ్రెసుపార్టీవారే ఉండాలని, ఆ ప్రతిష్ట కాంగ్రెసువారికే దక్కాలని, యితర పార్టీలవారిని తీసుకోబోమని ఖండితంగా అసెంబ్లీలో చెప్పారు. దానివల్ల ఏమైనది? వాటిలో కాంగ్రెసు భూస్వాములనే వేయుటవల్ల వారు తమ కాళ్లను తామే గొడ్డలితో కొట్టుకొనుటకు యిష్టములేక కొన్ని అక్రమాలు చేశారు. చాలచోట్ల యీ భూములు ఉన్నవి. ఆ భూములు ఎవరెవరికింద ఉన్నాయో ఆ కమిటీ మెంబర్లకు తెలుసు. కాని ఆ భూములు భూస్వాముల స్వాధీనంలో ఉన్నందున వాటిని తీసుకొనుటకు వారికి దమ్ములు లేకుండాపోయినవి. ఆ భూమి లేదని వ్రాసుకొనడమో లేక ఉపేక్ష చేయడమో జరిగింది. ఈ సందర్భములో ఆ కమిటీవారిని ఎవరూ మందలించలేకపోయారు. ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు వుంటారు. వారందరూ కాంగ్రెసుకుచెందిన భూస్వాములే, వారితోబాటు ప్రతిపక్ష సభ్యులు ఒకరు వుండివుంటే ఆయన తన అభిప్రాయం చెప్పివుంటే, మిగతాసభ్యులు ఏం ఆలోచించేవారంటే — యివాళ కాకపోతే రేపైనా యిది బయటపడుతుంది, మేము ఎందుకు బద్‌నామ్ కావాలి — అని సక్రమంగా చేసివుండేవారు, న్యాయంగా జరగడానికి అవకాశం వుండేది. కనుక అటువంటి పొరబాట్లు తిరిగి జరగకుండ యిప్పుడు నాన్-అఫిషిల్ కమిటీస్‌ను వేయాలని సూచిస్తున్నాను, ఈ కమిటీలను వేసి, ప్రభుత్వంలో ఈ కార్యక్రమమునకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేయాలి, ప్రత్యేక యంత్రాంగం కావాలి. ఇది అవసరమని అందరూ చెబుతున్నారు. ఇంకొక కాంక్రీట్ సూచన చేస్తున్నాను. ఇప్పుడు వికేంద్రీకరణ విధానంలో సమితులను ఏర్పాటు చేశాము, ఈ సమితులు కంపాక్ట్‌గా **25, 30** గ్రామాలకు సంబంధించివున్నవి. సమితులలో సర్‌పంచ్‌లు సభ్యులుగావుంటారు. వారిలోనుంచి వివిధరకాల దృక్పథాలు వున్నవారిని తీసుకొని యిటువంటి కమిటీలను వేయాలని నా సూచన. అందులో ఏ పార్టీవారైనా వుండవచ్చును. అనుభవజ్ఞులు వుండవచ్చును. వారి గ్రామాలవిషయం వారికి బాగా తెలిసివుంటుంది. వారు పదేపదే కలవడానికి అవకాశంవుంటుంది. కనుక సమితి సభ్యులనుంచి ఒక కమిటీవేయాలి. సమితి అధ్యక్షుడుకూడ అందులో వుండాలి. సమితి అధ్యక్షుడు జిల్లా పరిషత్తు మెంబరు కూడ. ఇంకా ఈ కమిటీలో జిల్లాపరిషత్తులో వుండే యమ్. యల్. ఏ., లేక ఆ ప్రాంతాన్ని రిప్రెజెంట్‌చేసే యమ్. యల్. ఎ. ను వేయాలి. ఈ విధంగా సమితి అధ్యక్షుడు, యమ్. యల్. ఏ., యింకొక ముగ్గురు వివిధ దృక్పథాలకు చెందిన మెంబర్లును, మొత్తం అయిదుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని వేయాలి, వారు ఆ ప్రాంతంలో ప్రతిగ్రామానికి వెళ్ళి అక్కడి పరిస్థితులు పరిశీలన చేసి పరిష్కారంచేయాలి. ఈ విధంగా వికేంద్రీకరణ పద్ధతిని యీ సందర్భంలో

ఉపయోగించుకుంటే తప్పులేదు. గ్రామలెవెల్ నుంచి రిప్రెజెంటేషన్ వుంటుంది. యమ్. యల్. ఏ. కూడ సభ్యుడుగా ఉండుటవలన శాసనసభకు బాధ్యుడై ఉంటాడు. అన్ని పార్టీలకు రిప్రెజెంటేషన్ వుంటుంది. లేనిచో యీ భూముల పంపకం విషయంలో చాల చిక్కులు ఉన్నవి. గవర్నమెంటు భూములనుకూడ భూస్వాములు ఏ 100 రూపాయలకో అమ్ముకొన్నారు. అవి పేదలకు వస్తాయని తెలియక కొంతమంది కొనుక్కొన్నారు. ఆ విధంగా జరిగివుండకపోతే ఆ భూములు ఏ హరిజనులకో, ఏ పేదవారికో చెందేవి. కాని యివాళ ఆ అవకాశం లేకుండాపోయింది. దాని విషయం ఏమిచేయాలో తీవ్రంగా ఆలోచించాలి. సర్కారీభూములను అమ్మేందుకు సాహసించినవారికి ఎలాంటిశిక్ష విధించాలో మంత్రిగారు సెలవివ్వాలి. ఆ భూస్వామి గ్రామాధికృత కలవాడై వుంటాడు. ఆ గ్రామంలో పటేలు, తనవాడై వుంటాడు, పట్వారి తనవాడైవుంటాడు. మాలీ పటేల్ తనవాడై ఉంటాడు.

మన రెవిన్యూమంత్రిగారు అనేక లావునీగస్తీలు పంపుతారు. అవి ఒకదానికొకటి కాంట్రడిక్టరీగా ఉంటాయి. ఆ గస్తీలను గురించి తలొకరు తలొక విధంగా చెబుతారు. తహశీల్దార్ ఒకవిధంగా చెబుతారు. గిర్దావర్ ఇంకో విధంగా చెబుతాడు. ఎం.ఎల్.ఏ. ఇంకో విధంగా చెబుతారు. ఆ రకంగా గ్రామాలలో గందరగోళం ఏర్పడుతున్నది. పేదలకు పంచిపెట్టబడవలసిన భూమి యీనాడు భూస్వాములు తమ స్వాధీనంలో ఉంచుకొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం, వారివద్దనుండి భూమి తీసుకోవాలి. సర్కారుభూములు అమ్ముకొన్నవారు కొందరు ఉన్నారు. అక్కడ అనేకరకాల భూములు ఉన్నవి. ఖారీజ్ ఖాతా, పోరంబోకు, బంచరాయి భూములున్నవి ఏ భూమిలో రైతులకు పట్టా ఇవ్వవచ్చునో, ఏ భూమిలో పట్టాలివ్వటానికి వీలులేదో అవన్నీ అక్కడ ఉన్న స్థానిక పరిస్థితులనుబట్టి నిర్ణయించాలి. ఇక్కడ ఆఫీసులో కూర్చుని ఆఫీసర్ ఒక్క కలంపోటుతో అక్కడ ఉన్న భూములను పేదలకు ఇవ్వవచ్చునా, లేదా, అని నిర్ణయించటకి సాధ్యంకాదు. కాబట్టి ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించటానికి అక్కడ స్థానికంగా ఉండే వ్యక్తులతో కమిటీని వేస్తే వారు సులభంగా యీ బంజరుభూముల పంపిణీ కార్యక్రమం నిర్వహించగలరు. ఆ కమిటీ అక్కడికక్కడ ఒప్పందాలు కుదుర్చుకొని సమస్యా పరిష్కారము చేయవచ్చును. ఆ కమిటీకి సర్వాధికారాలు ఇవ్వవచ్చును. అక్కడ స్థానికంగా ఉండే ఎం.ఎల్.ఏ. అక్కడి పంచాయితీసమితి అధ్యక్షుడు, ఆ సమితిలో ఉండే ముగ్గురు సభ్యులు — ఈ ఐదుగురితోకూడిన కమిటీ వేస్తే వారు గ్రామ గ్రామాలకు వెళ్ళి, అక్కడి స్థానిక పరిస్థితులదృష్ట్యా, ప్రజల అభిప్రాయాని క్షుణ్ణంగా యీ సమస్యను పరిష్కరించటానికి వీలుంటుంది. అక్కడ పరువు ప్రతిష్టలు

ఉపయోగించుకుంటే తప్పులేదు. గ్రామలెవెల్‌నుంచి రిప్రజెంటేషన్ వుంటుంది. యమ్. యల్. ఏ. కూడ సభ్యుడుగా ఉండుటవలన శాసనసభకు బాధ్యుడై ఉంటాడు. అన్ని పార్టీలకు రిప్రజెంటేషన్ వుంటుంది. లేనిచో యీ భూముల పంపకం విషయంలో చాల చిక్కులు ఉన్నవి. గవర్నమెంటు భూములనుకూడ భూస్వాములు ఏ 100 రూపాయలకో అమ్ముకొన్నారు. అవి పేదలకు వస్తాయని తెలియక కొంతమంది కొనుక్కొన్నారు. ఆ విధంగా జరిగివుండకపోతే ఆ భూములు ఏ హరిజనులకో, ఏ పేదవారికో చెందేవి. కాని యివాళ ఆ అవకాశం లేకుండాపోయింది. దాని విషయం ఏమిచేయాలో తీవ్రంగా ఆలోచించాలి. సర్కారీభూములను అమ్మేందుకు సాహసించినవారికి ఎలాంటిశిక్ష విధించాలో మంత్రిగారు సెలవివ్వాలి. ఆ భూస్వామి గ్రామాధిక్యత కలవాడై వుంటాడు. ఆ గ్రామంలో పటేలు, తనవాడై వుంటాడు. పట్వారీ తనవాడై వుంటాడు. మాలీ పటేల్ తనవాడై ఉంటాడు.

మన రెవిన్యూమంత్రిగారు అనేక లావునీగ స్తీలు పంపుతారు. అవి ఒకదానికొకటి కాంట్రడిక్టరీగా ఉంటాయి. ఆ గస్తీలను గురించి తలొకరు తలొక విధంగా చెబుతారు. తహశీల్‌దార్ ఒకవిధంగా చెబుతారు. గిర్దావర్ ఇంకో విధంగా చెబుతాడు. ఎం.ఎల్.ఏ. ఇంకో విధంగా చెబుతారు. ఆ రకంగా గ్రామాలలో గందరగోళం ఏర్పడుతున్నది. పేదలకు పంచిపెట్టబడవలసిన భూమి యీనాడు భూస్వాములు తమ స్వాధీనంలో ఉంచుకొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం, వారివద్దనుండి భూమి తీసుకోవాలి. సర్కారుభూములు అమ్ముకొన్నవారు కొందరు ఉన్నారు. అక్కడ అనేకరకాల భూములు ఉన్నవి. ఖారీజ్ ఖాతా, పోరంబోకు, బంచరాయి భూములున్నవి ఏ భూమిలో రైతులకు పట్టా ఇవ్వవచ్చునో, ఏ భూమిలో పట్టాలివ్వటానికి వీలులేదో అవన్నీ అక్కడ ఉన్న స్థానిక పరిస్థితులనుబట్టి నిర్ణయించాలి. ఇక్కడ ఆఫీసులో కూర్చుని ఆఫీసర్ ఒక్క కలంపోటుతో అక్కడ ఉన్న భూములను పేదలకు ఇవ్వవచ్చునా, లేదా, అని నిర్ణయించటం సాధ్యంకాదు. కాబట్టి ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించటానికి అక్కడ స్థానికంగా ఉండే వ్యక్తులతో కమిటీని వేస్తే వారు సులభంగా యీ బంజరుభూముల పంపిణీ కార్యక్రమం నిర్వహించగలరు. ఆ కమిటీ అక్కడికక్కడ ఒప్పందాలు కుదుర్చుకొని సమస్య పరిష్కారము చేయవచ్చును. ఆ కమిటీకి సర్వాధికారాలు ఇవ్వవచ్చును. అక్కడ స్థానికంగా ఉండే ఎం.ఎల్.ఏ. అక్కడి పంచాయితీసమితి అధ్యక్షుడు, ఆ సమితిలో ఉండే ముగ్గురు సభ్యులు — ఈ ఐదుగురితోకూడిన కమిటీ వేస్తే వారు గ్రామగ్రామాలకు వెళ్ళి, అక్కడి స్థానిక పరిస్థితులదృష్ట్యా, ప్రజల అభిప్రాయాని క్షుణ్ణంగా యీ సమస్యను పరిష్కరించటానికి వీలుంటుంది. అక్కడ పరువుప్రతిష్టల

విషయం గమనించకుండా, మా పార్టీ, మీ పార్టీ అనే భేదాభిప్రాయాలు లేకుండా ఆ కమిటీవారు వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నమెంట్ భూములు ఇంతకాలం పంచలేనంటే, ప్రభుత్వం ఎంత అసమర్థంగా వ్యవహరిస్తున్నదో చూడండి. తాను చేసిన జి.ఓ లను, సర్క్యులర్స్‌ను పక్రమంగా అమలుజరిపి, బంజరుభూములు పంపకం చేయనంతవరకు ప్రభుత్వం యొక్క నిజాయితీని, ఉద్దేశాన్ని మనం శంకించక తప్పదు. నిజాయితీతో, నిష్పక్షపాతంగా బంజరుభూముల పంపకం కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే సదుద్దేశం, సద్బుద్ధి యీ ప్రభుత్వానికి వున్నట్లయితే, అన్ని పార్టీలతో కూడినటువంటి, స్థానికంగా ఉన్నటువంటి సమితి సభ్యులతో, స్థానిక ఎం.ఎల్.ఏలతో కూడినటువంటి కమిటీని వేసి, దానికి ప్రత్యేకమైన మెషినరీ ఇచ్చి, యీ సమస్యను (బంజరుభూముల పంపిణీ సమస్యను) పరిష్కారం చేయవచ్చునని చెబుతూ ముగిస్తున్నాను.

*శ్రీ మందశాయిలు (పరకాల్-రిజర్వుడు) :— అధ్యక్షా, ఈ బంజరుభూముల సమస్య మంత్రిగారికి కొత్తది కాదు. వారు రాజకీయాలలో ప్రవేశించినప్పటినుండి, వారిని యీ బంజరుభూముల సమస్య పీడిస్తున్నది. వారు ఆ సమస్యను పరిష్కరించటానికి ఎన్నివిధాల ప్రయత్నం చేయాలో అన్నివిధాల ప్రయత్నం చేస్తున్నారు. ఆ సమస్యాపరిష్కారం ఎందుకు సాధ్యపడటంలేదో మంత్రిగారికి బాగా తెలుసు. ఈ బంజరుభూములుగురించి వారికి బాగా తెలుసు. ఆ విషయంలో వారికి బాగా అనుభవం ఉన్నది. నిజాం ప్రభుత్వం ఉండినప్పటినుండి కూడ తెలంగాణాలో నూటికి **15, 20** ఎకరాల బంజరుభూమి పేదప్రజలు సాగు చేసుకోవచ్చునని ఉన్నది. అయితే, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడినపుడు, మన రంగారెడ్డిగారు రెవిన్యూ అధికారిమంత్రిగా ఉన్నప్పుడు, తెలంగాణాలో కరువు వచ్చినపుడు, రామకృష్ణరావుగారు ఒక ఆర్డర్ వేశారు అప్పటి ఆహార కొరత తీరటానికి ప్రభుత్వభూములు ఎవరైనా ఖాస్తు చేసుకోవచ్చునని అనాటి ప్రభుత్వం ప్రకటించింది. ఆ ఆర్డర్ ప్రకారం ప్రభుత్వ భూములన్నీ దున్నబడినవి. నూటికి **15** ఎకరాలుమాత్రమే ప్రభుత్వభూమి సేద్యం చేసుకోవచ్చుననే సమస్య లేకపోయింది. దీనివల్ల ఒక పెద్ద చిక్కు సమస్యవచ్చింది. **1954** లో **14** వ గస్తీక్రింద కొన్ని నిబంధనలు ఇచ్చారు. ఎవరైతే **1949** వరకు భూమి కబ్జాకలిగి కాస్తు వేస్తూ ఉండినారో, వారికి ఆ భూమిపై పట్టాలు ఇవ్వవలెను అని చెప్పారు. ఆ పని చేయుటకు తావునీ కమిటీలను ఏర్పాటుచేశారు. ఆ కమిటీలద్వారా కొంత మందికి న్యాయం జరిగింది. అది అందరూ ఒప్పుకోకతప్పదు. కాని ప్రభుత్వంలోని క్రింది ఉద్యోగస్తులు, తహశీల్‌దార్, గిర్దావర్ల యొక్క అశ్రద్ధవల్లను కొంత ఆలస్యం జరిగి చాలా కేసులు పరిష్కారము కాకుండా నిలిచిపోయినవి. భూమి కబ్జా

కలిగినవారిలో కొందరికి పట్టాలు ఇవ్వబడలేదు. ఆ విధంగా చాలా కేసులు పరిష్కారం కాకుండా నిలిచిపోయినవి. లావునీకమిటీవారు రికమెండ్ చేసిన కేసులకు సంబంధించినవారికి వెంటనే పట్టాలు ఇప్పించాలని అప్పుడు రెవిన్యూమంత్రిగా ఉండిన కళా వెంకటరావుగారిని కోరాము. కాని వారు మా కోరిక నిరాకరించారు. మా కోరిక త్రోసివేశారు. వారు వేరే గస్తీ జారీచేశారు. ఆ సమస్యను మేము రీజినల్ కమిటీముందుకు తీసుకువచ్చాము. రీజినల్ కమిటీవారుకూడ లావునీ కమిటీ రికమెండ్ చేసిన కేసులకు పట్టాలిప్పించవలసిందిగా రికమెండ్ చేశారు. లావునీకమిటీ రికమెండ్ చేసిన కేసులలో కొందరికి పట్టాలిచ్చి కొందరికి పట్టాలివ్వకపోవటం అన్యాయము. 14 వ గస్తీక్రింద వారికి పట్టాలు ఇప్పించాలని మనవిచేశాను. రంగారెడ్డిగారు తిరిగి రెవిన్యూమంత్రిగా వచ్చినందుకు మేము సంతోషించాము. ఇప్పటికీ సంతోషిస్తున్నాము. 24 నెంబరు గస్తీ చేశారు. 14 వ గస్తీక్రింద, 24 వ గస్తీక్రింద కొన్ని భూములు పేదలకు పంచిపెట్టబడతాయని సంతోషించాము. బంజరుభూములు పంచటానికి స్పెషల్ స్టాఫ్‌ను వేశారు. నా కాన్‌స్టిట్యుయన్సీలో కాకర్లపల్లి గ్రామంలో 500 తాళ్ళు (తాటిచెట్లు) గల 20 ఎకరాల భూమి (నాగలి తిరగటానికి వీల్లేని భూమి) ఒకరికి లావునీకమిటీ క్రింద పట్టా అయినది. అయితే పరిశ్రమత్వానికి సంబంధించిన తాళ్లు (తాటిచెట్లు) ఉన్నటువంటి భూములకు పట్టాలు ఇవ్వకూడదని ఒక రూలు ఉన్నది. కాని పటేల్ పట్వారీల సానుభూతివల్ల, ఒక వ్యాపారస్థునికి 20 ఎకరాల భూమి (150 తాళ్లు ఉన్నటువంటి భూమి) ఇచ్చారు. ఆ వ్యాపారస్థునికి ఆ భూమిపై పట్టా ఇచ్చారు. ఇప్పుడు ఆ కేసు బోర్డులో నడుస్తున్నది. చాలామంది సభ్యులు పశువులగ్రాసానికి నూటికి పది ఎకరాలు ఉంచాలని అన్నారు. అసలు ఈ రోజున ఎక్కడైనా ఒక కుంట భూమి అయినా ఖాళీగా మిగిలి ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను. ఉదాహరణకు మా గ్రామం సంగతి మనవి చేస్తాను. మా గ్రామం సర్ఫెఖాస్ గ్రామం. ఐదువేల ఎకరాల విస్తీర్ణము కలిగిన గ్రామము. ఆ గ్రామంలో ఒక కుంటకూడ బంచరాయి, పోరంబోకు, ఖారిజ్ ఖాతా భూమి లేదు. అటువంటప్పుడు ఆ గ్రామంలో నూటికి పది ఎకరాలు పశువులగ్రాసంకొరకు ఎక్కడ భూమి వదలిపెట్టాలి? ఆ గ్రామంలోకూడ పశువులు ఉన్నవి, కాని అక్కడ బంచరాయి లేదు. అది సర్ఫెఖాస్ గ్రామం కాబట్టి నూటికి పది ఎకరాలు బంచరాయి వదలిపెట్టలేదు. ఇప్పుడు పశువులమేతకొరకు ఎవరిపట్టా కేన్సిల్ చేస్తారు? ఎన్నో సంవత్సరాల క్రింద తెగిపోయిన చెరువుక్రింద ఉన్న భూములను చెరువు షికమ్ భూములని రికార్డ్‌లో వ్రాస్తారు. కాని ఆ భూములను ఎవరో బలవంతులు స్వాధీనం చేసుకొని కాస్తు చేసుకొంటూ ఉంటారు. బలవంతుని చేతిలో ఆ భూమి ఉంటుంది.

అటువంటివి వేల ఎకరాలు ఉన్నాయి. లావార్సి భూములు ఉన్నాయి. వెనకెప్పుడో చచ్చిపోయినవాళ్ల భూములువున్నాయి. ఎక్కడికో వెళ్ళిపోయిన వాళ్ళభూములు వున్నాయి. ఇటువంటివి వేల ఎకరాలు వున్నాయి. వీటన్నింటికి ప్రభుత్వం ఒక పాలసీని అవలంబించకపోవడం చాల విచారకరం. 1724 గస్తీక్రింద immediate గా పట్టాలు చేయమని ప్రభుత్వం special staff ను వేశారు. కాని అందులో 100 కి 10 ఎకరాలు వుంటేనే 14 వ గస్తీ క్రింద వచ్చిన వాళ్ళందరికీ పట్టాలు చేయమని వున్నది. నేను మొన్ననే తాసిల్దారు గారిని కలుసుకొనివచ్చాను. 100 కి 10 ఎకరాలు వుంటేనే పట్టాచేయమని అన్నారు. మీ constituency లో 5 వేల ఎకరాలు మాత్రమే పట్టాచేస్తాము. మిగతావాటికి 14 వ గస్తీక్రింద మాకు ఏ విధమైన ఆర్డర్లులేవని స్పష్టంగా చెప్పారు. దానివల్ల చాల difficulty వస్తున్నది. దానిని clear చేయమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. 5 వేల ఎకరాలు రాజకీయబాధితులకు యివ్వమని కూడ గవర్నమెంటు ఆర్డరువేశారు. మాదగ్గర నాలుగువందలమంది రాజకీయబాధితులు వున్నారు. వాళ్ళకు first preference యివ్వాలి. భూమిలేని వాళ్ళకు లేకుండా రాజకీయబాధితులకు యివ్వాలి అనడంవల్ల ప్రజలలో అలజడి కలుగుతున్నది.

మా జిల్లాలో forest area వున్నది. ఇవ్వాళ్ళ, దేశంలో ఆహారం కావాలి. మంచినీటి వసతులు కావాలని ప్రాజెక్టులు కడుతున్నాం. పెద్దపెద్ద చెరువులు కట్టిస్తున్నాం. పాకాల చెరువు ఒకటి ఉన్నది. దానిక్రింద కాస్తుకు లాకత్ అయిన రెండు కారులుసండే మంచిభూమి కొన్ని వేల ఎకరాలు వున్నది. దానిని యివ్వమని ప్రభుత్వానికి ఎంతమంది represent చేసినా forest area అని చెపుతారు. అది ఇవ్వనేలేదు. చెట్లులేనప్పుడు చెట్లు పెడతాం అనిచెప్పేదానికంటె కొంతమంది భూములులేని రైతులకు, బీదప్రజలకు కాస్తుకుయిచ్చినట్లయితే సౌలత్ కలుగుతుంది. దానిని ఆలోచించవలసిందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. 100 కి 10 ఎకరాలు ఉండాలి అనే నిర్బంధము తొలగించాలని మంత్రిగారితో మనవిచేస్తున్నాను. కాగితాలమీద తప్పితే ఆచరణలో 100 కి 10 ఎకరాలు అనే పదంలేనేలేదు. ఈ కాలంలో భూదాహం అనేది పెరిగిపోయి గ్రామాలలో బాటలుకూడ దున్నేశారు. పోయేందుకు రస్తాలులేవు. వెనకటి రోజులలో పెద్దపెద్దరస్తాలు ఉంటే, అవి యిప్పుడు సగం సగం అయినాయి. దగ్గరఉన్న పట్టేదారులు కలుపుకొని బాటలన్నీ దున్నేశారు. "ఈ బాటలుఏమిటి"? అని ఆ ఊళ్ళో ఉన్న చిన్నవారెవరైనా అడిగితే పెద్దవాళ్ళు బెదిరిస్తూవుంటారు. ఈవిధంగాచాలచోట్ల జరుగుతున్నది. కనుక 100 కి 10 ఎకరాలు అనే నిర్బంధం

తొలగించాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఆగష్టులో 1724 గస్తీజారీచేసి appoint చేసిన special staff కు ఖచ్చితమైన instructions యిచ్చి యిప్పటివరకు కబ్జాకలిగివున్న వాళ్ళకు ఆ భూములుపట్టా యిచ్చేవిషయం ఆలోచించమని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అటువంటి ఆలోచన చేయకపోతే ప్రజలలో ఒకవిధమైన నిరాశకలుగుతుంది. గ్రామాలలో ప్రతివాళ్ళు వ్యవసాయం చేసుకుని బ్రతకాలి అనే ఆశతో కుంట, అరకుంట, ఎకరము, 2 ఎకరాలు కబ్జాలుచేసుకుని వున్నారు. ఆ విషయంలో మంత్రిగారు ఖచ్చితమైన నిర్ణయం చేసి ఆర్డరు వేయాలి. మంత్రిగారు ఆర్డరువేస్తే అది Collector కు పోతుంది. కలెక్టరు తాసిల్దారుకు యివ్వడంలేదు. తాసిల్దారుకుయిస్తే తాసిల్దారు గిర్దావర్‌కు యివ్వడంలేదు. ఇటువంటి సారాజ్ క్రింది ఉద్యోగులలో వున్నది. ఇది ఏమిటిలే అని కలెక్టర్ ఆపివేయవచ్చు. అదివస్తే నేనేమిచేస్తాను" అని తాసిల్దారు ఆపి వేయవచ్చు. ఇటువంటి difficulty అంతా వున్నది. కనుక ఈ బంజరుభూముల సమస్యను తొందరగా solve చేయమని కోరుతున్నాను.

*శ్రీ జి. వీరయ్య (నర్సపూర్) :- అధ్యక్షా, బంజరుభూములను పంపిణీ చేసేకొరకై special staff ను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వమును నేను అభినందించుచున్నాను. Hyderabad ప్రభుత్వకాలంలో ప్రతి తాలూకాలో లావునీ కమిటీలు ఏర్పాటు అయి భూముల పంపకం జరిగింది. ఈ లావునీ కమిటీ ప్రతి గ్రామానికిపోయి అక్కడ ఉండే ఖారిజ్‌ఖాతాలు, పోరంబోకులు, సైరాన్ భూములు వారికి పంపిణీ చేసి, ఆ statements తహసీల్‌లో దాఖలుచేసి యిప్పటికి 7, 8 సంవత్సరములు ఆయెను. కాని మేము యిచ్చిన statement లు తహసీల్ ఆఫీసులోనే యింతవరకు పడి ఉండి జిల్లా ఆఫీసులకు పోకుండా ఉన్నవి. కమిటీలు పంపిణీలుచేసి తహసీల్‌లో దాఖలుచేసిన తక్తాలు వేగిరం మంజూరు చేయించే ప్రయత్నం చేస్తే అవి చాలవరకు పూర్తి అవుతవి. ఇప్పుడు మళ్లీ రంగా రెడ్డిగారు ఒక గస్తీద్వారా తెలంగాణాలో లావునీ కమిటీలు ఏ భూములు అయితే పంపకం చేసి తక్తాలు తహసీల్‌లో దాఖలు చేసినారో వాటిల్లో ఎలాంటి రద్ బదల్ చేయకుండా యథారీతిగానే sanction యివ్వమని అనుజ్ఞ యిచ్చినారు. అందుకు వారికి నేను అభివందనలు తెలుపుతున్నాను. పంపకం చేసిన భూములను రైతులు సేద్యం చేసుకుని అనుభవించుతున్నారు. కాని పట్టాలు కాకపోవడంవల్ల పటేల్ పట్వారీలు బిలాయ్‌యిజాదత్ సేద్యం చేస్తున్నారు అని వ్రాయడంవల్ల జమాబందీలో 10 వంతులు తావానులువేసి వీదలందరిని కష్టాలపాలు చేస్తున్నారు. అందువల్ల వేగిరంగా పట్టాలు కావాలి. సైరానుభూములు కొన్ని గ్రామాలలో 100 కి 10 వంతులకు ఎక్కువ ఉంటే పాగుళ్ళోకి తెచ్చి ఉన్నారు, మొన్ననీ

మధ్యన ప్రభుత్వంవారు ఒకగస్తీ జారీ చేసినారు. గైరాను ఎక్కువ ఉన్నప్పటికినీ, మొదటినుంచి సేద్యం చేస్తున్నప్పటికినీ, గైరాన్‌భూమి పట్టాపైన యివ్వబడదు. వాటిని కాస్తుచేసే రైతులను తొలగించాలని order యిచ్చి ఉన్నారు. అలా కాకుండా ఏ గ్రామాలలో అయితే 10 ఎకరాలకంటె ఎక్కువ గైరాణా ఉన్నదో, అట్టి భూమిని ఎవరైతే మొదటినుంచి సేద్యం చేసుకుంటున్నారో వారిని తొలగించకుండా వారిపేర పట్టా చేయవలెనని మనవి చేస్తున్నాను.

సికంతాలాబ్‌లు, చెర్లసికంతాలాబ్‌లు ఉన్నాయి. 10 ఎకరాలలో నీళ్ళు నిలిస్తే బందోబస్తు సమయంలో బందోబస్తువాళ్లు 100 ఎకరములు సికం తాలాబుగా ఏర్పాటు చేసినారు. నీళ్లు నిలవని స్థలంలో జాగీర్ షాయగా, సరఖాస్ గ్రామాలలో చాలమంది రైతులు అప్పటి జాగీర్‌ద్వార్‌వద్ద దరఖాస్తు యిచ్చి ఆ భూమిని సేద్యం చేస్తున్నారు. కాని ప్రభుత్వంవారు సికంతాలాబ్ సర్వే నంబరులో ఈ భూమి శరీక్ అయి ఉన్నది కనుక సేద్యం చేసే వీలులేదు. పట్టాపైన యిచ్చే వీలులేదు." అని వారిపైన 10 వంతులు తావానులు వేస్తున్నారు చెరువుకుంటలలో, నీళ్ళు నిలబడే స్థలాలను పరిమితంచేసి, ఎక్కడైతే వృధాగా పడివున్న భూమినంతా కాస్తు చేస్తున్నారో ఆ భూమినంతా పట్టాపైన యివ్వవలెనని మనవి చేస్తున్నాను.

మా ప్రాంతమంతా అడవి ప్రదేశం. లావునీ భూములకు సంబంధించి మస్వారా అడిగితే సర్వేనెంబరు మొత్తం వ్రాసి, అది రిజర్వు ఫారెస్టులోకి వస్తుందన్నట్లుగా తెలుపుతున్నారు. ఆ సాకుతోనే అప్లికేషన్సు అన్నీ రద్దుచేస్తున్నారు. ఈ విషయాలన్నీ అటవీశాఖవారు, రెవిన్యూశాఖవారు కూర్చుండి ఆలోచించి ఒక. నిర్ణయమును చేయవలసియున్నది. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

తరువాత కొన్ని గ్రామాలలోగల లావునీఖాస్ భూములకు సంబంధించి రైతులు కో-ఆపరేటివ్ సొసైటీగా మేము సేద్యం చేయజాలము అంటున్నప్పటికి, బలవంతంగా వారిని సొసైటీలలో చేరమని, సేద్యం చేయించేందుకు బలవంతము చేస్తున్నారు. అయితే అక్కడకూడ సొసైటీ అని రిజిష్టరు కాకపోయినా కొంతమంది కలిసి సేద్య చేస్తున్నారు. వారిపేర పట్టాలు లేకపోవడంచేత అందులో కలిగే చిక్కులవలన వారు చాల బాధలు పడుతున్నారు. ఆ విషయమునుకూడ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ లావునీఖాస్ సమస్య తెలంగాణాలో చాలా పెద్ద సమస్యగా తయారైనది. దీనికి సంబంధించిన పని చేయడంలో జాప్యం వున్నందువలన రైతులలో అసంతృప్తి ఎక్కువ అవుతున్నది.

రాగి రూపాయలు ఆ విధమైన తందానా వ్యవహారం అప్పుడు జరిగింది. అలాగే వుంది యిప్పుడీ పరిస్థితికూడా. ప్రభుత్వము మాకేప్పుడల్లా ప్రాణం పోయేప్పుడు మొక్కే మొక్కులవలె, ఆపద మొక్కులు మొక్కుతూ వుంటారు. 'అట్లా చేస్తాం, యిట్లా చేస్తాం' అంటూవుంటారు. "ప్రజలనుంచి ప్రజలచేత, ప్రజలకొరకు" అనే యీ డాల్డా ఎడ్వర్‌టయిజ్‌మెంటు యింకా ఎంతకాలం? ఆ విషయం ఆలోచించాలి. కళా వెంకటా్రివుగారు దీనికి కొంచెం ప్రాణం వుంచారు, కాని ఇప్పుడు అదికూడా పోయింది. ఒక ఎకరం, రెండెకరాలలో వున్న వానినికూడా వెళ్ళగొట్టడం న్యాయమైన ధర్మంకాదు. ఆ విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలి.

ఒకసారి మనమంత్రి రంగారెడ్డిగారు "మీరు చెబుతే మేము ఎందుకువింటామయ్యా, మా పార్టీవారు, మా కార్యకర్తలు చెబితే వింటాముగాని" అన్నారు. ఎందుకా దేవులాట? అని అడుగుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— అబద్ధమైన విషయాలు చెప్పవద్దు. ఎక్కడ వుంది ఆ రికార్డు. చూపించమనండి. ఇటువంటి బజారులలో దుకాణాలు ముందు మాట్లాడే మాటలు శాసనసభలో మాట్లాడడం మంచిదికాదు, సభ్యతలో మాట్లాడండి.

శ్రీ బసవమానయ్య :— తమకు ఏ మాటను, చూపించాలి రికార్డులలో?

శ్రీ కె. వి. రంగారెడ్డి :— రంగారెడ్డి యిలా అన్నాడు అని చెప్పారు. అది ఎక్కడ వుంది? శుద్ధ అబద్ధాలు చెబుతున్నారు.

శ్రీ జె. ఆనందరావు :— పాత రిపోర్టులో ఈ విషయం వుంది. అప్పుడు నేనుకూడ యిక్కడ సభ్యుడుగా వున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— కాంగ్రెసువాళ్లు చెబితేనే మేము వింటాము అనేది ఎక్కడవుందో చూపించండి. లేని మాటలు మాట్లాడడం తగినదికాదు.

శ్రీ జె. ఆనందరావు : రిపోర్టు ఉన్నది. వారన్న మాటలు వారికే చూపిస్తాము. నాదగ్గరవున్నది. కావాలంటే రేపు చూపిస్తాను.

శ్రీ బసవ మానయ్య : అధ్యక్షా, సాధ్యం అయినది. ఇక నేను రెండవ ఘట్టానికి వెడుతున్నాను. తెలంగాణాలో షికంతాలాబ్ భూములు ఉన్నాయి. వాటికి 20 సంవత్సరాలనుంచి నీళ్ళు లేవు, తూములు లేవు. వానలుపడి,

తూములు పూడిపోయాయి. చెరువుకు, కుంటకు తూము ఎక్కడవుందో తెలియదు. నీరువుండదు. ఆయకట్టు అనలేవుండదు. గ్రామాధికారు వచ్చి తైబంది అనడంలేదు. 20 30 సంవత్సరాలనుంచి చేస్తుంటే యీరోజు తావానులు ఏమిటి? గైరాన్ గాంతావున్, పోరంబోకు భూములలో 20 30, సంవత్సరములనుంచి చేస్తున్న వారిని, యీనాడు వెళ్ళిపొమ్మనడం, తావానులు వేయడం జరుగుతున్నది. దీని వల్ల ప్రజలకు చాల కష్టం కలుగుతుంది.

(శ్రీ) కె. వి. రంగారెడ్డి: బసవ మానయ్యగారు పుట్టకముందునుంచి కూడ షికింతాలాబ్ భూములనుంచి తొలగించాలనేది వున్నది.

(శ్రీ) బసవ మానయ్య: తావానులు వేస్తున్నారని నేను మనవిచేస్తున్నాను. తొలగించాలా, వద్దా అనేవిషయం గురించికాదు.

(శ్రీ) కె. వి. రంగారెడ్డి: వారు కొంచెం ఖానూణ తెలుసుకొనే ప్రయత్నం చేస్తే మంచిది. తెలియకుండా మాట్లాడడంవల్ల ప్రయోజనంలేదు.

(శ్రీ) బసవ మానయ్య: వెనుకటినుంచీ వేస్తున్నారో, యిప్పుడే వేస్తున్నారో అది వేరుసమస్య. కాని నీరులేకపోయినా, చెరువులదగ్గర, కుంటలదగ్గర వ్యవసాయం చేస్తుంటే తావానులు వేస్తున్నారు. అడవి అంటారు. అక్కడచెట్లు ఏమీలేవు. పది సంవత్సరాలనుంచి సాగుచేస్తుంటే తావానులు వేయడం, తీసేస్తామనడం జరుగుతున్నది. వారు చెప్పేది మేము వినము అంటే అది వేరు సమస్య. జరుగుతున్న సంగతి చెప్పాను. 1948, 1952, 1954, 1956 సంవత్సరములలో వచ్చిన జి.ఓ.లు వున్నాయి. పశువులమేతకు పది ఎకరాలకంటె తక్కువ వున్నప్పటికినీ పట్టాలు చేయాలని ప్రభుత్వం జి.ఓ.లు పంపించింది. తరువాత, ఎందుకు ఆవిధంగా చేయలేదు? దానికి ఎవరు బాధ్యులు? ప్రతినెలా జీతం తీసుకునే అధికారి ఆ పనిచేయలేదు. ఆ నేరానికి పేదప్రజలను బాధపెట్టడం ఏమి న్యాయం? కార్యకర్తలు, పెద్దలు, నాయకులు పల్లెటూళ్ళనుంచి జిల్లాలవరకు వెళ్ళి సాగుచేసుకోండి, మేము పట్టాలు ఇస్తాము అని చెప్పి జి.ఓ. చేయించడం జరిగింది. ఈనాడు కాదంటే సరిపోదు. ప్రభుత్వంలోకి వచ్చినతరువాత మాట ఇచ్చిన ప్రకారం జి.ఓ. ఇప్పించారు. అయితే, అది ఎందుకు నిలబడలేదు? 1952 లో ఇచ్చిన జి.ఓ.ను అమలు చేయించడానికి ప్రయత్నం చేయవలసియుండెను. ఎందుకు యీ ప్రయత్నలోపం చేశారు? ప్రభుత్వ ఆర్డరుప్రకారం తహశీల్దారు, కలక్టరు అమలు చేయకపోతే, రెవిన్యూబోర్డు ఏమి చేస్తున్నది? రైతులనుంచి వచ్చిన డబ్బు ప్రభుత్వ బొక్కసములోనుంచి సుమారు 60 పర్సెంట్‌వరకు

ప్రభుత్వోద్యోగుల జీతాలక్రింద వినియోగిస్తున్నప్పుడు వారు బాధ్యతతో ప్రవర్తించకపోతే, దాని ఫలితం తిరిగి రైతులే అనుభవించాలా? మంత్రిగారు దీనిని గట్టిగా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రజలకు రీ-కాల్ చేసే అధికారంవుంటే వినియోగిస్తారు. కాని ఇక్కడ రీకాల్ చేసే అధికారంలేదు. ప్రభుత్వంవారు ప్రజలు, లోకం, ప్రపంచం ఉన్నాయనేది గమనించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎం. పోతురాజు (నర్సపట్నం-రిజర్వుడు) : అధ్యక్షా, ఇప్పుడు కొందరు హరిజన శాసనసభ్యులు హరిజనులు చేసుకొనే భూములను వారికి పట్టాల మీద ఇవ్వడంలేదని, వారికి చెందనీయకుండా చేస్తున్నారని చెబుతున్నారు. అది వాస్తవమేనని నేనుకూడ చెబుతున్నాను. విశాఖపట్టణం జిల్లాకు ఐ.జి నాయుడుగారు కలక్టరుగావున్నప్పుడు హరిజనులకు కొన్ని భూములు పట్టామీద ఇస్తారని నమ్మకంగావుండేది. వారికి బదిలీ అయిపోయింది, వారి టైములో భూములు పొందేప్రాప్తి హరిజనులకు కలుగలేదని నేను చింతిస్తున్నాను. ఇప్పుడువున్న కలెక్టరుగారు కూడ చాలమంచివారు. తప్పకుండా హరిజనులకు భూములిస్తారని నమ్మకంగావున్నది. విశాఖపట్టణం జిల్లాలోని నరసీపట్టణం తాలూకాలోను, మరి కొన్ని తాలూకాలలోనుకూడ బంజరు భూములు ఉన్నాయి. నరసీపట్టణం తాలూకాలోని నాదవరం ఫిర్కాలో కొందరు హరిజనులు సుమారు **25, 30** సంవత్సరాలనుంచి బంజరు భూములను దున్నుకొంటున్నారు. కరణంగారు భూములుదున్నే వారి దగ్గరనుంచి-కొందరినుంచి **25** రూపాయలు, కొందరినుంచి **50** రూపాయలు లంచాలు తీసుకొంటున్నారు. బి ఫారం చార్జీలుకూడ వసూలు చేస్తున్నారు. ప్రజలు కొన్ని అర్జీలు తహశ్శీల్దారుకు పంపించారు. నాద్వారాకూడ కొన్ని అర్జీలు పంపబడినాయి. హరిజనులకు కలిగే ఇక్కట్లను మాన్పుతారని మాకు నమ్మకంగా ఉన్నది. తూర్పుగోదావరి జిల్లాలోని ఎల్లవరం తాలూకాలోని అచ్చయ్యపేట గ్రామంలో కొంతమంది హరిజనులు భూములు దున్నుకుంటున్నారు. జగ్గారెడ్డి చెరువునుంచి దబ్బవారిచెరువుకు నీరువచ్చే కాలువకు అక్కడ ఒక ధనవంతుడు కట్టవేసి పొలం సాగుచేసుకుంటున్నాడు. ప్రభుత్వ అనుమతి లేకుండగనే నం. **29/2** భూమినుంచి కాలవ త్రవ్వించుకున్నాడు. దానినిగురించి కలెక్టరుగారికి అర్జీలు ఇచ్చాము. రిపోర్టులు ఇచ్చాను. నేను స్వయంగావెళ్ళి పి.ఎ. గారితో మనవిచేశాను. కాని, ఇప్పటివరకు వారు ఏమీ చేయలేదు. రెవిన్యూ మంత్రిగారికి రిప్రజెంటేషన్ దఖలు చేశాము. వారు సక్రమంగా చేయమని ఆర్డరు పంపించారు. కలెక్టరుగారు సవ్యంగా చేయకపోతే, రెవిన్యూ మంత్రిగారు స్వయంగా విచారించి, సరైన న్యాయం ఇప్పించాలని తమద్వారా కోరుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ ఎ. వెంకటరామరాజు (రాజోలు-జనరల్): అధ్యక్షా, బంజరు భూముల పంపకం విషయంలో తెలంగాణాలో ఇదివరకు అనుసరించిన విధానాలు, ప్రభుత్వం issue చేసిన జీ.వోలు, వాటి అమలులో వచ్చిన విలంబన గురించి చాలామంది మిత్రులు చాలా వివరాలు చెప్పారు. ఆంధ్ర శాసనసభలో 1954 లో ఒక అనధికార తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేసారు. అప్పటినుంచి ఇప్పటికి ఆరు సంవత్సరాలైనా దాని పర్యవసానం అమలు జరుగలేదని చెప్పడానికి విచారించవలసి వస్తున్నది. బంజరు భూముల పంపకం విషయంలో విలంబన ఎందుకు జరుగుతుందో విచారించడం కూడా ప్రభుత్వ విధానం కాదా అనిపిస్తోంది. 15 సంవత్సరాలనుంచి బంజరు భూములను సాగుచేస్తున్న కోఆపరేటివ్ సొసైటీలు F. L. Cs. ఉన్నాయి. ఆ తీర్మానం పాస్ చేసి ఆరు సంవత్సరాలైనప్పటికి ఇంత వరకు వారికి పట్టాలు ఇవ్వకపోవడం చాలా శోచనీయమైన విషయం. పోరంబోకులకు సంబంధించిన విషయాలు కొన్ని ఉన్నాయి. చెరువు గర్భాలున్నాయి. వందల సంవత్సరాలకు పూర్వం ఏర్పడిన చెరువులున్నాయి. దరిమిలా ఆ భూములకు ఇతర సౌకర్యాలు, నదులనుండి నీటి ప్రవాహ సౌకర్యం ఏర్పడినందువల్ల కొన్ని చెరువులు ఉండవలసిన అవసరంలేదని తేలిపోయింది. 1940-45 సంవత్సరాలలో యుద్ధకాలంలో అధికోత్పత్తి అవసరమైన కారణంగా అవసరంలేని చెరువు గర్భాలను సాగులోనికి తీసుకురావడం జరిగింది. కాని అవి కమ్యూనల్ పోరంబోకులుగాను చెరువు గర్భంగాను నోటిఫికేషన్‌లో ఉండిపోయినవి. ఆ చెరువుల క్రింద పూర్వం సాగుఅయే భూమికి ఇతర నీటివసరులు ఏర్పడినప్పటికి, ఆ చెరువు గర్భాన్ని 10, 15 సంవత్సరాలుగా సాగుచేస్తున్నప్పటికి, వాటికి మరమ్మతులు కూడా చేసినప్పటికి, అవి ఇంకా చెరువు గర్భంగానే చూపిస్తున్నారు. సముద్ర ప్రాంతంలో ఒక రకమైన భూమి 3 4 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్నది ఉంది. పిఠాపురం రాజుగారివి 15 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్న సముద్రం అంచు భూములున్నాయి. ఇసుకతిన్నెలలో మెట్టపైరులు వేసుకునే భూములున్నాయి. వాటికన్నిటికి ఎవిక్షన్ నోటీసులు వెళ్ళాయి. ఆ భూములకు మరమ్మతులు చేసుకుని భూమిలేనివారు సాగుచేస్తూ వచ్చారు. వారికి ఎవిక్షన్ నోటీసులు ఇవ్వడం న్యాయమైనది కాదంటే — "ఎవరి అనుమతితో వెళ్ళారు, ఏ రకమైన అనుమతిపత్రం ప్రభుత్వంనుంచి వారికి ఉంది, ఏవీ లేకుండా ప్రభుత్వభూములలోనికి వెళ్ళడానికి వారు ఎవరు, ఎవిక్షన్ నోటీసులిచ్చి వారిని తొలగించకపోతే మీకు ప్రమోషన్లు ఉండవని, నేనే డిప్యూటీ కలెక్టర్లకు తహసీల్దార్లకు తాఖీదులు పంపాను, తొలగించమన్నాను, ఎవరు ఉండడానికి వీలులేదు, భూములు లేని వారిని క్రొత్తగా తీసుకువచ్చి వారికిచ్చే విధానం అవలంబించదలచుకున్నాను.

భూములలో ఉన్నవారికి ఎవరికి ఇవ్వము, వెంటనే ఇవ్వకపోతే ప్రవేశాలన్న ఇవ్వము అని సర్క్యులర్లు పంపాము" — ఈ విధంగా రంగారెడ్డిగారు చెప్పారు. ఈ విధంగా ఎందుకు చెప్పారు? ఏ కారణంచేత చెప్పారు? ఏ రకమైన పర్మిషన్ ఉంటే వారు ఇస్తారు; ఏది లేకపోతే ఇవ్వరు? వారు చెప్పింది నాకు అర్థమైనంత వరకు ఇపుడు బంజరుభూములున్నవారికి ఏ ఒక్కరికి, ఎన్ని సంవత్సరాలనుంచి ఉన్నా, ఇవ్వరని అర్థం అవుతోంది. బస్వా మానెయ్యగారి విమర్శచూస్తే రంగారెడ్డిగారికి అంత ఆగ్రహం వచ్చింది. ఏ పునాదిమీద, ఏ ప్రాతిపదికమీద ఈ రకమైన చర్యకు పూనుకున్నారనేది గమనించాలి.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— చాలా స్పష్టంగా సమాధానం చెబుతాను. బస్వా మానెయ్యగారి గొడవ ఎందుకు?

శ్రీ ఎ. వెంకటరామరాజు :— పి. గున్నయ్యగారు కొన్ని ఉదాహరణలు చెప్పారు. కొన్ని ప్రాంతాలలో ఆర్.ఐ.లు బంజరు భూములు సాగుచేయవలసిందని కోళ్లకు బియ్యంవేసి పిలిచినట్లుగా పిలిచి వారిని భూములలో ప్రవేశపెట్టినతరువాత ఏ లంచాలు ఇవ్వని కారణంచేతనో వారిని తొలగించే కార్యక్రమానికి పూనుకొని ఎవిక్షన్ నోటీసులు ఇస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీనుంచి వచ్చిన విమర్శకాదు ఇది. మరే ప్రతిపక్షాలనుంచి వచ్చిన విమర్శకాదు. మా సభ్యులనుంచి వచ్చే సూచనలు తీసుకోకపోయినా వాటికి ఇచ్చే సమాధానం ఏమిటి? తాము ఇచ్చిన తాఖీదుఫలితం ఆలోచించకుండా ఊరికే ఆగ్రహపడితే ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను. ఆ తాఖీదు ఫలితంగా ఆంధ్ర ప్రాంతంలో 10, 15 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్న లక్షలాది ఎకరాలనుంచి పేదవారిని తొలగించి అందులో క్రొత్తవారిని ప్రవేశపెట్టే కార్యక్రమం చేయబూనుకున్నదంటే — ఎంతకాలం ఇట్లా సాగుతున్నదంటే సాగినన్నాళ్ళ పరిపాలిస్తాము అనే విధానంగా కనిపిస్తోంది. భూమి ఉన్నవారిని భూమినుంచి తొలగించడంలో ఏమీ ముందుకు పోవడంలేదు. ఏ భూమి లేనివారిని తొలగించడంలో చాలా వేగంగా పోతున్నట్లు తెలుస్తున్నది. బంజరు భూముల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం చాలా ప్రమాదకరమైనది. ఆంధ్రదేశంలో మరొక వికృతరూపాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయాన్ని పునఃపరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ షేక్ మవులాసాహెబ్ (ఉదయగిరి) :— అధ్యక్షా, గౌరవనీయులైన రివిన్యూమంత్రిగారు, బంజరుభూములను పేదలకు పంచిపెట్టాలని నిర్ణయించు

కున్నందుకు వారిని అభినందిస్తున్నాను. బంజరు భూములనేవి బ్రిటిష్ ప్రభుత్వం ఉండగా ప్రభుత్వ గ్రామాలలో లేవని నేను అనుకుంటాను. ప్రభుత్వంలో వారికి కావలసిన వసతులకుగాను గ్రామకంఠం అని మందబయలు అని గ్రేజింగ్ పోరంబోకు అని అన్‌రిజర్వ్‌డ్ అని – ఈ రకంగా నిర్ణయంచేసి గ్రామస్థులకు పశువులకు ఏర్పాట్లు చేసి ఉన్నారు. ప్రభుత్వ గ్రామాలలో బంజరులని ప్రత్యేకంగా ఉండవని అనుకుంటాను. అంటే కొద్దో గొప్పో జనాభా ఉండే గ్రామాలలోని రైతులు శివాయి జమా హక్కుల క్రింద భూమి స్వాధీనం చేసుకుని వ్యవసాయం చేస్తున్నారు. బంజర్లనేవి taken over estates లో – ఉన్నాయని నా అభిప్రాయం. ఆయా రాజుల పరిపాలనలో బంజరులంటే ఎందుకు పనికిరాని భూమి అని రాయి, రప్ప ఉండి సాగుకు లాయికీ కాని భూమిగా చెబుతూ వచ్చారు. ఆనాడుండే పద్ధతులలో బంజరుభూములకుగాను పేష్కసు కట్టవలసి వచ్చేది. సాగుకు లాయికీ అయిన భూముల్లనుంచి వచ్చే శిస్తునుండి బంజర్లకుకూడా పేష్కసుకట్టడం కొంచెం కష్టంగా ఉండి, గ్రామసముదాయం వాడుకుంటూ ఉండడానికి భంగంలేకుండా రైతాంగానికి మిగతా భూములను అప్పగించారు. గ్రామస్థులు వాడుకునే ఆ భూమికి బ్రిటిషువారికి పేష్కసు చెల్లించవలసి ఉంది కనుక రైతాంగం అంతా కలిసి తమ స్వాధీనంలో ఉన్న భూమికి పుల్లరిరూపంలోను కంచె రూపంలోను కొంత జమీందారుకు కడితే దానినే జమీందారు వారి తరపున ప్రభుత్వానికి ఇచ్చేవాడు. Taken over estates అయినపుడు జమీందారులకుండే హక్కులను తీసుకున్నారే కాని రైతాంగం హక్కును తీసికోలేదు. రైతాంగం హక్కు ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోదని, కాపాడుతుందని రాజ్యాంగంలో కూడా ఉంది. కాని ఇప్పుడు దానికి విరుద్ధంగా అన్నీ జరుగుతున్నాయి. గ్రామకంఠం ఇంత ఉండాలని, స్మశానం ఇంత ఉండాలని, అన్‌రిజర్వ్‌డు ఇంత ఉండాలని గ్రేజింగ్ పోరంబోకు యింత వుండాలని నిర్ణయించి కుంట పోరంబోకు, వాగు పోరంబోకు, డొంక పోరంబోకు అనేవి గుర్తించి, మిగిలిన సాగుకు లాయకీ అయిన భూమిని పేదలకు పంచితే కొద్దోగొప్పో ఉంటుంది. ఈనాడు పంచుతాము అంటే గ్రామసముదాయానికి ఉండే హక్కులు ఎట్లాపోతాయి ? పశువులు మేయడానికి గ్రేజింగ్ పోరంబోకు వద్దా; కట్టె, కంప గ్రామస్థులు వాడుకోడానికి అన్‌రిజర్వ్‌డ్ వద్దా ? మరి యీ నిర్ణయాలన్నీ ముందుచేసి పంచుతాం అనేదాంట్లో ఎంత పంచగలము. బంజర్లు పేదవారికి యివ్వగలమా లేదా అనే ఆలోచనచేస్తే అంత సంతృప్తికరంగా ఉండదేమో. కేవలం బంజర్లు పంచుతామనే ధోరణిని మనం తృప్తిపరచాలంటే ముందు నిర్ణయంచేసి కృషిచేస్తే చాల బాగుంటుంది. ఎన్ని కమిటీలు వేసినా వాటి సలహాలు లేకుండా యిష్టానుసారంగా జరుగుతున్నది. Taken over estate

గ్రామాలలోని ప్రజలు వారి హక్కులను తీసుకుంటే ఒప్పుకోరు. బ్రిటిషువారి కాలంలో చేసిన నిర్ణయాలు ఇంగ్లీషు భాషలో ఉన్నందున వాటి భావాలు అర్థ రహితమైపోతున్నవి. నేటి ప్రభుత్వం చేసిన మంచి పల్లెటూరి ప్రాంతాలకు పోయేటప్పటికి రాక్షసస్వరూపం దాల్చుతున్నది. రివెన్యూమంత్రిగారు శ్రద్ధ తీసుకుని ఆనాటి జమీందారీ గ్రామాలలో రైతులు బ్రతికేటట్లు చూడాలి. ఆనాడు పది రూపాయలైనా చేయనిభూమిని వేయిఖర్చుపెట్టి సాగులోనికి తీసుకు వస్తేఇది కుంట పోరంబోకు ఇవ్వడానికి వీలు లేదని చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకు కనిగిరి దగ్గర చాకిరాల ఎస్టేటుగ్రామం ఉంది. అక్కడ కుంట పోరంబోకు ఉంది. ఆనాడు ధర్మం ఉండేది. నెలకు ఒకవర్షం పడేది. ఈనాటి కాలపు ఆలోచనలు వేరు. పదిరూపాయలైనా చేయని భూమిని రెండువేలు ఖర్చుపెట్టి బాగుచేస్తే కుంట పోరంబోకు యివ్వడానికి వీలులేదన్నారు. ఈనాడు ప్రభుత్వంవారు పేదలకు సహాయం చేస్తున్నారు. దానిని చూచి ఓర్వలేనివారు ప్రభుత్వముతో సహకరించడానికి బదులు దుష్ప్రచారము చేస్తున్నారు. ప్రభుత్వము పేదలకు భూమి ఇచ్చే సందర్భంలో ఏదికుంట పోరంబోకో ఏది కాదో తేల్చుకోవాలి.

టెంపొరరీ చైర్మన్:— ఇక కూర్చోండి.

శ్రీ కె. వి. రంగారెడ్డి: అధ్యక్షా! గౌరవ సభ్యులు చెప్పిన వాటన్నిటికి ప్రత్యుత్తరం యివ్వకముందు ఒక విషయం నేను మనవి చేయదలచుకున్నాను. నిన్న స్పీకరుగారు మొట్టమొదట స్పష్టముగా ఏమి చెప్పినారంటే పేర్లు చెప్పకుండా విమర్శించవచ్చునుగాని ప్రత్యేకంగా పేరు తీసుకొని విమర్శించకూడదని చర్చ ప్రారంభం కాకముందు వారు శలవిచ్చినారు. అయినప్పటికిని దానిని చాలమంది పాటించలేదు. మా మిత్రులు కూర్మయ్యగారు ఒకప్పుడు మినిస్టరుగా ఉన్నవారు ఏమన్నారంటే మాకు రంగారెడ్డి మీద ఎప్పుడూ విశ్వాసంలేదని వారు శలవిచ్చినారు. చాల సంతోషమైనమాట. మూడు సంవత్సరములైన తరువాత రంగారెడ్డిని గ్రహించినందుకు నేను సంతోషిస్తున్నాను. రంగారెడ్డి మీద నమ్మకంలేనిది ఒక్క కూర్మయ్యగారికే కాదు. ఎవరైతే న్యాయమును సమాధిచేసి తమ కోర్కెలను నెరవేర్చుకోవాలని వస్తారో వారి ఎవరికి కూడ రంగారెడ్డి మీద విశ్వాసం లేదని గట్టిగా మనవిచేస్తున్నాను. ఎవరు న్యాయం కావాలని కోరుతున్నారో వారికి మాత్రం రంగారెడ్డిమీద విశ్వాసం ఉంటుంది. కనుక కూర్మయ్యగారేకాదు స్వార్థంగా పని చేసే వారికి ఎవరికీ రంగారెడ్డిమీద నమ్మకంలేదని మనవిచేస్తున్నాను. ఇంక భారతంలో శకునిని మరపించి తానే శకునిగా సిద్ధం అవుతున్న

గౌరవ మానయ్యగారు ఖానూన్ అంటే ఏమిటో, అది మనిషా, వస్తువుపేరా, ఆకాశము పేరా, ఏదీ తెలియకుండా అరుచుటతోనే పనిగా పెట్టుకున్నారు. వారికి మొట్టమొదట ఖానూనే చెప్పదలచుకున్నాను. ఎందుకంటే వారిపూర్తి ఉపన్యాసము విన్న తరువాత ఖానూన్ అంటే వారికి బొత్తిగా తెలియదని తెలిసినది. ఇంకా కొందరు సభ్యులు చెప్పిన దానిని బట్టి వారు తెలుసుకునే ప్రయత్నం చేయలేదనే అగపడుతున్నది. ప్రతివారు ఏమన్నారంటే కళా వెంకటరావుగారు భూమిలోంచి తొలగించకూడదని ఆర్డరు యిస్తే రంగారెడ్డిగారు తొలగించమని ఆర్డరు యిచ్చారన్నారు. కళా వెంకటరావుగారు భూములు యిస్తాం అంటే రంగారెడ్డి యివ్వడం లేదన్నారు ఇది సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉన్నది. నేను చేసిన దానికి సంతోషించడానికి జనులు తమ దుఃఖమును వెలిబుచ్చుతున్నారు కనుక నేను మొట్టమొదట పరిస్థితి ఏమిటో ఏ రకంగా ఏ సర్క్యులరు యిచ్చినారో చెబుతాను. సర్క్యులర్లు ఇచ్చినమాట నిజమే, ఇవ్వవలసిన అవసరం ఉన్నదా లేదా గౌరవ సభ్యులు గ్రహించడానికి భూములు పంచడంలోను పట్టాలు యివ్వడంలోను ఏ విధముగా ఆర్డర్లు యివ్వబడ్డాయో గౌరవ సభ్యుల ఎదుట మనవి చేస్తున్నాను. జి. వో. **1142 dated 18-6-1954**లో **2½** ఎకరాలు **wet 5** ఎకరాలు **day** కంటె ఎక్కువ ఉన్నట్లయితే వారిని భూమినుంచి తొలగించవలెనని ఉన్నది. ఇది **1954**వ సంవత్సరంలో అనగా ఆంధ్రప్రదేశ్ కాకముందే యీ ఆర్డరు యివ్వబడినది. ఇంగ్లీషువారి కాలంలో ఉన్నవన్నీ ఎత్తుకోవడం లేదు, ప్రజా ప్రభుత్వము ఏర్పడిన తరువాత విషయాలే మనవి చేస్తాను. రంగారెడ్డి జారీ చేసినది కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పడ్డ తరువాత జారీ చేసినదికాదు. ముందు యివ్వదలచుకున్నంత కంటె ప్రభుత్వము అనుమతి లేనిదే ఆక్రమించుకున్న దానిలో యింత మాత్రం విడిచిపెట్టి మిగతాది తొలగించ వలసినదిగా **1954**వ సంవత్సరంలోనే జీ. వో జారీ చేయబడినది. పొలిటికల్ సఫరర్ సమస్య వచ్చినప్పుడు మాత్రం **14-4-52** కంటె పూర్వం ఇదే భూమికొరకు అప్లికేషను ఉంచే ఆ సందర్భంలో ఆజ్ఞలేని వారిని భూమి నుండి తొలగించవలెనని పదవ ఫిక్రార్‌లో వ్రాయబడింది. అది ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత చేయబడ్డది కాదు. **G. O. 256 dated 27-10-54** ద్వారా ఎవరి స్వాధీనంలో భూమి ఉన్నప్పటికీ వారికి తాత్కాలిక పట్టా ఇచ్చినప్పటికీ పొలిటికల్ సఫరర్‌కు యివ్వవలసి వచ్చినప్పుడు వారిని తొలగించ వచ్చునని అన్నారు. ఇది కూడా **1954**లోనే అయినది. దాని తరువాత మళ్లా కొంత exemption మాత్రము యిచ్చారు. శివాయ జమదారు స్వాధీనంలో ఉంటే మాత్రం దానికి ఇది వర్తించదన్నారు. కాని శివాయ జమధార ధనవంతుడై వారి దగ్గర వేతే భూమి ఉంటే వారికి

వర్తిస్తుంది, తొలగించ వచ్చునన్నారు. శివాయి జమదారుకు భూమి 2½ ఎకరాలు ఉంటే తొలగించ బడతారు అన్నారు. దీని తరువాత తెలంగాణా ప్రాంతంలో అదే సంవత్సరం సర్క్యులరు నెంబరు 14 జారీ చేయబడినది. సర్క్యులరు నంబరు 14లో బీదవారికి భూమి పంచిపెట్టవలెనని ఉంది. ఏ భాగము ఏ సందర్భములో ఎంత వర్తిస్తుందనేది తరువాత మనవి చేస్తాను. అయితే, ఒకే సంవత్సరంలో ఆంధ్రారీజియన్‌లో ఆవిధముగా ఆర్డర్సు యివ్వబడ్డాయి. తెలంగాణాలో సర్క్యులరు నంబరు 14 ద్వారా ఆర్డర్సు యివ్వ బడ్డాయి. మా గౌరవ మిత్రులు ఎంతో ప్రాముఖ్యత యిచ్చి చెబుతుండేది. రంగారెడ్డిగారు 10 ఎకరాల కంటె తక్కువ గైరాను ఉన్నప్పటికీ పట్టా యివ్వవలసినదని ఆర్డరు యిచ్చినారని చాల గట్టిగా చెప్పినారు. అది నిజమే. గైరాను భూమిని పట్టామీద ఇవ్వకూడదని 14వ సర్క్యులర్‌లో అన్నాము కాని ఇది వరకే భూమిలేని బీదలు గైరాను భూమిని సేద్యము చేస్తూవుంటే, ఆస్థలములో నూటికి 10 ఎకరాలు కంటె తక్కువ గైరాను వున్నప్పటికి వారిని తొలగించ వద్దని, వారికి పట్టాలు ఇవ్వమని అన్నాము. ఇతర కులాల వారి ప్రతినిధులు వచ్చి "కులతత్వాల" మీద ఎందుకు పెడతావయ్యా బ్రాహ్మణుడుగాని, రెడ్డిగాని, కోమటిగాని, హరిజనులకంటె ఎక్కువ బీదస్థితిలో వుండి ఏ ఆదాయము లేకుండా వుంటే వాడు ఏమిపాపము చేసివుండె." అని చెప్పారు. దానిమీద అందరి మంత్రుల సమావేశములో ఆలోచించినాము. "పేదవారు ఎవరైనగాని, హరిజనులయినా సరే, ఇంకొక వర్ణమువారైనసరే landless poor అయితే వారందరికి ఇది వర్తింపచేయాలి" అని అన్నారు. కులముతో సంబంధము లేకుండా landless poor అందరికి వర్తిస్తుందని 1955 లో స్పష్టము చేసినాము. అయితే మేము ఏమిదోషము చేసినామో నాకర్థముకాలేదు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంతవరకు రెవెన్యూమంత్రిగా నేను వున్నాను. ఆంధ్రప్రదేశ్ అయిన 4, 5 మాసాలవరకు నేనే రెవెన్యూమంత్రిగా వున్నాను. తరువాత కళా వెంకటరావుగారు రెవెన్యూకు వచ్చారు. నేను హోమ్‌కు పోయాను. వారు సహృదయముతో ఏమి అనుకొన్నారు అంటే ఆంధ్ర, తెలంగాణా ఒకటి అయి పోయింది. రెండు ప్రాంతాలలో ఒకే విధానము చేద్దాము, ఒకే విధమైన సౌకర్యము కలుగచేద్దాము అని వారు ఏమి చేశారంటే తెలంగాణాలో వుండే గస్తీనిశాని 14వ సర్క్యులర్—ఇంతవరకు తెలంగాణాలోవున్న అన్ని సర్క్యులర్స్, ఆంధ్రలోవుండే అన్ని సర్క్యులర్స్, నియమాలు రద్దుచేస్తూ వారు 1406 జి.ఓ. 25 జూలై 1958 న జారీచేశారు. ఒక ఎకరము wet, 5 ఎకరాలు dry బీదవారికి ఇవ్వాలని ఇందులో చూపించబడింది. అంతకుముందు అంటే 1954 లో 2½ ఎకరాలు 5 ఎకరాలుఅని వుంచే ఇందులో వారు తగ్గించారు. ఆంధ్ర

తెలంగాణాల మొత్తము మీద ఒకే విధముగా అమలు కావాలని అన్నారు. 14 వ సర్క్యులర్ ప్రకారం లావుని కమిటీలు పెట్టి, వాటి ద్వారానే భూములు పంచిపెట్టి, ఆ భూములకు ఈ లావుని కమిటీలనుంచి తఖ్తాలు వచ్చినప్పటికి తహశీలులో గాని, కలెక్టరేట్ లో గాని వాటి పరిష్కారమయ్యే వరకు పట్టాలు కాలేదని గౌరవ సభ్యులు అన్నారు. అది యదార్థమైన విషయము. కళా వెంకటరావు గారు ఆంధ్రా తెలంగాణాలలో ఒకే విధానము అవలంబించాలని, అప్పటికి వుండబడే నియమాలన్నీ రద్దుచేయడము వల్ల సర్క్యులర్ 14 రద్దు అయిపోయింది. అది రద్దు అయినందువల్ల కలెక్టర్లు గాని, తహశీలుదార్లు గాని ఈ సర్క్యులర్ ప్రకారము పట్టాచేసే అధికారము లేకుండా పోయింది. నాకు tour సందర్భములో ఈ విషయము తెలిసి నేను అక్కడకు వచ్చిన తరువాత కళా వెంకటరావు గారితో సంప్రదించాను. "మీరు-సహృదయముతో ప్రజలకు సౌకర్యము కలుగ చేయవలెనని చేశారు. కాని హైదరాబాదులో వుండే పరిస్థితులను బట్టి నెం. 14 సర్క్యులర్ ప్రకారం కొన్ని లక్షల మందికి భూములు ఇవ్వబడ్డాయి. వారందరిని తొలగించినట్లయితే కల్లోలము పుడుతుంది. ఇది చాల హానికరమైన ఆర్డరు" అని వారికి చెపితే వారు దానిని గ్రహించి వారు ఇచ్చిన జి.ఓ. 1406 ను ఆపి వేశారు. రెండవ ఆర్డరు వేసేవరకు దీనిని అమలు చేయవద్దని అన్నారు. 14 వ సర్క్యులర్ ప్రకారము అమలు చేయమని ఆర్డరు వేయక ముందే వారు పరమపదించారు. తరువాత రెవిన్యూ మంత్రిగా నేను వచ్చాను. వారు ఏమి పని చేయదలచుకొన్నారో దానిని cancel చేసి 14 వ సర్క్యులర్ ప్రకారముగా ఏ భూములయితే పంచబడినవో వాటిని యథాతథముగా వుంచి పట్టాలు చేయమని ఆ పనిని నేను పూర్తి చేశాను. 14 వ సర్క్యులర్ ప్రకారము ఏ భూములనయితే లావుని కమిటీలు పంచి తఖ్తాలు ప్రభుత్వము వారి దగ్గర ప్రవేశపెట్టారో, అవి తహశీలుదారు దగ్గర వుండనీ కలెక్టరు దగ్గర వుండనీ, దాని ప్రొసీజరు ప్రకారం తఖ్తాలు చేయవలసి వున్నది అని ఆర్డర్లు ఇవ్వబడ్డాయి. జి.వో. 1724 26 ఆగస్టు 1959న ఇవ్వబడింది. దాని ప్రకారం అమలు చేసేటందుకు కలెక్టర్లకు గట్టిగా వ్రాయబడింది. దాని ప్రకారము అనేక గ్రామాలలో పట్టాచేశారు. ఇంకా చేస్తున్నారు. చాలా బాకీ వున్నది. వేల సంఖ్యలో వున్నవి కనుక తొందరలో కారేదు. ఒక సంవత్సరము కూడ కాలేదు. దీనివలన ప్రజలకు ఉపయోగమైనదని మా మిత్రులు గ్రహించవలసి వున్నది. కళా వెంకటరావు గారు eviction చేయవద్దని అన్నారు. రంగారెడ్డి గారు వారందరిని evict చేసి వున్నారని నేరం ఆరోపించారు. వారు ఏమి ఆర్డరు ఇచ్చారో మనవి చేస్తున్నాను. ఏ భూములయితే ఆక్షేపణీయమైన

విగావున్ననో వాటిని విచారణ చేసి reserved list లో చేర్చేవరకు ఎవరిని evict చేయకూడదని కళా వెంకటరావు గారు ఇచ్చిన జి. ఓ. లో వుంది. ఇంత వరకే మా మిత్రులు చదివారు దానిని పూరాగా చదివినట్లయితే ఆక్షేపించే దానికి అవకాశము లేదు. ఈ reserved list సిద్ధమయ్యే వరకు ఈ భూముల నుంచి వారిని తొలగించుట కూడదు. కాని ఇదివరకే ఏ భూములు reserved list లో వున్నవో వాటికి ఇది వర్తించదు అని అన్నారు. ఆ exemption చదవకుండానే మొదటి శబ్దమే చదివి కళా వెంకటరావు గారు evict చేయవద్దని అన్నారు. రంగా రెడ్డి గారు వచ్చి evict చేయమని అన్నారు అని అనడము ఎంతసమంజసమో గౌరవ సభ్యులు ఆలోచించవలె., కళా వెంకటరావుగారు ఏమి అన్నారు. ఇదివరకు reserved list లో ఏ భూములయితే చేరలేదో వాటినుంచి తొలగించవద్దు అని అన్నారు. కాని ఇదివరకు reserved list లో వున్న భూములనుంచి తొలగించ వచ్చును అని అన్నారు. ఈముక్క అప్పుడే చదివితే ఈ విధముగా ఆక్షేపించ డానికి అవకాశము వుండదని మా మిత్రులు గ్రహించవలె.

ఆ రోజుల్లో కొందరు కళా వెంకటరావుగారి వద్దకు వెళ్ళి 'అయ్యా. మీరు ఇట్లా తొలగించవద్దని ఆర్డర్ ఇచ్చినా వారు మమ్మలను తొలగిస్తున్నారు'. అని చెప్పుకొన్నారు. అప్లికేషన్లు ఇచ్చుకొన్నారు. అదీగాక బోర్డువారు 'అన్ని పోరంబోకులనుండి తొలగించ వచ్చునా ? లేక కొన్నింటి నుండే తొలగించాలా? ఆ విషయం స్పష్టంచేస్తే బాగుండేది' అని వ్రాశారు. దానికి వీరు **9954** మెమో మేము రెండో హుకుం ఇచ్చేవరకు ఎవరినీ బేదఖలు చేయవద్దని **11—2—1959** న ఇచ్చారు. దేనినుండీ కూడ ఎవిక్ట్ చేయకపోతే పరిపాలనా వ్యవహారము తలక్రిందులు అవుతుంది. చెరువులకు, పాఠశాలలకు, హాస్పటల్స్‌కు ఇచ్చే భూములన్నిటిని స్వాధీన పరచుకొని సేద్యం చేసుకొంటే వారిని ఎవిక్ట్ చేయవద్దని అంటే ఇక లా అండ్ ఆర్డర్ అనేవే వుండవు. ప్రభుత్వ వ్యవహారమే నడువదు, చాలా నష్టం కలుగుతుంది, అని బోర్డువారు **1309** నిషాన్‌ను **18-3-1959** న మళ్లీ మినిష్టరు గారికి వ్రాశారు. దానికి వారు జవాబు ఇవ్వకముందే పరమపదించారు. తరువాత నేను దానికి సమాధానం ఇచ్చాను. నేను వారికి 'కళా వెంకటరావు గారు ఇచ్చిన ఆర్డరుయొక్క అర్థం చట్టంలో నియమాల నన్నిటిని కాన్సిల్ చేయమని కాదు. చట్టబద్ధంగా తొలగించే వారికి ఇది వర్తించదు. చట్టంలో వున్న నియమాలకు వ్యతిరేకంగా మాత్రం ఎవరినీ తొలగించకూడదు." అని స్పష్టం చేశాను. లిస్ట్‌లో పోరంబోకులుగా నమోదు అయినవాటి గురించి జి.వో. లో స్పష్టంగా చెప్పబడింది, ఇదివరకు ప్రభుత్వ రికార్డులో పోరంబోకులుగా నమోదు అయినవాటికి ఇది వర్తించదని స్పష్టంగా

చెప్పాను. ముందు ఆర్డర్‌లో వున్న ప్రకారం రెండున్నర ఎకరాలు వెట్, అయిదు ఎకరాలు డ్రై అయితే తొలగించకూడదని, అంతకుపైన వుంటే తొలగించాలని వున్నదానిని అమలు చేయాలని స్పష్టం చేయబడి ది. అయితే మిత్రులు కొందరు ఇదివరకు తొలగించినవారికి ఇవ్వకుండా కొత్తవారికి ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏమైనా పొరబాటు వుందేమోనని నేను మరల చూశాను. చూసి మరల ఒక ఆర్డర్ పంపించాము. ఇప్పుడు సేద్యం చేస్తున్న వారిని పూర్తిగా తొలగించి మళ్లా మీరు కొత్తగా పిలచి ఇవ్వమని దానిలో లేదు. ఇదివరకు ఎవరు సేద్యం చేస్తున్నారో—రెండున్నర ఎకరాల తరి, అయిదు ఎకరాల కుష్కీ వరకు— వారిని యధాతథంగా వుంచి అంతకు మించిన భూమినుండి తొలగించాలి. దానికి వ్యతిరేకంగా చేస్తే అది జీ. వో. అభిప్రాయానికి వ్యతిరేకం కనుక అట్లా చేయకూడదు. జీ. వో లో ఉన్న ప్రకారం చేయండి. వారు ఏ భూమి ఇవ్వగలుగుతారో వారివద్ద ఎంత భూమి వుంచుకొనటానికి అర్హత వుంటుందో అంతవరకు భూమిని వారికి వుంచి ఎక్కువ వున్నదానినుండి తొలగించండి." అని మళ్లా నేను ఆర్డర్ పంపించాను.

శ్రీ జె ఆనందరావు :— మంత్రి గారు చెప్పినమాట వాస్తవమే గావచ్చు. కాని అక్కడవున్న గవర్నమెంటు మిషనరీ, అంటే పటేల్ పట్వారీలు గ్రామాలలో మొత్తం ఖారజ్ ఖాతా పోరంబోకుల భూముల మీద ఖబ్జా వున్న వారంతా బేదఖలు కావాలి. అని చాటింపు వేయించారు. దానికి సాక్ష్యం కావాలంటే పటేల్ పట్వారీలు ఏమని సాటింపు వేయించారో అడిగితే తెలుస్తుంది. మంత్రిగారు అలా ఆర్డర్ ఇస్తే ఇచ్చివుండవచ్చును కాని ఆచరణలో జరుగుతున్నది మాత్రం అది కాదు.

శ్రీ కె. వి రంగారెడ్డి :— గౌరవ సభ్యులు ఆ మాటలను ఉపన్యాసం లోనే చెప్పివుంటే నేను చాల సంతోషించి వుండేవాడిని. కాని జి.వో. ను చదివేటప్పుడు కొన్ని శబ్దాలు చదివి కొన్ని చదవక దానిలో ఒక అర్థంవుంటే యింకో అర్థం చెప్పటం మాత్రం మంచిది కాదు. జి.వో. ను చదివి ప్రభుత్వం సదుద్దేశంతో వున్నదా? దురుద్దేశంతో వున్నదా? అనే దానిని తెలుసుకోవాలి. వారు వేరే విధంగా అర్థం చేసుకొని వుండవచ్చు. లేదా లంచం కావాలేయటానికి చేసి వుండవచ్చు. అటువంటి దేమైనా వుంటే సవరించుకోవాలి. అంతేకాని "ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది? ఇది పనికిమాలిన ప్రభుత్వం, ప్రజలే వారికి బుద్ధి చెబుతారు." అని ఏవేవో మాట్లాడారు కనుక ప్రభుత్వం ఏమి చేసిందో అంతవరకే నేను మనవి చేస్తున్నాను.

అదే విధముగ తెలంగాణాకు సంబంధించినంతవరకు **26–8–59** తేదిగల **1724, 1725** నెంబర్లుగల సర్క్యులర్లు జారీచేయబడినవి. అందులో గత హైదరాబాదు ప్రభుత్వమువారు జారీచేసిన **14** వ నెంబరుగల సర్క్యులర్ ప్రకారము ఏ ఏ భూములు అయితే పంచబడినవో ఆ జాబితా ప్రకారము ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడేటంతవరకు భూముల పంపిణీ పరిష్కారము చేయమని చెప్పాము. ఆంధ్రకు సంబంధించినంతవరకు ఏ ఏ భూముల విషయములో pending cases ఉన్నవో అవి మాత్రమే పరిష్కారము చేయమని చెప్పాము. అయితే మొదట్లో ఏ ఏ హక్కులు అయితే ఇవ్వబడినవో అవి మరల ఏ విధముగ తీసుకోబడినవో, వాటిని యథావిధిగా ఉంచారా లేగా? అనేవి చూడాలి. అయితే ఇప్పుడు క్రొత్తగా యిచ్చిన ఆర్డర్లప్రకారము, కమ్యూనిస్టుపార్టీవారు అనుకున్నదానికంటే హెచ్చుగానే అవకాశములు ఇచ్చాము అనేది గుర్తించాలి. అయితే ప్రభుత్వము చెప్పినది ఒక్క విషయము ఉన్నది. ఎవరెవరైతే ప్రభుత్వముయొక్క అనుమతి లేకుండా భూములను ఆక్రమించుకున్నారో, వాటిని ప్రభుత్వము తక్షణమే ఆక్షేపణ చేయకుండా కొంతకాలము ఊరుకున్నట్లైతే, (Interruption) ఉర్దూభాషలో ఇక్కడవారికికూడా బాగా అర్థము అయ్యేటట్లు చెబుతాను. "ترک تسلیم" అంటే. ప్రభుత్వము ఒకవేళ వెంటనే ఆక్షేపించకుండా ఉపేక్షించి ఊరుకున్నవి రెండు పద్ధతులలో ఉన్నవి. మొదటిది వాళ్ళు తీసుకోటానికి ఒప్పుకున్నట్లు అనేది ఒకరకము. రెండవరకము ప్రభుత్వము ఆక్షేపించకుండా కొంతకాలము ఊరుకున్నను, అవి ప్రభుత్వము ఇవ్వటానికి వీలులేక పోవచ్చు. వాళ్లు ప్రభుత్వము అనుమతిలేకుండా ఆక్రమించుకున్నప్పుడు అప్పుడు ప్రభుత్వము ఉద్యోగస్థులు పోయి ఆక్షేపణ చేసినను మరల అదే విధముగ ఆక్రమించుకున్నట్లయితే, వారు మాత్రము వెంటనే తొలగించబడుదురు. కొన్ని చోట్లలో ఆ ప్రకారము ప్రభుత్వము అనుమతిలేకుండా ఆక్రమించుకుని, అందులో బాగా లెవెల్ చేసుకుని, ఒక బావి త్రవ్వుకొని, ఇల్లు కట్టుకుని సేద్యము చేసుకుంటున్నప్పుడు ప్రభుత్వము చూచి ఊరుకున్న కేసులుకూడ ఉన్నవి. అంత మాత్రముచేత ప్రభుత్వము దానిని అంగీకరించినట్లు భావించినట్లు అనుకోకూడదు. కాని అలాంటి కేసులలోకూడా మేము వారికి పట్టాలు ఇవ్వమని ఉత్తరువులు ఇచ్చాము. కాని అనుమతిలేకుండా ఆక్రమించుకొని ప్రభుత్వోద్యోగస్థులు వచ్చి అడ్డగిస్తున్నప్పటికినీ, వారిని పాటించకుండా ఇంకను సేద్యము సాగిస్తూపోతే, వారిని మాత్రము తప్పకుండా తొలగిస్తారని స్పష్టముగ చెప్పాము. అలాంటివారు ఎవరో ఒకటి, రెండు, మూడు అని ఈ విధముగ ఫలానావారు అని లెక్కపెట్టి చెప్పాము. ఇన్ని విధములుగ పేదవారికి అవకాశములు యివ్వడం పేదవారికి

సహాయము చేయటానికనా ? లేక వారికి భూములు ఇవ్వకుండా చేయాలనా ? ఇందులో ప్రభుత్వము ఎంతవరకు పేదవారికి సహాయము చేస్తున్నదో ఆలోచించుకోవచ్చు. 14వ నెంబరు సర్క్యులరు issue చేసిన తరువాత, గాయరాన్‌భూమిగా ఉన్నప్పటికినీ, వారి స్వాధీనములో ఉన్నంతవరకు పట్టాలు ఇస్తామని చెప్పినతరువాత, మన కమ్యూనిస్టుమిత్రులు చేసినది ఏమిటంటే, అన్నింటికి ఖబ్జా పెట్టమని కోరినారు. గయిరాన్ భూముల విషయములో అది తప్పు అయినా సరే, వాటికి అన్నింటికి ఖబ్జా పెట్టమని అన్నారు. మేము ఆ 14 వ సర్క్యులర్ జారీచేసిన తరువాత ఖమ్మంమెట్టుకు వెళ్ళాము. అక్కడకు వెళ్ళేటప్పటికి మాచేతికి సుమారు నాలుగువందలకు పైగా దరఖాస్తులు వచ్చినవి. అందులో వారుకోరినది ఏమిటంటే, "మాస్వాధీనములో గాయరాణ భూమి ఉన్నది. 10-14 సంవత్సరములుగా మేము సాగు చేసుకుంటున్నాము. పది ఎకరములకంటే తక్కువ అనే నెపముతోటి మమ్ములను తొలగించారు. గయిరాణభూమి విషయములో తప్పు ఉన్నప్పటికినీ, 1954 వ సంవత్సరమునకు ముందునుంచి భూములు ఆక్రమించుకొన్న వారిని తొలగించవద్దని ప్రభుత్వము సర్క్యులరును పంపినప్పటికినీ మమ్ములను తొలగిస్తున్నారు. మమ్ములను తొలగించకుండా ఉత్తరువులు ఇవ్వండి" అని కోరుతూ అన్ని దరఖాస్తులు వచ్చినవి. అవి రాగానే వాటిని పరిశీలించి రిపోర్టులు పంపమని తహశ్శీలుదారులకు అప్పటికప్పుడే పంపించాను. ఎందుకంటే, ఆ గ్రామాన్ని చూడటానికి, ప్రతి ఒక్క కేసుకూడ నేను విచారించటానికి నాకు టైము లేదుగనుక నేను వాటిని అన్నింటినీ తహశ్శీలుదారుని విచారించమని ఆర్డరు వేశాను. అయితే శివాయిజమా భూమి ఎప్పటినుంచి ఉన్నది ? ఏ ఏ సంవత్సరమునుంచి ఎంత పన్ను చెల్లిస్తూ వస్తున్నారు ? దానికి పరిష్కారమార్గము ఉన్నదా, లేదా, అనే వివరాలతోసహా ప్రతి దరఖాస్తుపైనకూడ విచారించి వ్రాసి పంపించమన్నాను. ఇందులో ఒక విచిత్రముకూడ జరిగింది. నేను అక్కడికి పోతానని తెలియగానే, అదివరకు స్వాధీనములో ఉన్నా, లేకపోయినా, మరల పోయి ఆక్రమించుకుని, వారి స్వాధీనములో ఎన్నో సంవత్సరాలుగా ఉన్నట్లు. పట్టాలు ఇవ్వమని వ్రాసి పంపించారు. అంతకుముందు ఆ భూములతో ఏలాంటి సంబంధము లేనివారుకూడ సంబంధము ఉన్నట్లుగా వ్రాసి పంపించారు. ఇది అంతా నా విచారణవల్ల తెలిసింది. కమ్యూనిస్టుమిత్రులు పేదవారికి భూములు లభించాలని lawless గా భూములను ఆక్రమించవలెనని, పట్టాలు ఇవ్వమని కోరితే, అలాంటివారికి మాత్రము భూములు ఇచ్చేదిలేదు. ఆ విధముగ ప్రభుత్వాన్ని లొంగదీయవలెనని వారు తలంచినట్లయితే, వారికి ప్రభుత్వము లొంగబోదు. ఆ విధముగా lawless గా భూములు ఆక్రమించుకునే పద్ధతిని ప్రభుత్వము తప్పకుండా ప్రతిఘటిస్తుందని

మాత్రము గుర్తించాలి. అలాంటివారికి ప్రభుత్వము ఏమాత్రముకూడ అవకాశము ఇవ్వదలచుకోలేదు. అవకాశమిస్తే, ప్రభుత్వము నడవదు. ఈ విధమైన పద్ధతి కమ్యూనిస్టుమిత్రులు పేదవారిచేత చేయిస్తే ప్రభుత్వముయొక్క ఆశయము నెరవేరదు. అలాంటివారిని భూములనుంచి తొలగించమనే ఉత్తరువులు ఇచ్చాము. Law and order ను maintain చేయాలి గనుక, lawless గా భూములను ఆక్రమించుకొని legalise చేయించుకోటానికి ప్రయత్నిస్తే, అలాంటిదానికి ప్రభుత్వము బాధ్యతవహించదు అని చెబుతున్నాను. అయితే ఒకవేళ ప్రభుత్వానికి ఇష్టము ఉన్నప్పటికినీ, దైవమునకు ఇష్టములేకపోతే, అదిరాదు కాని, ఒక వేళ వస్తే వారు ఏమిచేస్తారో వారే ఆలోచించుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి చర్యలతో ప్రభుత్వాన్ని తల్లక్రిందులు చేయటానికి ప్రయత్నిస్తే అదిమాత్రము సాగనివ్వము అని చెబుతున్నాను. ఇదివరకు సాగనివ్వలేదు. ఇకముందు సాగనివ్వబోము అని చెప్పటానికి సిద్ధముగనున్నాను.

శ్రీ దొడ్డా నరసయ్య :- ఈ సాధింపులు పేదవారిపైన ఎందుకండి?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఇది పేదప్రజలమీద సాధింపో, లేక కమ్యూనిస్టుపార్టీవారిపైన సాధింపో అది వారే గుర్తించుకోవాలి. నేను చెప్పనక్కరలేదు.

మరొక విషయమునుగురించి పెద్ద ఆక్షేపణ చేశారు. అందులో మాత్రము కమ్యూనిస్టు మెంబర్లను నేను చేరనివ్వలేదన్నమాట నిజమే. వారిని కమిటీలలో చేరనివ్వవద్దు అని నేనే ఆర్డరు చేశాను. దానికి సరైన కారణములు ఉన్నవి. ఆ కారణములు ఎసెంబ్లీలో నేను వివరించి చెప్పాను. ఇప్పుడుకూడ చెప్పగలను. గత హైదరాబాదు ప్రభుత్వము ఉన్నప్పుడు కమ్యూనిస్టుమిత్రులు ఏమి చేశారో. ఆంధ్రనుంచి వచ్చిన కమ్యూనిస్టు మిత్రులకు తెలియకపోవచ్చు. ఆ కారణములు మరొకసారి చెబుతున్నాను. అప్పుడు కమ్యూనిస్టుమిత్రులు చేసింది ఏమిటంటే. జిల్లాలనుంచి వేలకొలది, వందలకొలది మనుష్యులను పోగుజేసుకుని వచ్చి నా యింటిమీదకు వచ్చారు. వాళ్ళను సుమారు మూడు, నాలుగు జిల్లాలనుంచి పిలిపించి రప్పించారు. మరొకసారి మొత్తము రాష్ట్రమునుంచి పిలుచుకుని వచ్చారు. రాష్ట్రములో గాయరాను అనేది లేకుండా చేయాలని, ఉన్న భూమినంతయు మాకే ఇవ్వాలని అర్థించారు. అప్పట్లో కమ్యూనిస్టుపార్టీవారికి బలము తగ్గిపోతుందేమో నని భయపడి ఆ విధముగ ప్రజలను నా ఇంటిమీదికి రెచ్చగొట్టారు. ఇంతయు చేసినను, el ctions లో వారి మాట వారికే అప్పజెప్పారు. ఉన్న వాస్తవము వారికి తెలిసిపోయింది. Elections ముందు ప్రజలకు అరచేతిలో

వైకుంఠము చూపించినట్లుగా మాటలు వాళ్ళతో చెప్పారు. భూములు అందరికీ ఇప్పిస్తామని అన్నారు. అలాంటిదానికి అరికట్టటానికి అన్ని జిల్లాలలోను ఎన్నికలు ఆపు జేయవలసి వచ్చింది. భూముల పంపిణీ విషయములో ప్రభుత్వము అవలంభించదలచుకున్న విధానమును fail చేయటానికి ప్రయత్నించారు. ప్రభుత్వము policy ని fail చేయటానికి గాయరానును అంతయు మాకే ఇవ్వమనికోరారు. భూస్వాముల వద్దనున్న భూములను అన్నింటినీ గుంజుకుని ఇవ్వమన్నారు. వారికి ఇచ్చిన పట్టాలు cancel చేసి ఇవ్వమని అన్నారు. చట్టబద్ధముగ చేయవలసినదానిని చట్టవిరుద్ధముగ చేయమన్నారు. ఆ విధముగ చేస్తే ప్రభుత్వము నడువదు అని స్పష్టముగ చెప్పాము. Land policy కి వ్యతిరేకముగ కమ్యూనిస్టు సోదరులు నడుస్తున్నారు కనుకనే, లావుణీ కమిటీలలో ఒక్క కమ్యూనిస్టు మెంబరునుకూడ చేరనివ్వలేదు, ఇప్పుడుకూడ అదే మాదిరిగ ఉండరని నేను ఆశిస్తున్నాను. వ్యక్తులను గురించి మాకు శతృత్వము అక్కరలేదు. ప్రభుత్వముయొక్క policy కి వ్యతిరేకముగ ఉంటే, దానిని మేము సహించజాలము.

శ్రీ దొడ్డా నరసయ్య : ఈ పద్ధతి ప్రజాస్వామ్యపద్ధతా ? లేక నిరంకుశ పద్ధతా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఇది ప్రజాస్వామ్యపద్ధతేనని చెబుతున్నాను. ప్రజాస్వామ్యములో బంగారు కత్తితో మెడలు కోసుకోమని ఎక్కడను చెప్పియుండలేదు. అది బంగారుకత్తి అయినను, హానికరమని తెలిస్తే, దానిని ఉంచబోము. దానిని పెట్టవలసిన చోటులోనే పెట్టాలి గనుక, దానిని అరలోనే పెట్టే ప్రయత్నము జరుగుతుంది. కాబట్టి కమ్యూనిస్టు మిత్రులు ఎంత ఘననాయకులు అయినప్పటికినీ, వారివల్ల జరిగేది ఏమిటో ప్రభుత్వము తెలుసుకోగలిగినది. ఎట్టి అవ్యక్తపు పని ఈ ప్రభుత్వము ఎన్నడును చేయదుఅని నమ్మండి.

మరొక విషయము. నాయకులు కొందరు ఈ భూములు పంపిణీ విషయమును గురించి కమిటీలు ఉండాలి, అది చేయాలి, ఇది చేయాలి అని ప్రచారము చేస్తున్నారు. ఉద్యోగస్తులు ఏమీ చేయడములేదు అని అన్నారు. వారు చదువురాని వారు అని అన్నారు. వారు బాగా ఆలోచించలేరని అన్నారు. ఇది వినగానే నాకు ఒక ఉర్దూమాట జ్ఞాపకము వచ్చినది. అది ఏమిటంటే,

"ہرچہ بر خود نپسندی بہ دیگراں مپسند"

దీనికి అర్థము ఏమిటంటే, "తాను చేయలేకపోతే, ఇతరులుకూడ చేయలేరని ఆశించడము తప్పు" అని. నేను వారు చెప్పినట్లుగా ఇతరులనెవరిని పెట్టకుండా

ప్రతి గ్రామపు హల్కాకు ముగ్గురు ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలను M.L.A. లను, వాళ్లను, వీళ్లను పెట్టి భూములను పంచమని ఆరు నెలలు time యిస్తే ఆ ఆరు నెల్లలో రూపాయిలో ఒక అణా భాగమైన ఆ కార్యక్రమం చేయలేదు. ఒకవైపునేమో నాపైన వొత్తిడి వస్తున్నది. రంగారెడ్డిగారేమో తన గౌరవాన్ని పెంచుకొనుటకు ఈ విధంగా కమిటీలు వేస్తున్నాడు, గ్రూపులలో పోతున్నాడనే ఒక వొత్తిడి, ఒకనింద వస్తున్నది. కాని నేను దానిని లెక్కపెట్టకుండా మరొక ఆరు నెలల time వారికి ఇచ్చాను. అప్పటికికూడ వారేమి చేయలేదు. మరొక ఆరు మాసాలు ఇవ్వబడింది. అప్పటికి కూడా ఏమిచేయలేదు. ఈ విధంగా మూడుమార్లు ఆరు నెలలు.ఆరు నెలలు. time ఇచ్చిన ఏమి జరగకపోతే అప్పుడు నేను వొత్తిడిని భరించలేక పోయాను.ఇది నేను స్వార్థం కొరకు చేయడంలేదు.,కేవలం ప్రజల ఉపయోగం కొరకే చేస్తున్నాను. కనుక ఆవిధంగా మూడు తూర్లు ఆరు నెలలు ప్రకారం time ఇచ్చినప్పటికినీ ఏమి జరగక పోవడం వలన ఒక ప్రక్క వొత్తిడి ఎక్కువ అవుతున్నందువలన, ఆ కమిటీలకు సమాప్తంచెప్పి ఆ కమిటీ నియమాల ప్రకారంగా ఆ మిగిలిన పనిని ప్రభుత్వద్యోగులు పూర్తి చేయవలసిందని వారికి అది స్వాధీనం చేసినాను. ఆ విధంగా గౌరవ సభ్యులున్న కమిటీకి మూడు ఆరు నెలలు time ఇచ్చినప్పటికినీ చేయలేకుండినప్పుడు, ఉద్యోగస్థులు ఈ పనిని చేయడం లేదని అనడానికి వారికి ఏమి హక్కు ఉన్నదని అడుగుతున్నాను. నాకు చాల ఆశ్చర్యం కలుగుతుంది. జీతము లేనివారికి అంత గౌరవం వస్తుంది. వారు భగవంతుని పుత్రులై పోతారు. జీతము తీసుకొన్నవారు రాక్షసులై పోతారా! ఇంకా జీతము పుచ్చుకొనే వారితో అయితే చెవులుపట్టి పనిచేయించవచ్చు. పని చేయకపోతే, promotion ఇవ్వరేమో. grade తగ్గిస్తారేమో అనే భయం వారికి ఉంటుంది. Dismiss చేస్తారేమోననే భయం వారికి ఉంటుంది. వారు చేయకపోతే, అటువంటి పద్ధతులను అవలంబించి వారిని శిక్షించవచ్చు. కనుక ప్రభుత్వోద్యోగులకు ఆ భయమున్నది గాని గౌరవ సభ్యులకు ఆ భయంలేదు. వారికి మూడు ఆరు నెలలు time ఇచ్చినప్పటికినీ చేయకపోతే, వారిని ఏమి చేయగలిగాము ? ఏమిలేదు. వారిని నెత్తిమీద పెట్టుకొని పూజించడం తప్ప ఏమీ చేయలేము. కనుక ఈ విషయం గురించి ఇంకా ఇతర మంత్రులతో ఆలోచించి, ప్రభుత్వేతర సభ్యుల కమిటీద్వారా అయితే ఒక సంవత్సరంలో కూడా చేయలేము, కనుక డబ్బు ఖర్చు అయినప్పటికినీ, ఇంకా ఉద్యోగులను హెచ్చించి వారి ద్వారా చేయించినట్లయితే పని జరుగుతుంది. వారు చేయకపోతే, వారి చెవులు పట్టివారితో చేయించే అవకాశం ఉంటుంది అనే ఉద్దేశంతో ఇప్పుడు ప్రభుత్వ అధికారులకే ఈ కార్యకలాపాలను వప్పగించి ఉద్యోగులను హెచ్చించి

వారి ద్వారా చేయించినట్లయితే పనిజరుగుతుంది. వారు చేయకపోతే వారి చెవులుపట్టి వారితో చేయించే అవకాశం ఉంటుంది అనే ఉద్దేశంతో ఇప్పుడు ప్రభుత్వ అధికారులకే ఈ కార్యకలాపాలను వప్పగించి ఉద్యోగులను హెచ్చించినాము. రాజగోపాలనాయుడుగారు చాలా మంచి సలహాలు చెప్పారు. ప్రభుత్వం అయితే భూమి పంచేదానికి సిద్ధంగా ఉన్నదిగాని, అప survey చేయవలెనంటె కనీసం రెండు సంవత్సరములు పడుతుందని అన్నారు అది నిజమే. అంతకాలము కావాలి. కాని మేము ఏమి చేస్తున్నామంటె ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే అక్కడ ప్రతి హాల్కాకు సర్వే వచ్చిన గిర్దావర్‌ను పెట్టినాము మీరు సరాసరి అందాజుగా survey చేసి భూమి ఇవ్వవలసిందిగా వారికి చెప్పాము. సరియైన survey అయ్యేవరకు ఈ విధముగా కొంచెము హెచ్చు తక్కువగా ఉంటుంది. సరియైన survey అయిన తరువాత దానిని సవరించుకోవచ్చును. సరియైన సర్వే ఇప్పుడే చేస్తే వారు చెప్పినట్లు కాలహరణం అవుతుంది కనుక ఆవిధంగా కాకుండా ఈవిధంగా ఏర్పాటు చేసినాము. అందువల్ల రెండు సంవత్సరముల కాలమువరకు ఏమీ జరగదు అనే భయమేమీ లేదని మనవి చేస్తున్నాను. ఇంకొకటి కూడా అన్నారు పోరంబోకుల స్థితి మారిపోయింది, ఏవిధముగా ఇస్తారని అన్నారు. పోరంబోకులు ఇవ్వకూడదని ఉన్నప్పుడు వాటి స్థితి మారినా, దానిని కాగితములో పోరంబోకు ఉన్నదని ఇస్తారా అన్నారు. పోరంబోకులు ఇవ్వకుంటే ఎట్లా అన్నారు. అది నిజమే ఆ విషయం ఇప్పుడే కాదు. ఆ విషయం గురించి 8 మాసాల క్రిందనే, నేను రివిన్యూకు వస్తూనే ఒక ఆర్డరు కలెక్టర్లకు పంపినాను. ఎప్పుడో పోరంబోకు కాలమప్పుడు record లో ఈ విధంగానే వ్రాసి ఉన్నది. చెరువులో నీళ్లు పారుతూ ఉంటే ఒక కాలవ రావడం వల్ల చెరువు నిరుపయోగం అయింది. చెరువు అవసరం లేదన్నారు. ఆ విధంగా అది నదీ పోరంబోకు అయినది. అటునుంచి వచ్చే నది ఇటుపోయింది. ఈవిధంగా మారిన పరిస్థితులవల్ల— పోరంబోకు మారిన పరిస్థితులవల్ల—పోరంబోకు ముందు ఉన్నది లేకపోతే, ఇప్పుడు కొత్తగా రావచ్చు. కాబట్టి 8 మాసాల క్రితమే ఒక order ఇచ్చాము. ఏ పోరంబోకులు అవసరంలేదో సేద్యంకొరకు అదంతా రిజిష్టరులో తీసివేయాలని, తీసివేసిన తరువాత భూములు పంచేటప్పుడు అవి కూడ పంచవలెనని order ఇచ్చాము. మళ్లీ ఈమధ్యన ఈ భూములు పంచవలెనని ఎప్పుడైతే మేము దానికి నియమాలుచేసి కొత్త ఉద్యోగులను నియమించినామో, మళ్లీ అప్పుడు ఒక order ఇచ్చాము. ఇప్పటి పరిస్థితులలో ఇదివరకు ఇచ్చిన order ప్రకారం, ఇదివరకు ఎంతవరకు తీర్మానించింది, ఎంత వరకు తీర్మానించలేదో అది చూచి తీర్మానించకుండా ఉన్నటువంటిది సాధ్యమై

నంత త్వరలో నిర్ణయించవలసిందని, ఒక సంవత్సరంలోపల భూములు పంచవలసి యున్నది గనుక అది పరిష్కారం చేయనట్లయితే, అది పంచడానికి అడ్డము వస్తుం దని మళ్లీ కూడా వ్రాశాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఒక clarification కావాలి. ఇప్పుడు గ్రామకరణాలుగా, పట్వారీలుగా, ఉన్నటువంటివారు ముందు తాటితోపు పోరంబోకు క్రింద పెట్టి ఉంటారు అనుకోండి. ఇప్పుడు మారిన పరిస్థితులలో దానిని గురించి ఎవరికి appeal చేసుకోవాలి? ఎవరిది అంతిమ నిర్ణయం ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : పోలీసు చర్య తరువాత, మా తెలంగాణాలో ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాలనుంచి ఉద్యోగస్థులు వచ్చినారు. తెలంగాణా అంతటిలోను ఆంధ్ర రాష్ట్రంనుంచి వచ్చి ఉండిరి. మరాట్వాడా నుంచి మహారాష్ట్రులు వచ్చి ఉండిరి. కర్నాటక ప్రాంతమునుంచి కర్నాటకులు వచ్చి ఉండిరి. తెలంగాణాకు స్వతంత్రం లభించిన తర్వాత 15. 20 దినాలకు సర్దారు పటేలుగారు వచ్చి ఉండిరి. వారు వచ్చి, స్వతంత్రం వచ్చిన తరువాత ఎట్లా ఉన్నాయి పరిస్థితులు అని తెలుసుకోడానికి బొలారంకు వచ్చిన 5. 6 వందల కాంగ్రెసు కార్యకర్తలను అడిగినారు. మీకు కష్టంగా ఉన్నదా, సుఖంగా ఉన్నదా అని అడిగితే అప్పుడు ఆ అయిదువందల మంది ఈ విధముగా చెప్పినారు. మహారాష్ట్ర ఉద్యోగస్థులనుంచి మాకేమీ కష్టం లేదు, కర్నాటకులనుంచి మాకేమీ తొందరలేదు. ఆంధ్రనుంచి వచ్చినవాళ్ళు మాత్రం మమ్ములను దోచుకొంటున్నా రని వాళ్ళవల్ల మాకేమీ ఉపయోగంలేదని, వాళ్ళ బాధకు మేము తాళలేకుండా ఉన్నామని వారు చెప్పారు. అది విన్న తరువాత ఆంధ్ర ఉద్యోగస్థులు ఏవిధంగా బాధిస్తున్నారు ఏమిటి అని అడిగినారు. వారు లంచాలు తీసుకొంటున్నారని చెప్పి నారు. దానికి వారు ఒకటే జవాబు ఇచ్చినారు. Watchmen అచ్చానై, మీరు కాంగ్రెస్ అయిన వాళ్ళు, watchmen గా, మరి యజమానులుగా ఉన్నవారు మినిస్టర్లు సరిగా పని చేయడంలేదు, అందుకొరకు మీరు ఈవిధంగా చెప్పుకొంటు న్నారు, మీరు ఎప్పుడూ ప్రభుత్వానికి యజమానులు. మినిస్టర్లు అందరు మీకు లోబడి ఉన్నవాళ్లు. మీముందర వాళ్ళు ధైర్యంతో లంచాలు తింటున్నారంటె నేను అంగీకరించలేను. అది మీ పొరబాటే అన్నారు......

శ్రీ పి. రాజగోపాలనాయుడు : నేను లంచాలు గురించి చెప్పలేదు. ఇప్పుడు ఒక పోరంబోకు ఉన్నది, భూమి ఉన్నది. దానిస్థితి మారిపోయింది. కర ణాలు పట్వారీలు అది వ్రాయలేదనుకొంటె. వారు లంచాలు తినకపోయినా

ప్రాయ లేదనుకొంటాము. అలాంటప్పుడు, ఎవరికి application పెట్టుకోవాలి; ఎవరిది అంతిమ నిర్ణయం అని అడుగుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి: లంచము తినకుండ తన కర్తవ్యము నెరవేర్చుటలేదన్న మాట. వారి కర్తవ్యము ఎందుకు నెరవేర్చుట లేదంటే వాచ్‌మన్ అచ్చా నహీ హై. వాచ్‌మన్ సరిగా ఉంటే ఆ ఉద్యోగి తన కర్తవ్యమును సరిగా నెరవేర్చలేకుండ ఉండేటందుకు గుండెలువుంటవా? కాంగ్రెసు కార్యకర్తలు సక్రమంగా పనిచేసేవారుంటే కలెక్టరు మొదలు అందరు ఉద్యోగులు ఆయనకు భయపడతారు, వణుకుతారు. ఇదిసర్వసామాన్యమైన విషయం. నీతిగా పనిచేసే యమ్.యల్.ఏ అంటే, కాంగ్రెసు కార్యకర్తలు అంటే, మినిస్టరువద్దకు పోయి ముక్కుపట్టి—యీపని ఎందుకు సరిగా చేయలేదు—అనిఅడిగే అవకాశం ఉన్నప్పుడు, క్రింది ఉద్యోగులు అవకతవకలు చేసేందుకు ధైర్యం ఉంటుందా? న్యాయమైన విషయాలు మంత్రులకు పోయి చెప్పితే, తప్పువుంటేమంత్రులు గట్టిచర్య తీసుకొంటారని క్రింది ఉద్యోగులకు తెలిసిన తరువాత క్రింది ఉద్యోగులు అక్రమాలు చేయుటకు ధైర్యం చాలదు అని మనవి చేస్తున్నాను. అందువల్ల సర్దారు పటేల్ చెప్పిన మాట నిజం. వాచ్‌మన్ బాగుంటే ఎవరూ లంచము తినలేరు. ఎవరి పనులు వారు భయభీతులతో చేస్తారు.

చాలకాలంనుంచి భూమిని ఆక్రమించుకొని చెరువులు, కుంటలు, బావులు బాగుచేసుకొని సాగుచేసుకొంటున్న వారిని గురించి చెప్పారు. మేము యిచ్చిన జి. ఒ. లో స్పష్టంగా చెప్పాము. ఆ భూమిని తన జీవనాధారంకొరకు చేసుకొంటున్నానని రుజువు చేసినట్లయితే అతనికి పట్టా చేయాలని అన్నారు. ఇంగ్లీషులో ఏమంటారోగాని ఉర్దూలో—"మానే తక్రీర్ ముకాలిఫ్"—అంటారు. అంటే ఒకరు ఒక పని చేస్తుంటే ఉపేక్షించి ఊరుకొని, ఆపని ఆయన చేసే అధికారం ఉన్నది అనే అభిప్రాయానికి ఆయనకు అవకాశం కలిగించినట్లయితే, ఏ అభిప్రాయమైతే ఆయనలో కలిగించారో దానికి వ్యతిరేకముగా చేయుటకు అధికారము లేదనే సూత్రంపైన, ఎవరైనా ఒకరు భూమిని, బావులు, కాలవలు త్రవ్వి అభివృద్ధి చేస్తే ఆయనకు పట్టా యివ్వాలన్నారు.

అడవిప్రాంతాలలో చెట్లులేని భూములు సేద్యానికి యివ్వాలంటున్నారు. అది పొరపాటు. అక్కడ చెట్టు లేకుండ ఉన్నంత మాత్రాన, సేద్యానికి యిచ్చుటకు వీలులేదు. దేనికీ పనికిరాని భూమి అడవులకు పనికి వస్తుంది. ఏ భూమిలోనూ రాని ఆదాయం అడవులలో వస్తుంది. ఆ విషయం బహుశా అందరికీ తెలియదు,

ఇప్పుడు బీదర్‌లో వేల ఎకరాలు మొరం భూమి ఉన్నది. గడ్డికూడ మొలిచేది కాదు. కాని హైదరాబాదు ప్రభుత్వ కాలంనుంచి ఎఫారెస్టేషన్ చేస్తే మనిషి పొడుగున గడ్డి పెరుగుతోంది. చెట్లు పెడితే మంచిగా పెరిగినవి. అమెరికానుంచి, ఇంగ్లండ్ నుంచి, జపాన్, జర్మనీలనుంచి ప్రతినిధులువచ్చి చూచి చాల మెచ్చుకొన్నారు. అప్పుడు నేను అటవీశాఖకు మంత్రిగా ఉన్న కాలములో వారు వచ్చి చూచి యింత వృథా భూములు చాల మంచిగా మార్చారని, మంచి పని చేశారని వ్రాసిపోయారు. అందువల్ల దేనికీ పనికిరాని భూమి అడవులకు పనికివస్తుంది. అడవుల పెంపకమునకు కేంద్ర ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు రాష్ట్రాలకు యిస్తోంది. మూడవవంతు భూమి అడవులకు కావలెననే సిద్ధాంతం ఉన్నది. బీదర్‌లో ఎకరం రు. 200, 300 400 లకు కొని afforestation చేశాము. ఇంకా చెట్లు లేనిచోట్ల చెట్లువేసి అడవులు పెంచే ప్రయత్నం చేయబడుతోంది. అడవుల మీద ఎకరానికి సంవత్సరానికి రు 30/–లు ఆదాయం వస్తుంది. 40 ఏండ్లకు ఒక్కసారి కొట్టితే సంవత్సరానికి ఎకరానికి రు 30/–లు ఆదాయం వస్తుంది. ఇంత ఆదాయం తర్రీ, ఖుష్కీమీదకూడ రాదు. అడవులు నేషనల్ వెల్త్ (na.ional wealth). అటువంటి భూములు సేద్యం చేయుటకు యివ్వడం సమంజసంకాదు. ఏ ప్రభుత్వం అంగీకరించదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఫారెస్టు డిపార్టుమెంటువారు ఒక జిల్లాలో కమిటీని వేశారు. వారు పరిశీలించి కొన్ని ప్రాంతాలు అడవులకు రిజర్వుచేయాలని, కొన్ని ప్రాంతాలు డిస్ రిజర్వుచేయాలని రికమెండ్ చేసి ఉన్నారు. ఆ ప్రకారం మిగతా జిల్లాలలోకూడ కమిటీలను వేసి అడవులకు రిజర్వు చేయవలసిన ప్రాంతం, రిజర్వు చేయనక్కరలేని ప్రాంతం నిర్ణయిస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :– ఇప్పుడు ఉన్న నియమాలప్రకారం ఫారెస్టు భూమి సేద్యంకొరకు యివ్వాలంటే రెవిన్యూనుంచి ఫారెస్టు డిపార్టుమెంట్ మంత్రిగారికి వ్రాస్తాము. అడవులకు యోగ్యంకాని భూమి ఉంటే రెవిన్యూ డిపార్టుమెంటుకు స్వాధీనం చేయాలని వ్రాస్తాము. ఎవరైనా అప్లికేషన్ యిస్తే అది వారికి పంపుతాము. అది వారు విచారించి సేద్యానికి యివ్వవచ్చునని వ్రాసే అటువంటి భూములను యిస్తున్నాము. నేను అటవీశాఖలో ఉన్నప్పుడు 200 ఎకరాలు యిచ్చాను, ఒకచోట 1200 ఒకచోట 300 ఎకరాలు యిచ్చాము. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత తిమ్మారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడుకూడ రెవిన్యూ డిపార్టుమెంటుకు కొంత భూమి స్వాధీనం చేశారు. దానిని పట్టామీద యిచ్చాము. ఇప్పుడుకూడ అటువంటి అప్లికేషన్సువస్తే అటవీశాఖ మంత్రిగారికి

పంపుతున్నాము. ఆ భూమి ఫారెస్టువారికి అక్కరలేదని చెబితే పట్టాయిస్తున్నాము. కాని గౌరవసభ్యులు అడిగినట్లు చెట్లులేని భూములుదీసి సేద్యానికి యిచ్చుటకు వీలుండదు, చెట్లు పెరగడానికి ఉపయోగపడని భూమి సేద్యంచేయడానికికూడ ఉపయోగపడదు. అందువల్ల చెట్లులేని భూములు యివ్వడం న్యాయంకాదు.

భూమి పంపకమునకు సిబ్బంది (staff) చాలినంత లేదన్నారు. రెండువేల ఎకరాల ఖుష్కీ ఎక్కువ ఉంటే, లేక ఒక వెయ్యి ఎకరాలు తరి ఎక్కువ ఉంటే అక్కడ నాయిబ్ తాసిల్దారు, నలుగురు గుమాస్తాలు, ప్రత్యేకంగా గిర్దావరును యిచ్చాము. తక్కువ ఉన్నచోట్ల తక్కువ యిచ్చాము. 500 ఎకరాలు ఎక్కువ ఉంటే ఒక విధంగా యిచ్చాము; 250 ఎకరాలకు తక్కువ ఉంటే యివ్వలేదు. సర్వే చేసేందుకు గిర్దావరును మాత్రం యిచ్చాము. ఈ పని ఒక సంవత్సరంలో పూర్తిచేసేందుకు ఎంతమంది సిబ్బంది కావాలో వారు కోరినప్రకారం యిచ్చాము. మా అభిప్రాయంలోకూడ యీ staff సరిపోయారని భావిస్తున్నాము. వీరు సరిపోరంటే యింకా ఎక్కువ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. టెంపరరీ ఉద్యోగులను యిస్తే వారికి interest ఉండదు, పర్మనెంట్ ఉద్యోగులను పెట్ట మన్నారు. అది ఆలోచిస్తాము. పర్మనెంటుగా ఉన్నవారిని అక్కడకు పంపి, టెంపరరీవారిని యింకొకచోటుకు పంపడానికి ప్రభుత్వానికి అభ్యంతరంలేదు. పంప కానికి భూమి 40 లక్షల ఎకరాలు ఉన్నదని అన్నారు. నాకు తెలిసినంతవరకు ఒక లక్ష ఎకరాలుకూడ ఆంధ్రలో దొరకదని అనుకొంటున్నాను. కలెక్టర్సు కాన్ఫ రెన్సుకు వచ్చినప్పుడు అడిగాను. ఒక లక్ష ఎకరాలకు లోపుననే ఉంటుందిగాని మించదు అన్నారు. అంకెలు తెప్పించాను. తహశీల్‌దార్స్‌కు ఆర్డర్ పంపించినాము. సేద్యం చేయుటకు ఇచ్చేందుకు ఏ ఏ గ్రామంలో ఎంతభూమి ఉన్నదో ఆ స్టేట్ మెంట్ మొదట పంపవలెను అని తహశీల్‌దార్స్‌కు ఆర్డరు ఇచ్చాము. తర్వాత వారం వారం ఆ భూమిలో ఎంత పంచిపెట్టబడిందో, ఆ వివరాలు ప్రతి పదిహేను రోజులకు నూటిగా ఒక కాపీ సెక్రటరీకి, రెండవకాపీ కలెక్టర్‌కు పంపాలని తహ శీల్‌దారుకు వ్రాశాము. కాబట్టి ఆ భూమి ఇచ్చుటకు సాధ్యమైనంత ప్రయత్నము చేస్తున్నాము. ఏమైనా భగవత్‌ప్రేరణవల్ల విఘ్నాలువచ్చి ఎక్కడైనా ఆలస్యం అయితే అవవచ్చునుగాని, కాని మానవప్రయత్నంలోమాత్రం ఏమి లోపం చేయ టం లేదని మనవిచేస్తున్నాను. ఇంకా గౌరవసభ్యులు ఏమైనా మంచి సూచనలు ఇస్తే, వాటిని అంగీకరించటానికికూడ సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను "బీద వాళ్ళకు భూములు ఇవ్వటమేకాదు; ఆ భూమి సాగుచేసుకొనుటకు అవసరమైన ఆర్థిక సహాయంకూడ చేయాలి" అని కొందరు గౌరవసభ్యులు అన్నారు. ప్రభు త్వానికి ఉన్న ఆర్థికస్తోమతనుబట్టి, ఆ విధంగా సహాయంచేసే వీలు ఉంటే, తప్ప

కుండా సహాయము చేస్తాము. ప్రభుత్వం అన్ని సొసైటీలకు చాలా ధనం అప్పు ఇస్తున్నది. పట్టాలు కలిగినటువంటి వ్యక్తులకుకూడ ప్రభుత్వం అప్పులు ఇస్తున్నది. ఎవరికైనా అప్పులు దొరకటం లేదంటే, కేవలం వారికి పట్టాలు కానందువల్లనే అప్పులు దొరకటంలేదు. వారి పేరున పట్టాలు కాగానే వారికి కూడ అప్పు దొరుకుతుంది. ఇప్పుడు ఉన్న నియమాల ప్రకారం పట్టా కానివారికి అప్పులు ఇవ్వటానికి వీలులేదు. రక్షిత కౌలుదార్లకు, పట్టాలు కలిగిన వారికిమాత్రమే ప్రస్తుతం ఉన్న నియమాల ప్రకారం అప్పులు దొరికే అవకాశం ఉన్నది. రక్షిత కౌలుదార్లు కాని వారికి పట్టా లేనివాళ్లకు అప్పులు దొరకవు. "భూమినుండి చాలామంది ఎవిక్ట్ అవుతున్నారు; కళా వెంకటరావుగారు ఎవిక్ట్‌చేయవద్దని అంటే, రంగారెడ్డిగారు ఎవిక్ట్‌చేయమంటున్నారు" అని కొందరు సభ్యులు చెప్పారు. ఎవరికాలంలో ఏరకమైన జి.ఒలు ఉన్నవో, వాటినిగురించి నేను స్పష్టంగా చెప్పాను ఇప్పుడు వాటినిగురించి వేరే మనవిచేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఒక అంగుళం భూమికూడ ఎవరికి పంచలేదని కొందరు గౌరవసభ్యులు అన్నారు. అది యదార్థంకాదు. తెలంగాణాలో సుమారు నాలుగులక్షల ఎకరాలు, ఆంధ్రలో 4 లక్షల ఎకరాలు, పంచారు. ఈస్ట్ ఇండియాకంపెనీవారి కాలంనుండి గవర్నమెంట్ వారు పంచిన భూములన్నీ తమలెక్కల్లో చూపిస్తున్నారని అన్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత, కర్నూలులో రిజల్యూషన్ పాస్‌చేసిన తర్వాత, ఆంధ్రలో 3 లక్షల 42 వేల, 110 ఎకరాలు, తెలంగాణాలో 3 లక్షల 96 వేల 963 ఎకరాలు పంచాము. ఒక్క అంగుళంకూడ పంచలేదని అనటం సరైనదికాదు వెలుతురు కనబడకుండా అద్దాలు పెట్టుకొని చూస్తూ, వెలుతురు కనబడలేదంటే అది ఎవరి దోషమో ఆలోచించాలి. ఒక పక్షికి పగలు రాత్రివలె, రాత్రిపగలువలె ఉంటుంది. ఆ పక్షి పగలు పగలుకాదంటే ఆ దోషం ఎవరిది? అట్లాగే ప్రభుత్వం ఒక అంగుళం భూమి కూడ పంచిపెట్టలేదంటే ఎట్లా? ప్రభుత్వం భూమి పంచిపెట్టింది. పంచిపెట్టినట్లు రికార్డు ఉన్నది. భూములు తీసుకొన్నవారు ఆ భూములు అనుభవిస్తున్నారు. ఒక్క అంగళం భూమికూడ మిగల్చకుండా పంచిపెట్టాలని అంటున్నారు. ప్రతిపక్షసభ్యులేకాకుండ - ప్రభుత్వపక్షానికి చెందిన ఒక గౌరవసభ్యులుకూడ అన్నారు. చదువుకొనే పిల్లలు ఆడుకొనే ఆటస్థలాలు పంచిపెట్టమని వారి ఉద్దేశమా? లేక హాస్పిటల్స్‌కు చెందిన భూములు ఇవ్వమని వారి ఉద్దేశమా? ప్రభుత్వం రాష్ట్రానికి నష్టం కలిగించే పనులు చేయదని స్పష్టంగా మనవిచేస్తున్నాను. చెరువుప్రక్కన ఉన్న భూములను పోరంబోకు భూములుగా వ్రాస్తున్నారు; వాటిని ఇవ్వటంలేదని అంటున్నారు. చెరువుక్రింద రెండురకాల భూములు ఉంటాయి. టాంక్ బెడ్ అని, ఫోర్‌షోర్ అని రెండురకాలుగా భూమి

ఉంటుంది. చెరువులోకి నీరు వచ్చే ప్రాంతం, చెరువుప్రక్కన ఉండే ప్రాంతం ఫోర్‌షోర్ అంటారు. ఆ స్థలాన్ని దున్నినట్లయితే, నీళ్లతోపాటు ఆ దున్నిన మన్ను కూడ వచ్చి చెరువులో పడుతుంది. ఏ స్థలాన్ని దున్నినట్లయితే, నీళ్లతోపాటు ఆ దున్నిన మన్నుకూడ వచ్చి చెరువులో పడుతుందో ఆ స్థలాన్ని ఫోర్‌షోర్ అంటారు. ఏ భాగంలో అయితే వర్షాకాలంలో నీరునిలుస్తుందో దానిని టాంక్ బెడ్ (షికమ్‌తాలాబ్) అంటారు. టాంక్ బెడ్‌గాని ఫోర్‌షోర్‌గాని ఇవ్వకూడదని అన్నాము. ఆలా ఎందుకు ఇవ్వవద్దని అన్నామంటే—ఆ భూమి దున్నినట్లయితే 100 ఏండ్లు ఉండే చెరువు, 5 ఏండ్లలోనే భూమితెవెల్‌కు అయిపోతుంది. కొన్ని వేల ఎకరాలకు నీరు సప్లయిచేయుటకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన చెరువు ప్రక్కన ఉన్న భూమిని (టాంక్ బెడ్‌ను, ఫోర్‌షోర్‌ను) సేద్యంచేసుకొనుటకొరకు ఇస్తే ఆ చెరువును పూర్తిగా నాశనం చేసినట్లు అవుతుంది. ఒక్కొక్కపైసా కూడ బెట్టి, లక్షలరూపాయల రత్నాలుకొని రాళ్లలోపెట్టి పగులకొట్టినట్లు అవుతుంది. ఇది బుద్ధిమంతులు చేయవలసిన పనేనా అని అడుగుతున్నాను. అందువల్ల ప్రభుత్వం టాంక్ బెడ్ ఇవ్వవద్దని అన్నారు. నీళ్లు ఎంతవరకు నిలుస్తాయో అంతవరకు ఉన్న భూమి ఇవ్వవద్దని అన్నారు. ఫోర్‌షోర్ చాలా ప్రాముఖ్యమైనది. చెరువుకు నీళ్ళు వచ్చే ప్రాంతం నాలుగుమైళ్ళు ఉంటుంది. ఆ నాలుగుమైళ్లు ఇవ్వకుండా ఉంటే ఎట్లా? అని అన్నారు. ఏ భాగం దున్నితే, ఆ దున్నినమట్టి నీళ్లవల్ల చెరువులకు వస్తుందో ఆ భాగాన్ని ఫోర్‌షోర్‌గా ప్రభుత్వంవారు నిర్ణయిస్తారు. ఆ భూమిని ఫోర్‌షోర్‌గా రికార్డులో వ్రాస్తారు. ఆ భాగం ఇవ్వకూడదని ఉన్నది గనుక, అది ఇవ్వకపోవటం దోషంకాదు. అది సరైన విషయమేనని మనవి చేస్తున్నాను.

దీనిపైన 26 మంది సభ్యులు ఉపన్యాసం చేశారు. వేరే ప్రత్యేకంగా జవాబుచెప్పే విషయంలేదు. జనరల్‌గా వారు ఇవే విషయాలు చెప్పారు. రంగారెడ్డి పేదవాళ్లకు శత్రువుగా ఉన్నాడని చెప్పారు. నేను ఇప్పుడు చెప్పినది విన్న తరువాత రంగారెడ్డి పేదవాళ్లకు మిత్రుడని వారు భావిస్తారని ఆశిస్తున్నాను, అలా భావించకుండా ఉంటే అది వారి ఖర్మమని తెలియజేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: వచ్చే నాన్ అఫీషియల్ డే నాడు యీ తీర్మానం తీసుకోబడుతుంది. దీనిపై నాగిరెడ్డిగారికి కొంత జవాబు చెప్పడానికి హక్కు ఉన్నది. నాగిరెడ్డిగారు జవాబు చెప్పవచ్చును. వచ్చే నాన్ అఫీషియల్ డే నాడు నాగిరెడ్డిగారు మాట్లాడుతారు. అవసరమని తోస్తే మంత్రిగారు మాట్లాడవచ్చును,

అప్పుడు యీ తీర్మానముపై వోటు తీసుకొందాము. కాబట్టి యీ తీర్మానము వచ్చే నాన్ ఆఫీషియల్ డే నాటికి వాయిదా వేయడమైనది.

తిరిగి మనం రేపు ఉదయం ఎనిమిదిన్నరగంటలకు సమావేశమవుదాము. ఈ సభ రేపు ఉదయం ఎనిమిదిన్నరగంటలకు వాయిదా వేయడమైనది.

*(The House then adjourned)*